
The Political Interpretation of Islam

(Telugu)

# ఇస్లాం-రాజకీయ నిర్వచనం



మూలం:

మౌలానా వహీదుద్దీన్ ఖాన్

అనువాదం:

ఎం.డి.ఆఖిల్ అలి

# ఇస్లాం రాజకీయ నిర్వచనం

-మౌలానా వహీదుద్దీన్ ఖాన్

తెలుగు అనువాదం:

Md.ఆఖిల్ అలి

# ఇస్లాం-రాజకీయ నిర్వచనం

(The Political Interpretation of Islam)
(Telugu)

Telugu Translation by
**Mohammad Akhil Ali**
No prior permission is required from the publisher for translation of this book and publication of its translation into any language
**First Edition: 2022**
**Goodword Books**
1, Nizamuddin West Market
New Delhi - 110 013
email : info@goodwordbooks.com
printed in india
Published by :
**Goodword Books**
Hyder Manzil, G. Floor,
H.No. 12-2-717/1/31/8,
Sapthagiri Colony,
Pillar No. 84, Mehadipatnam,
Hyderabad - 500028
Ph : +91-7032641415, 9246294664
E-mail : hyd.goodword@gmail.com
**Contact : 9394003049, 9573522690**
see our complete catalogue at
Wed : www.goodwordbooks.com

# ఇస్లాం - రాజకీయ నిర్వచనం

## ముందుమాట

ఈ చిరుపుస్తకం నేను రచించిన "తాబీర్‌కి గలతీ" (తప్పుడు నిర్వచనం) అనే పుస్తక సారాంశం. ఇందులో నేను సంక్షిప్తంగా చెప్పదలచుకున్న విషయం ఏమిటంటే, జమాతే ఇస్లామీ వ్యవస్థాపకులు మౌలానా అబుల్‌ఆలా మౌదూది గారు (మ.1979) ఇస్లాం ధర్మానికి ఇచ్చిన రాజకీయ నిర్వచనం ఏ విధంగా సమస్యాత్మకమైనదో మీ ముందు ఉంచటమే ప్రధాన విషయం. ఇస్లాం ధర్మానికి ఇచ్చిన ఈ రాజకీయ నిర్వచనం వలన ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో ఘర్షణలు, కలహాలు జరిగాయి, ఇంకా జరుగుతూనే ఉన్నాయి.

ప్రముఖ భారతీయ ముస్లిం మేధావి మౌలానా అబ్దుల్ మాజిద్ దర్యాబాదీ (మ.1977) ఒకసారి ప్రసంగిస్తూ, "వ్యాధిగ్రస్త మనస్తత్యం గురించి వివరిస్తూ, కొన్ని సందర్భాలలో అతిపుణ్యాత్ములు కూడా ఈ లోపానికి అతీతులు కారు". అని చెప్పారు. ఇటువంటి లోపం ఉన్నవారు ఏకొద్దిపాటి విమర్శను కూడా సహించలేరు. ఎప్పుడైతే నేను మౌలానా అబుల్‌ఆల మౌదూదిగారి రచనలను విమర్శించటం ప్రారంభించానో అప్పుడు నేను మొదటిసారిగా ఇటువంటి మనస్తత్వాన్ని చవిచూసాను.

జమాతే ఇస్లామీ నిబంధనావళిలో ఒక నిబంధన ప్రకారం "ఏ ఒక్కరు కూడా విమర్శకు అతీతులు కారు" అని ఉంది. ఎప్పటివరకైతే నేను జమాత్‌లో ఉండి, ఇతరులను విమర్శిస్తూ ఉండేవాణ్ణో, అప్పుడు జమాత్ సభ్యులు

నన్ను మెచ్చుకునేవారు. కాని ఎప్పుడైతే నేను మౌలానా మౌదూది గారిని కూడా విమర్శించటం ప్రారంభించానో, బహుశా నేను హద్దులుమీరి ప్రవర్తించానా అన్నట్లు అయిపోయింది నా పరిస్థితి. బహుశా ఈ నిబంధన కేవలం జమాత్‌లో ఉన్న వారిని విమర్శించటానికే తప్ప దాని నిబంధనావళిని రూపొందించిన అతనికి వర్తించదేమో అన్నట్లు ఉంది.

ఖిలాఫత్ వొ ములూకియత్ (దైవ ప్రాతినిధ్యపు రాజ్యం మరియు సార్వ భౌమత్వ నియంతృత్వ రాజ్యం) అనే తాను రచించిన పుస్తకంలో మౌలానా మౌదూది ఇస్లామియ జీవితానికి ఖిలాఫత్ (దైవ ప్రాతినిధ్యపు రాజ్యం) అనేది ఒక ఆదర్శప్రాయమైన పద్ధతి అని అంటారు. అలాగే ఎప్పుడైతే ఈ ఖిలాఫత్ పద్ధతి క్షీణించి, ఏ పరిస్థితులు ఏర్పడ్డాయో ఆ పరిస్థితులకు మౌలానా మౌదూది ములూకియత్ (సార్వభౌమ నియంతృత్వరాజ్యం) అని నామకరణం చేసారు. మౌలానా మౌదూదిగారి మొత్తం కృషి ఏమిటంటే, తిరిగి ముస్లింలలో ఈ ఖిలాఫత్ పున:స్థాపించాలి అనేది మాత్రమే.

ఎప్పుడైతే ఈ ఖిలాఫత్ (దైవ ప్రాతినిధ్యపు రాజ్యం), ములూకియత్ (నియంతృత్వ రాజ్యం)గా మారిపోయిందో అప్పుడు ఏఏ తప్పులు జరిగాయి అనే విషయాన్ని మౌలానాగారు ఎనిమిది మకుటాలుగా చేసి ఒక పుస్తకాన్ని రచించారు. అందులో నాలుగవ మకుటంలో "అంతం చేయబడిన భావ ప్రకటనా స్వేచ్ఛ" అనే విషయాన్ని రాస్తూ... ఇస్లాం ఈ భావప్రకటనా స్వేచ్ఛను ఒక హక్కుగానే కాకుండా ఒక విధిగా కూడా భావిస్తుంది. ఎందుకంటే, ఇస్లామీ వ్యవస్థ సక్రమంగా సాఫీగా నడవాలంటే, అలాగే ఇస్లామియా సంఘం సజీవంగా ఉండాలంటే, దాని సభ్యులు ఈ భావప్రకటనా స్వేచ్ఛను కలిగి, ఎంతటి గొప్ప వారినైనా ప్రశ్నించేతత్వం కలిగి, సత్యాన్ని నిర్ద్వందంగా ప్రకటించే

వారై ఉండాలి అని. సత్యసంధులైన ఖలీఫాల కాలంలో ప్రజల యొక్క ఈ హక్కు వారికి సంపూర్ణంగా ఇవ్వబడేది. అంతేకాదు తమ ఈ హక్కును సంపూర్ణంగా వినియోగించుకోండి అని కూడా ప్రోత్సహించేవారు. అలాగే ఎవరైతే ఈ విధంగా నిర్భయంగా సత్యాన్ని ప్రకటిస్తారో వారిని ప్రసంశించేవారు కూడా. భయపెట్టటంగాని, దూషించటంగాని చేసేవారు కాదు. విమర్శించే వారి గొంతును నొక్కటం జరిగేది కాదు. అలాగే వారికి సరియైన సమాధానం ఇచ్చి సంతృప్తి పరచటం జరిగేది. కాని ఈ ములూకియత్ (సార్వభౌమ నియంతృత్వ పాలన)లో మాత్రం ప్రజల ఆలోచనలకు తాళం వేసి, వారి నోళ్ళను మూయించటం జరిగింది. చివరకు పరిస్థితి ఎంతవరకు వచ్చిందంటే, ప్రజలు ఆ పాలకులను పొగడాలి లేదంటే నోరుమూసుకుని కూర్చోవాలి. ఒకవేళ ఎవరి మనస్సాక్షి అయినా అంగీకరించక ఈ పాలకులకు వ్యతిరేకంగా మాట్లాడితే అప్పుడు ఆ వ్యక్తి జైలుపాలు అవ్వటానికో, చావటానికో లేదా కొరడా దెబ్బలు తినటానికో సిద్ధంగా ఉండాలి. అలాగే ఆ కాలంలో తప్పుడు పనులు చేసిన వారిని ఎవరైనా విమర్శించినా, చెడుకు వ్యతిరేకంగా మాట్లాడినా అటువంటి వారికి ఘోరమైన శిక్షలు విధించేవారు.

-(ఖిలాఫత్ ఓ ములూకియత్, ఢిల్లీ 1967,163 పేజి)

ఖిలాఫత్ (దైవ ప్రాతినిధ్యపు రాజ్యం) దేనినైతే మౌలానా మౌదూది గారు పునరుద్ధరించాలనుకుంటున్నారో, దానిలో ప్రత్యేకమైన ఎనిమిది లక్షణాలు ఉంటాయని రాస్తూ... “వాటిలో ఒకదాని ప్రకారం ఎవరైతే పాలకులను విమర్శిస్తారో, వారికి సంతృప్తికరమైన సమాధానం ఇచ్చి, వారిని తృప్తిపరచటం కోసం కొన్ని చర్యలను తీసుకోవటం జరిగేది. అంతేకాకుండా ప్రజలు పాలకుల తప్పులను విమర్శించటానికి ప్రోత్సహించబడేవారు. నిజంగా ప్రజలు ఈ విషయంలో ఆదరించబడేవారు. బలపరచబడేవారు. అయితే దీనికి భిన్నంగా

రాజరిక నియంతృత్వ పాలనలో (ములూకియత్లో) విమర్శలను తొక్కిపెట్టటం, నోళ్ళు మూయించటం, హింసించటం, భయభ్రాంతులకు గురిచేయటం లాంటి పనులు చేసేవారు. ఒకవేళ అప్పటికీ కూడా ప్రజలు విమర్శించటం మానకుండా తమ గళాన్ని ఉధృతం చేస్తే, చివరకు వారిని హింసించి జైళ్ళల్లో తోసేసేవారు''.

మౌలానా మౌదూదిగారు రాసిన ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని, కొన్ని సంవత్సరాల క్రితం నా విషయంలో ఏమిజరిగిందో ఒకసారి అలోచించండి. అప్పుడు నేను జమాత్ యొక్క సభ్యుణ్ణి. అయితే నేను మౌలానా మౌదూదిగారి రచనలను క్రమంగా పరిశీలించటం ప్రారంభించి, చివరకు కొన్ని అభ్యంతర కరమైన విషయాలను కనుగొన్నాను. అలాగే నేను 1961 డిసంబరు నెలలో నా అభిప్రాయాలను రాసి, వాటిని మౌలానా గారికి సమర్పించాను. అయితే అప్పుడు నేను ఏ సమాధానాన్ని ఆశించాలి? మౌలానాగారైతే ఖిలాఫత్ (దైవ ప్రాతినిధ్యపు రాజ్యం) పున:స్థాపించాలనే వారికి ధ్యజవాహకులు. కాబట్టి నేను చేసిన పనికి నన్ను ప్రశంసించి, నేను నా హక్కును ఉపయోగించటమే కాకుండా, నా బాధ్యతను నిర్వర్తించానని భావించాలి. ఇంకా ఏ ఖిలాఫత్ను ఆవిష్కరించాలని ఆయన భావిస్తున్నారో, ఆ ఖిలాఫత్లో ఖచ్చితంగా ఇటు వంటి విమర్శలు రావలసిందే అని భావించాలి. ఇంకా ఆయన గారు నా ఈ చర్యను తాను చెప్పిన దానికి ఒక సజీవ సాక్ష్యంగా భావించాలి. ఇంకా ఈ విషయంలో నన్ను ప్రోత్సహించాలి. ఒకవేళ నాతో ఏకీభవించకపోతే, అప్పుడు నా విమర్శలకు సరైన సమాధానం ఇచ్చి, నన్ను సంతృప్తి పరచటానికి ప్రయత్నించాలి.

కాని వాస్తవంగా జరిగిందేమిటి? నేను ఈ సమస్యను (మౌలానా గారి కొన్ని

రచనల వలన జరగబోయే సమస్యల) గురించి కనీసం రెండు సంవత్సరాలు ప్రశ్నిస్తూనే ఉన్నాను. (ఆ విషయాలను నేను రాసిన 'తాబీర్‌కి గలతీ' అనే పుస్తకంలో పొందుపరచాను) నా ఈ ప్రశ్నలను ఎవరు చదివినా సరే వాటికి మౌలానా గారు సరైన మరియు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వలేదని సునాయాసంగానే గ్రహించగలరు. అలాగే ఏవిధంగానైతే నియంతృత్వ రాజ్యంలో ప్రశ్నించేవారితో ఎలా ప్రవర్తిస్తారో అలాగే నా విషయంలో కూడా మౌలానా గారు ప్రవర్తించారని వారు సునాయాసంగానే అర్థం చేసుకుంటారు.

నాకు సంతృప్తికరమైన సరియైన సమాధానం ఇవ్వటానికి మౌలానా గారు ఎందుకు ప్రయత్నించలేదు? దానికి బదులు నా విమర్శలను అర్థరహిత మైనవిగానూ, చాలా చిన్న విషయాలుగానూ భావించి, నన్ను తప్పుపట్టారు. అలాగే మార్గభ్రష్టుడు అని కూడా అన్నారు. ఇంకా నన్ను అహంభావి అని చెప్పి, అహంకారులతో తాను మాట్లాడేదిలేదని అన్నారు. ఇంకా నేను హద్దులు మీరిపోయానని, కాబట్టి నా విమర్శలకు సమాధానం ఇవ్వడం కూడా అనవసరం అని అన్నారు.

ఈ విధంగా మౌలానా మౌదూది గారు నేను లేవనెత్తిన ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వటంలో విఫలమైపోయారు. ఇంకా నన్ను రకరకాలుగా ఇబ్బంది పెట్టారు. ఎప్పుడైతే నేను నా గళాన్ని పెంచి నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి అని బలవంతం చేసానో, అప్పుడు మౌలానా గారు "మీరు ఏదైతే ప్రచురించాలని అనుకుంటున్నారో వాటిని ప్రచురించి బహిర్గతం చేసేయండి" అని చెప్పి, "నా శ్రేయోభిలాషులు చాలా మంది ఉన్నారు, వారిలో మీరు కూడా ఒకరు అవటం వలన నాకు పెద్ద తేడా ఏమీ పడదు" అని వెటకారంగా సమాధానం ఇచ్చారు. మౌలానా మౌదూది గారి ఇటువంటి ప్రవర్తనను బట్టి

అయన గారు ఖిలాఫత్ (దైవ ప్రాతినిధ్యపు రాజ్యం) యొక్క లక్షణాలతో ప్రేరేపించబడ్డారో లేక ములూకియత్ (నియంతృత్వ రాజ్యం) యొక్క లక్షణాలతో ప్రేరేపించబడ్డారో స్వయంగా మీరే నిర్ణయించుకోండి. అలాగే మౌలానా గారు తనకుతాను ఏమనుకుంటున్నారంటే, ముస్లిం వర్గంలో ఉన్న సంస్కర్తలు ఎవరైతే ఉన్నారో వారిని సహితం తాను ఏవిధమైనటువంటి మినహాయింపు లేకుండా విమర్శించటానికి అర్హత కలిగి ఉన్నట్లు భావిస్తారు. అంతేకాకుండా ప్రవక్తవారి అనుయాయుల తప్పులను కూడా ప్రశ్నించటానికి, అలాగే పుణ్యాత్ములైన ఖలీఫాలను కూడా పరిశీలించాలని అంటారు. కాని ఒకవేళ ఎవరైనా తనను విమర్శిస్తే మాత్రం ఎలాగైతే నియంతృత్వ పాలకులు తమను విమర్శిస్తే చంపటమో లేక జైలుపాలు చేయటమో లేక కొరడాదెబ్బలు కొట్టి హింసించటమో చేస్తారో అదేవిధంగా మౌలానా గారు కూడా తనను విమర్శించేవాళ్ళను తన కలం ద్వారా హింసిస్తారు.

నేను ప్రారంభంలో మౌలానా దర్యాబాది గారు చెప్పిన "రోగగ్రస్త మనస్తత్వాలు" అనేదానికి ఈ సంఘటన ఒకగొప్ప ఉదాహరణగా చెప్పవచ్చు.

విమర్శ అనేది సామూహిక జీవనానికి ఎంతో లాభదాయకమైన విషయం. కాని విమర్శించేవాడు మాత్రం ఖచ్చితంగా విమర్శనా సూత్రాలకు, న్యాయ బద్ధతకు బద్ధుడైవుండాలి. అలాగే విమర్శింపబడేవాడు కూడా అహంకారానికి పోకుండా సహనంతో ఆ విమర్శను వినాలి. అలాంటప్పుడే ఇరువురు కూడా వ్యక్తిగతంగానూ, సామూహికంగానూ వికసించగలరు. వ్యక్తిత్వ వికాసం మరియు ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడాలంటే, విమర్శించే స్ఫూర్తి మరియు విమర్శను ఆహ్వానించే నిజమైన గుండె ధైర్యం చాలా అవసరం. అలాగే ఉన్నతమైన సాఫల్యం సాధించాలంటే, విమర్శించేవారు ఎదుటి వారి

యొక్క క్షేమాన్ని కోరి మాత్రమే విమర్శించాలి. ఒక హదీసు ప్రకారం "విబేధము" అనేది దేవుని కారుణ్యం అని ఉంది.

విమర్శ అనేది చాలా కష్టమైన విషయం. చాలా మంది దానిని భరించలేరు. కాని ఒకవేళ వారు విమర్శను ఎలా అంగీకరించాలి అనే విషయం తెలుసు కుంటే మాత్రం అది వారి ప్రగతికి మరియు గొప్ప ప్రశంసలకు చాలా అనువైన మార్గం అవుతుంది. కాబట్టి మీరు ఈ చిరుపుస్తకాన్ని ఈ చైతన్యంతో స్వీకరిస్తారిని ఆశిస్తున్నాను.

ఇట్లు:
వహీదుద్దీన్ ఖాన్

## ఇస్లాంకు ఆపాదించబడిన తప్పుడు రాజకీయ నిర్వచనం-దాని స్వభావం

మార్క్సియిజాన్ని చారిత్రక ఆర్థిక నిర్వచనం అని వ్యాఖ్యానిస్తారు. ఎందుకంటే, కారల్ మార్క్స్ దృష్టిలో మనిషి జీవితపు అన్ని రంగాలలో కూడా ఆర్థిక అంశం మాత్రమే ప్రాబల్యం వహిస్తుంది కాబట్టి. అలాగే మౌలానా మౌదూది ద్వారా వెలుగులోనికి వచ్చిన ఇస్లాం కూడా దాని సమస్త శాఖలలో రాజకీయ రంగు పులుముకుని ఉంటుంది. దాని ఆధారంగానే ఒకవ్యక్తి మౌలానా మౌదూది గారి ధృక్పధానికి 'రాజకీయం చేయబడిన ఇస్లాం' అని పేరు పెట్టినా చాలా వరకు అది సమంజసమే అని చెప్పవచ్చు.

జీవితమనేది అనేక భాగాల ఒక సముదాయం. ఈ భాగాలు వేరువేరుగా కూడా ఉంటాయి అలాగే ఒకదానితో ఒకటి సంబంధం కలిగి కూడా ఉంటాయి. అలాగే వాటిలో స్థాయిలూ/స్థానాల తేడా కూడా ఉంటుంది. ఎప్పుడైతే మనం ఈ భాగాలను గురించి చెబుతామో/ప్రకటిస్తామో అప్పుడు సాధారణంగా వాటిలో మూడు పద్దతులు ఉంటాయి.

1. ఏదైనా ఒక భాగం అది వాస్తవమైనది అయినా లేక బహిరంగమైనది అయినా సరే ఒక సమూహంలో తన వ్యక్తిగత ఉనికిని కలిగి ఉంటుందో, దానిని ఉన్నది ఉన్నట్లుగా ప్రకటించాలి. ఇది చట్టపరమైన విధానం.

2. ఏదైన ఒక భాగాన్ని/కోణాన్ని ఒక ప్రత్యేక పద్దతిలో బలంగా ప్రకటించటం. సమయ-సందర్భాల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని చేయటం జరుగుతుంది. దానిని మనం ప్రసంగ ధోరణి అంటాము/దేనినైనా ఉద్యేశించి మాట్లాడటం అని అంటాము.

3. ఈ మూడవ పద్ధతి ఏమిటంటే, నేను దీనికి "నిర్వచనం" అని పేరు పెట్టాను. ఎప్పుడైతే వివిధ భాగాలకు ఒక బలమైన ఐక్యతా రూపం ఇవ్వటానికి ప్రయత్నించటం జరుగుతుందో అప్పుడు ఈ పద్ధతి ఉనికిలోనికి వస్తుంది. దీనికి సంబంధించినదే ఒక రకం ఏదంటే, సమైక్యములో కలసిఉన్న ఏదైనా ఒక విడిభాగాన్ని తీసుకుని, దానిని ప్రత్యేకమైన రీతిలో ఎలా వ్యాఖ్యానించటం జరిగిందంటే, బహుశా అదే కేంద్ర బిందువా? అన్నట్లు ఉంటుంది. మొత్తం ఆ సమూహంలో ఉన్న అర్ధవంతమైన ఆ ఒక్క దానిని అర్ధం చేసుకుంటేనే మిగిలిన ఇతర భాగాలను కూడా అర్ధం చేసుకోగలం అన్నట్లు ఉంటుంది. ఇప్పుడు మన చర్చనీయాంశంలో ఉన్న మకుటంలో "నిర్వచనం" అనే పదం ఈ అర్ధంలోనే వాడబడింది.

ఇక్కడ నేను "ఆర్థికము" అనే దానిని మూడు రకాలుగా విభజిస్తున్నాను.

1. మనిషి శరీరము మరియు ఆత్మ అనే రెండు పదార్ధముల కలయిక. అతని శారీరక అవసరం నిమిత్తం ఎలాగైతే అతనికి ఆర్థిక వనరుల అవసరం ఉందో, అలాగే ఆత్మీయ ప్రశాంతత కొరకు కూడా కొన్ని వస్తువుల అవసరం ఉంది.

2. జీవితం అనేది ఆర్థిక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఎవడైనా ఒకవ్యక్తి ఆర్థిక విషయాల నుండి దూరంగా ఉంటే బహుశా అతను జీవితాన్నుండే దూరంగా ఉన్నట్లు.

3. ఆర్థిక స్థితిగతులే చరిత్రకు అసలైన బలం. ఈ ఆర్థిక స్థితిగతులే జీవితానికి ఒక రూపం తెస్తుంది. మానవుని సమస్త అనుభవాలు, అతని సమస్త పనులు,

సమస్త సంస్థలు దీని ఆధారంగానే చేయబడతాయి. ఎలాగైతే అతని ఆర్థిక స్థితిగతులు ఉంటాయో.

పైన ఉదాహరించిన ఉదాహరణలలో మొదటిది చట్టపరమైనటువంటి మాటతీరులాంటిది. రెండవది ప్రసంగతీరు లాంటిది. మూడవది నిర్వచనం లాంటిది.

ఇదే ధర్మానికి కూడా వర్తిస్తుంది. (అంటే ధర్మం విషయంలో కూడా ఇంతే) ధర్మంలో అనేక భాగాలు ఉంటాయి. అలాగే వాటిగురించి మాట్లాడే పద్దతులు కూడా అనేకం ఉంటాయి. "ఫిఖ్హ్" (సిద్ధాంతపరమైనది/ధర్మంలో ప్రధాన విషయాల సారంశం) ఇది మొదటి ఉదాహరణలో చెప్పబడినటు వంటి పోలిక. సంఘసంస్కర్తలూ, కొన్ని సంస్థలు రెండవ ఉదాహరణను పోలిఉంటాయి. ఇక మూడవ పోలికను చాలా తక్కువ మంది ముస్లింలు కలిగి ఉంటారు. సూఫిలలో ఈ విధమైనటువంటి తంతువులు మనం చూడగలం. మౌలానా మౌదూది గారి సందేశ ధృక్పధం ఈ మూడవ ఉదాహరణను పోలిఉన్నదని చెప్పవచ్చు. ఇస్లాం ధర్మానికి అయన ఇచ్చిన వివరణను బట్టి మనం దానిని "ఒక నిర్వచనం" అని చెప్పవచ్చు.

మౌలానా మౌదూది గారు ధర్మానికి ఇచ్చిన నిర్వచనాన్ని రాజకీయ నిర్వచనం అని చెప్పవచ్చు.

ఏదైనా ఒక పదం ముఖ్యంగా నిర్వచనపదం కొన్ని పరిస్థితులలో సంపూర్ణ అనువాదం జరగదని నాకు తెలుసు. కాని ధర్మం విషయంలో మౌలానా మౌదూది గారి రచనలను మనం పరిశీలించినట్లైతే దానిని రాజకీయ నిర్వచనం

అని చెప్పవచ్చు. మౌదూది గారు ధర్మాన్ని ఏఏ కోణాల నుండి వివరించారో, వాటన్నింటినీ మనం చూసినట్లైతే అన్ని కోణాల్లో కూడా రాజకీయ కోణమే మనకు కనబడుతుంది. ఈ కోణం నుండి మనం ధర్మాన్ని చూసినట్లైతే ధర్మం పట్ల విశ్వాసం, మరియు ప్రవక్త వారి ప్రవక్తా పదవి రాజకీయంతోనే నిండి ఉన్నాయి అనిపిస్తుంది. అలాగే నమాజ్ మరియు ఆరాధనల విలువ కూడా సరైన పద్ధతిలో తెలియటంగాని, సచ్ఛీలత మరియు సదాచరణ మొదలైన విషయాల దశలు తెలియాలన్నా అలాగే ప్రవక్తవారి మేరాజ్ (గగన యానం) అర్థవంతమవ్వాలన్నా, ఒక మాటలో చెప్పాలంటే ఈ రాజకీయం అనేదే గనుక లేకపోతే ధర్మంలోని నాలుగింట మూడు వంతులు అర్థరహితమే అని మౌలానా మౌదూది వ్యాఖ్యానాల ద్వారా తెలుస్తుంది.

ఈ విషయాల పరిచయం తరువాత నేను అసలైన విషయాన్ని వివరిస్తాను.

## ఇస్లాం ధర్మానికి ఆపాదించబడిన రాజకీయ నిర్వచనం

ఆర్థిక సమస్య అనేది జీవితానికి సంబంధించిన అతి ముఖ్యమైన సమస్య. ప్రతివ్యక్తికి ఈ సమస్య నుండి బయటపడటానికి అవకాశాలు కల్పించబడాలి. అలాగే ఒకరి సొమ్మును మరొకరు అన్యాయంగా దోచుకోవటానికి కూడా అవకాశం కల్పించకూడదు. ఈ విషయాలను ఎవ్వరు కూడా తిరస్కరించలేరు. కాని ఇదే విషయం మార్క్సియిజం ధరిస్తే, అప్పుడు ఏ ఒక్క తెలివిగల వ్యక్తి అయినా సరే దానిని ఖండించే విషయంలో నిస్సహాయుడే అవుతాడు. దీనికి కారణం ఏమిటంటే, ఆర్థిక విషయాలు వాటి ప్రాముఖ్యతను అవి కలిగి ఉన్నప్పటికీ అవి ఒక సాధారణమైన వాస్తవాలు మాత్రమే. కాని కార్ల్‌మార్క్స్ సిద్ధాంతంతో ఒక సంపూర్ణమైన సూత్రంగా మారిపోయింది. దాని తరువాత

సహజంగా ఈ ఆర్థిక విషయం జీవితంలో కేవలం ఒక భాగపు సమస్యగా కాకుండా, మొత్తం జీవిత సమస్యగా మారిపోయింది. అప్పుడు దాని వెలుగులో సమస్త విషయాల వ్యాఖ్యానాలు జరుగుతాయి. దాని ఆధారంగానే వ్యక్తుల, సంఘాల ప్రాముఖ్యతలు/విలువలు నిర్ణయించ బడతాయి. దాని ఆధారంగానే భావావేశాలు, ఆలోచనలు పుట్టుకొస్తాయి. దాని ఆధారంగానే పరస్పర విబేధాలు, వ్యక్తుల పరశ్రమ, అన్నీ కూడా రూపుదాల్చుతాయి. ఆలోచనల ఆచరణల ప్రపంచం మొత్తంకూడా కేవలం దీనిలోనే మునిగి పోతుంది. ఒకవేళ జీవితపు ఏదైనా ఒక రంగం దీనికి బయట ఉన్నా, ఈ ఆర్థిక విషయానికి లోబడే ఉంటుంది. దీనికి అతీతంగా అవి నిరర్థకాలుగానే ఉంటాయి.

పారిశ్రామిక విప్లవం ద్వారా  అపారమైన మార్పుల కారణంగా యూరప్‌లో సామ్యవాదపు భావాలు ఏర్పడ్డాయి. నూతన పారిశ్రామిక విప్లవం ద్వారా కార్మిక వర్గాలలో వచ్చిన ఆగ్రహావేశాలను చూసి కొందరు తెలివైనవారు  వారి ఆగ్రహావేశాలను తగ్గించటానికి వారిని కూడా ఈ పరిశ్రమల ద్వారా లాభం పొందటానికి అవకాశాలు కల్పించారు. మరొక విధాంగా చెప్పాలంటే, ఈ సామ్యవాదం అనేది ప్రారంభంలో ఆర్థిక అంశపు ప్రాముఖ్యత అనే పునాదిపై మాత్రమే ఆధారపడి ఉండేది. కాని జీవితపు అన్ని రంగాలకు కూడా పనిచేస్తుంది అనే ఉద్దేశ్యంతో మాత్రం కాదు.

వాస్తవ విషయం ఏమిటంటే, ఏదైనా ఒక విషయాన్ని అతిశయింపజేసి, దానిపై దృష్టి పడేలాచేసి, అది బాగా ప్రాచుర్యం పొందాలంటే, దానిని ఏకీకృతం చేయాలి. ఎలాగంటే, విప్లవాత్మక భావాలు గలవారు సామ్యవాదుల ప్రసంగాలలో, రాతలలో తీవ్రతను పెంచి, దాని ద్వారా ఈ ఆర్థిక అంశపు

ప్రాధాన్యతను అతిశయింపచేసారు. గడిచేకొద్దీ ఇది ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక అంశంగా మారిపోయి జీవితపు అన్ని రంగాలు కూడా దీని చుట్టూనే తిరిగేలా చేసి, చివరికి అన్నిటిపై ఆధిక్యతను సంతరించుకునేలా చేసారు.

ఈ సందర్భంగా కార్ల్‌మార్క్స్ చెప్పుకోదగ్గవాడు. ఇతడు ఇంకా రంగంలో రాకమునుపు అంటే 19వ శతాబ్దపు మధ్య కాలంలో కూడా ఈ సామ్యవాద ధోరణులను/పద్ధతులను "ఒటోపియన్" సామ్యవాదం అని పిలిచేవాడు. అయితే ఇతను అభివృద్ధి చేసిన సామ్యవాదానికి "శాస్త్రీయ సామ్యవాదం" అని పేరు పెట్టాడు.

అప్పటి వరకు ఈ సామ్యవాదం కేవలం ఆర్థిక సంస్కరణల వరకు మాత్రమే ఉండి, ఎటువంటి నకరాత్మక పరిణామాలకు దారితీయలేదు. కాని ఎప్పుడైతే ఈ సామ్యవాదం మార్క్సిస్టు సిద్ధాంతాలను పుణికిపుచ్చుకున్నదో అప్పుడు ఇది పూర్తిగా మోసపూరితమైనదిగా మారిపోయింది.

సరిగ్గా ఇదే విధంగా ఇస్లాం ధర్మం గురించి చేసే వ్యాఖ్యానాల వల్ల కూడా పైన జరిగిన విషయాలే ఇక్కడ కూడా జరుగవచ్చు. ఉదాహరణకు ఒక ప్రత్యేకమైన కాలంలో, ప్రత్యేకమైన పరిస్థితులలో, ప్రత్యేకమైన కోణంలో ఇస్లాం ధర్మం ఉల్లంఘించబడుతుంది లేదా నిర్లక్ష్యానికి గురౌతుంది. అప్పుడు ఇది చూసిన ఒక గౌరవనీయ వ్యక్తి ఏదోచెయ్యాలని భావించి, ఆ ప్రత్యేకమైన కోణాన్ని చైతన్య పరచదలచాడు. దానికి సంబంధించి అనేక ప్రయత్నాలు చేసాడు. ఈ సందర్భంగా బలమైన తిరుగుబాటు, అలాగే అతని సంస్థాగత కార్యాచరణ కూడా చాలా అవసరం ఉంటుంది. సహజంగా ఎప్పుడైతే అతను తన సంబోధితులను సంబోధిస్తాడో, అప్పుడు అతడు ఫిఖ్‌హ పదబంధాలను

గాని, తార్కికంగా గాని మాట్లాడడు. దానికి బదులు ఒక బహిరంగ ప్రసంగీకునిగా లేక ఒక మిషనరీ వ్యక్తిగా ఉద్రేకంతో ఉగ్రూతలూగుతూ, భావావేశాలతో మాట్లాడుతాడు. ఎప్పుడైతే అతను ఇలా మాట్లాడటం ప్రారంభిస్తాడో -మిషనరీ ఉత్సాహంతో - అప్పుడు అతని పదాలను నిశితంగా అంచనా వేయలేము అలాగే లెక్కకట్టలేము కూడా.

నేను ఒక ఉదాహరణ ద్వారా ఈ విషయాన్ని పరిశీలించాలని భావిస్తున్నాను. (ఈ విషయం తబఖాత్ ఇబ్నెసాద్ (మ:845 క్రీ.శ) లో పొందుపరచబడింది) ఒకసారి బర్ద్ అనే ఒక బానిస వ్యక్తి ప్రముఖ తత్వవేత్త సయీద్ ఇబ్నె అల్ ముసయ్యిబ్ గారి వద్దకు వచ్చి, కొందరు వ్యక్తులు తమ అధిక సమయాన్ని కేవలం ఆరాధనలోనే గడిపేస్తున్నారు అని చెప్పి, వారు జొహర్ నమాజ్ నుండి అసర్ నమాజ్ వరకు కూడా ఆరాధనలోనే గడిపేస్తున్నారు అని ఫిర్యాదు చేసాడు. అప్పుడు సయీద్ ఇబ్నె అల్ ముసయ్యిబ్ గారు ఏమన్నారంటే, దైవ సాక్షిగా! వారు చేస్తున్నది ఆరాధనే కాదు. ఆరాధన అంటే ఏమిటో నీకు తెలుసా? అని అడిగి, ఆరాధన అంటే దైవ కార్యాలను పరిశీలనా, పరశోధనా దృష్టితో చూసి దైవాన్ని ధ్యానించడం మరియు దేవుడు నిషేధించిన దాని నుండి దూరంగా ఉండటం అని చెప్పారు.

సయీద్ బిన్ ముసయ్యిబ్ లాంటి పండితుడు మరియు దైవభక్తిపరునికి ఈ నమాజ్, ఉపవాసం, ధ్యానం మరియు గ్రంథ పారాయణం అన్ని కూడా దైవారాధనలు అని తెలియకపోవటం అని కాదు దీని అర్థం. వాస్తవానికి ఇది సందేశ పరమైనదే తప్ప, ఫిఖాహ్‌కు సంబంధించినదైనాగాని, లేక తర్కానికి సంబంధించినదైనాగాని కాదు. ఫిఖాహ్ వేత్త ఏదైనా ఒక విషయంలో తన ప్రకటన ఇస్తున్నాడంటే, దానిని ఒక సమస్యగానే ప్రకటిస్తాడు. అలాగే

ఆజ్ఞల విషయంలోనైతే వాటిని వాటి నిజ స్థితిలోనే వివరిస్తాడు. కాని ఒక దాయి (సందేశ హరుని) దృష్టిలో సమస్య యొక్క జ్ఞానపరమైన మరియు చట్టపరమైన వ్యాఖ్యానం జరుగదు. కాని అతని లక్ష్యం కేవలం ప్రజా సంస్కరణ మాత్రమే అయి ఉంటుంది. అందుకే అతడు ప్రజలలో ఏ విషయం లోపించిందో చూసి దానిని ప్రముఖంగా ప్రస్తావించటానికి ప్రయత్నిస్తాడు. అందుకే అతడు చట్టపరమైన క్రమాన్ని విడిచిపెట్టి, ప్రయోజన కరమైన క్రమాన్ని పాటిస్తాడు. అతడు సమస్య యొక్క ఆ భాగంపై ఒత్తిడి చేస్తాడు ఏదైతే సమయానుకూలత వచ్చినప్పుడు మాత్రమే ఒత్తిడి చెయ్యాలో. అలాగే ఆ భాగాలను ప్రచార ప్రయోజనాల దృష్టి ప్రకారం ఏ సందర్భంలో అయితే ఒత్తిడి చేయపలసిన అవసరం ఉండదో అప్పుడు ఆ భాగాలను ఒకవేళ తగ్గించటం అయినా చేసేస్తాడు లేదా వాటిన తేలికగానైనా తేల్చివేస్తాడు.

ఈ మాటతీరు షరియత్ ప్రకారం సరైనదే మరియు వీటి ఉదాహరణలు ప్రవక్త వారి ప్రవచనాల్లో నుండి ఇస్లాం సందేశ దాతల యొక్క ప్రవచనాల వరకు ఏదో ఒక రూపంలో దొరుకుతాయి. ఇది లేకుండా సందేశ పద్దతిలో ఇస్లాం యొక్క పని చేయజాలము.

ఇక్కడిదాకా విషయం బాగానే ఉంది. కాని కొన్ని సందర్భాలలో ఈ ధార్మిక పండితులు మరియు వారి అనుయాయులు కూడా ఒక నాయకుని నోటి నుండి బలంగా చెప్పబడుతున్న విషయంలో అపార్థానికి గురై, ఆ చెప్పబడుతున్న విషయాన్ని సందేశాత్మక ఆదేశంగా కాకుండా ధర్మానికి సంబంధించిన ఒక సాధారణ వివరణగా భావించవచ్చు. కాని అసలు సమస్య ఇక్కడి నుండే ప్రారంభమౌతుంది. ఉదాహరణకు ఒక రచయిత ఒక సందేశ

దాతను ఉద్దేశించి "నేను కొన్ని పుస్తకాలు ప్రచురణ చేయించి, ఇస్లాం సేవ చేయాలనుకుంటున్నాను" అని. అప్పుడు ఆ సందేశ దాత "పుస్తకాల వలన ఏమీ జరుగదు. మీరు కూర్చొని పుస్తకాలు రాస్తూ ఉండండి, ప్రజలు పడుకొని వాటిని చదువుతూ ఉంటారు" అని సమాధానం ఇచ్చాడు.

ఈ సమాధానం ఒక ప్రత్యేకమైన సందర్భంలో ఇచ్చినటువంటిది. ఒకవేళ ఆ దాయీ యొక్క అనుచరులు ఈ సమాధానం విని, వారు పుస్తకాలను సందేశ రంగంలో నిషేధించుకున్నారంటే దాని అర్థం, వారు అపార్థానికి గుర్తై, ఒక ప్రత్యేకమైన సందర్భంలో చెప్పబడిన విషయాన్ని శాస్వితమైన, అసలైన విషయంగా భావించడమే. ఆ దాయీ చెప్పినటువంటి విషయం తప్పు కాదు. కాని అతని అనుచరులు తప్పుగా అర్థం చేసుకుని దానిని అసలైన, ఎల్లప్పుడూ ఉండే నియమంగా భావించటమే.

కొన్ని సందర్భాలలో ఇటువంటి తప్పులు హద్దులు దాటిపోయి, ఏదైతే ఒక ప్రత్యేకమైన సందర్భంలో చెప్పినటువంటి విషయం అసలు విషయంగా, సర్వసామాన్యమైన విషయంగా మారిపోతుంది. కొన్ని సందర్భాలలో ఒక సందేశహరుని ధృక్పథం అతనిపై ఎంతగా ప్రాబల్యం వహిస్తుందంటే, ధర్మం యొక్క ఏదో ఒక భాగాన్ని సందర్భాను సారంగా నొక్కి చెప్పవలసిన విషయాన్ని అదే అసలు విషయంగా భావించి, దాని వెలుగులోనే ధర్మం యొక్క అన్ని విషయాలను వ్యాఖ్యానించటం ప్రారంభిస్తాడు. అతడు ధర్మం యొక్క ఆ ఒక భాగాన్ని మాత్రమే బలంగా చెప్పడానికి బదులు ఆ ఒక్కదానినే ధర్మం యొక్క అన్ని భాగాల సమస్యగా మార్చివేస్తాడు. ఇంకా అతనికి ప్రతీ మంచి చెడులకు ఇదే కారణంగా కనిపిస్తుంది. ఈ స్థితికి వచ్చేసిన తరువాత ఆ తప్పిదం తన చివరి హద్దుకు చేరిపోతుంది. ఇంకా ధర్మంలో కేవలం ఒక

భాగం అయిన (అది కూడా సందర్భానుసారంగా ఏర్పడే) విషయం, అదే మొత్తం ధర్మంగా (లేదు లేదు) అదే అసలు ధర్మంగా మారిపోతుంది. ఇంకా మార్క్సియిజం అనేది జీవితంలో ఒక గౌరవపదమైన విషయం అనేది మనకు తెలిసిన విషయమే. అయినప్పటికీ దాని వ్యాఖ్యానాలను బట్టి అది తప్పుడు సిద్ధాంతమే.

ఈవిషయాన్ని మరొక ఉపమానం ద్వారా అర్థం చేసుకుందాం. ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. ఒకవ్యక్తి ఒక వస్తువును చూస్తూ ఉన్నాడు. అది పసుపు రంగు గలది. మరొక వ్యక్తి పసుపురంగు అద్దాలుగల కళ్ళజోడు తొడుగుకొని అన్ని వస్తువులు చూస్తున్నాడు. మొదటి వ్యక్తి అలాగ కొద్ది నిమిషాలు చూస్తూచూస్తూ ఒక్కసారిగా ఇతర వస్తువులను చూడటం ప్రారంభించాడు. అప్పుడు అతనికి ఆ వస్తువులు కూడా కొంతసేపు మాత్రమే పసుపు రంగులోనే కనబడతాయి. కాని రెండవ వ్యక్తి విషయములో మాత్రం అన్ని వస్తువులు కూడా పసుపు రంగులోనే కనబడతాయి. వాస్తవానికి అవి ఏ రంగులో ఉన్నాసరే. అతడు ఏ ఇతర రంగులను కూడా చూడలేడు. ఎందుకంటే పసుపురంగు కళ్ళజోడు కాబట్టి. ఇదే ఉదాహరణ మనం ధర్మం విషయంలో కూడా చెప్పవచ్చు. ఎలాగంటే, రాజకీయం అనే ఒకేఒక విషయాన్ని మనం ప్రధానమైనది అని భావిస్తున్నట్లైతే అప్పుడు ధర్మంలో ఉన్న అన్ని అంశాలు కూడా ఈ రాజకీయం అనే విషయం చుట్టూనే తిరుగుతూ ఉంటాయి.

ఏదైనా ఒక విషయాన్ని సందేశ దృష్టితో బలంగా బల్లగుద్ది చెప్పటానికి, అలాగే దానిని ఒక నిర్వచనంగా చేసివేయటానికి మధ్యగల తేడా ఏమిటనేదానికి మరొక ఉదాహరణ ద్వారా తెలుసుకుందాం. ఒకవ్యక్తి ఇలా చెబుతున్నాడు... “ప్రతి ముస్లిం తాను ముస్లిం అవడంతో పాటు తనలో ఒక సైనిక స్ఫూర్తిని

కలిగి ఉండాలి" అని అన్నాడనుకుందాం. వాస్తవానికి ఈ పదంలో చాలా అతిశయోక్తి ఉంది. ఎందుకంటే ప్రతి ముస్లిం కూడా ఒక సైనికునిగా మారటం దాదాపు అసంభవం. ముస్లింలలో మగవారూ ఉన్నారు, ఆడవారూ ఉన్నారు. పిల్లలూ ఉన్నారు, ముసలివారూ ఉన్నారు. బలహీనులూ ఉన్నారు, బలవంతులూ ఉన్నారు. రోగులూ ఉన్నారు, ఆరోగ్యవంతులూ ఉన్నారు. కనుక మనం ఈ అతిశయోక్తిని బల్లగుద్ది బలంగా తన విషయాన్ని ప్రకటించటంలాంటిది అని చెప్పవచ్చు. ఇటువంటి వాటివల్ల ధర్మం యొక్క ధృక్పధానికి ఏవిధమైనటువంటి నష్టం కలగటంగాని, లేక ధర్మానికి ఒక క్రొత్త నిర్వచనం ఇవ్వడంలాంటిదిగాని జరుగదు. కాని అదేవ్యక్తి ఇలా ప్రకటించాడనుకోండి, "ఇస్లాం యొక్క అసలైన ప్రాణం మిలిటెన్సీ (సైనికత్వం) అని, ఆకాశ గ్రంధాల అవతరణ, ప్రవక్తల ఆగమనం ప్రజలలో సైనిక స్ఫూర్తిని నింపటానికే జరిగిందని, ఇస్లాంలో ఉన్న ప్రతి ఆచరణ యొక్క అసలు లక్ష్యం తన అనుయాయులకు సైనికి శిక్షణ గరపటమే అని, అజాన్ ఒక విధమైన సైనిక బిగిల్ పిలుపు అని, అలాగే ఆ పిలుపు విని మశీదుకు రావటం అనేది పరేడ్ గ్రౌండ్‌లో జమ అవ్వడంలాంటిదని, ఉపవాసం కష్టాలలో ఉన్నప్పుడు ఒక శిక్షణలాంటిదని, హజ్ సమస్త ప్రపంచంలో ఉన్న ముస్లింల సైనిక మార్చ్ లాంటిదని, ముస్లిం సమాజం దేవుని సైన్యం అని, అలాగే ఇస్లాం అనేది బలవంతంగా ప్రజలపై స్థాపించటానికి ఇవ్వబడిన సైనిక పాలన అని, దానికి ఉదాహరణగా "మీరు మంచిని స్థాపించటానకి, చెడును నిర్మూలించటానికి ఉనికిలోనికి తేబడిన ఉత్తమ సమాజం" అనే విషయాన్ని ఊటంకిస్తూ ప్రసంగించాడనుకోండి, అప్పుడు మనం "ఇతడు ధర్మానికి సైనిక నిర్వచనం ఇస్తున్నాడు" అని చెప్పవచ్చు.

మొదటి ప్రసంగం సందేశపరమైన, బల్లగుద్ది బలంగా చెప్పబడిన ఉదాహరణ.

దానికి విరుద్ధంగా రెండవ ప్రసంగంలో విషయం ఎంత వరకు వెళ్ళి పోయిందంటే, ధర్మానికి ఒక క్రొత్త నిర్వచనం పురుడు పోసుకుంది. మొదటి ప్రసంగంలో కేవలం సైనిక అవసరంపై బలంగా చెప్పడం జరిగింది. కాని రెండవ ప్రసంగంలో సైనిక విషయాన్ని పునాదిగా చేసి దాని వెలుగులోనే ధర్మం యొక్క సమస్త విషయాలు అధ్యయనం చేయటం జరిగింది. అలాగే ధర్మం యొక్క అన్ని అంశాల ప్రాధాన్యతలను ఏదోవిధంగా ఈ సైనిక విషయంతో సంబంధం కలిగి ఉండేలా చేయడం జరిగింది.

ప్రస్తుతం మనం తర్కిస్తున్న దాని ప్రకారం సందేశాన్ని బలంగా బల్లగుద్ది చెప్పటానికి మరియు ధర్మానికి ఇచ్చే నిర్వచనానికి మధ్యగల బేధం ఏమిటంటే, మొదటి దాని ప్రకారం మనిషి కేవలం వస్తువు యొక్క ఆవశ్యకతను తెలియపరుస్తాడు. రెండవ దాని ప్రకారం దానినే మొత్తం ధర్మాన్ని తెలుసుకోవటానికి పునాదిగా నిర్ణయిస్తాడు. అలాగే మొదటి దాని ప్రకారం ఒక భాగాన్నే కేవలం ఒక విధంగా ఒక్కాణించి చెబుతాడు. రెండవ దాని ప్రకారం ఆ భాగాన్నే మొత్తం అన్ని భాగాలకు మకుటంగా చెబుతాడు. అలాగే మొదటి దానిలో ఒక భాగాన్ని బలంగా చెప్పినప్పటికీ ఇతర భాగాల ఔన్నత్యం ఏమాత్రం తగ్గిపోదు. రెండవ దాని ప్రకారం ఆ ఒక్క భాగాన్నే ఎలా చెబుతాడంటే, ఈ భాగమే లేకపోతే ధర్మంలో ఉన్న ఇతర భాగాలు ఎందుకూ పనికిరాకుండా పోతాయి అన్నట్లుగా ఉంటుంది. అలాగే మొదటి దాని ప్రకారం ఒక భాగం అది ఏ ప్రాధాన్యతలో ఉంటుందో, అది దాని వ్యక్తిగత ప్రాధాన్యతలోనే ఉంటుంది. కాని రెండవదాని ప్రకారం ఆ ఒక్కభాగమే మొత్తం అన్ని భాగాలకు సంపూర్ణతను ప్రసాదించేదిగా మారిపోతుంది. మొదటి దాని ప్రకారం ఆ ఒక భాగం పుస్తకంలో ఉండే ఒక పేజీ మాత్రమే. కాని రెండవ దాని ప్రకారం ఆ ఒక భాగమే మొత్తం పుస్తకరూపం సంతరించు కుంటుంది.

ఒకమాటలో చెప్పాలంటే, సందేశం ఇస్తున్నప్పుడు ఏదైనా ఒక విషయాన్ని బలంగా నొక్కి చెబుతున్నామంటే, అది ఆ సందర్భంలో అవసరం అయి ఉంటుంది. కాని ఎప్పుడైతే అదే విషయం ఒక నిర్వచనంగా (అంటే ధర్మం అర్థం చేసుకోవటానికి ఇది తప్ప మరో విషయం లేనేలేదు అనే విధంగా) మారిపోతే అప్పుడు అది ఒక తత్వం (philosophy)గా మారిపోతుంది.

మౌలానా మౌదూదిగారి సందేశ సాహిత్యం విషయంలో నా నిరసన ఏమిటంటే ఆయన ధర్మం యొక్క రాజకీయ కోణానికి ఇవ్వవలసిన ప్రాధాన్యతను ఎంత వరకు అతిశయింపచేసారంటే, దానిని ఒక నిర్వచనంగా చేసిపారేసారు. రాజకీయాన్ని ఎందుకు ధర్మంలో ప్రవేశపెట్టారు? అని నేను అడగటంలేదు. రాజకీయం అనేది ధర్మంలో ఒక భాగమే అనేది మనందరికీ తెలిసిన విషయమే. అలాగే మౌలానాగారు తన రచనలలో ఈ రాజకీయ విషయానికి చాలా ప్రాధాన్యతను ఇస్తూ నొక్కిఒక్కాణించి చెప్పటాన్ని కూడా నేను వ్యతిరేకించటం లేదు. ఎందుకంటే ఒక సందేశదాత ధర్మానికి సంబంధించిన ఏదైనా ఒక విషయాన్ని బలంగా చెప్పాలనే ప్రాముఖ్యతను గ్రహిస్తే తప్పకుండా దానిని బలంగా బల్లగుద్ది చెప్పాలి. లేదంటే ప్రజలకు ఆ విషయంలో చైతన్యం రాదు కాబట్టి. కాని విషయం ఇంతవరకే అయిఉంటే ఈ విషయంలో ఎవరికీ అభ్యంతరం చెప్పవలసిన అవసరం ఉండెడిదికాదు. కాని నా అభ్యంతరం ఏమిటంటే, ఆయనగారు ఈ రాజకీయ కోణాన్ని ఎంత వరకు చేర్చారంటే, అది ఒక నిర్వచనంగానే మారిపోయింది. ఆర్థిక విషయం తన అసలైన హద్దులు దాటి మార్క్సియిజంగా అవతారం ఎత్తింది. అలాగే (సమంజసమైన) మిలిటెన్సి యొక్క ప్రాధాన్యత హద్దులు దాటి ఖాక్‌సార్ పార్టీ యొక్క స్థితికి చేర్చేసింది. (అంటే బూడిదలో పోసిన పన్నీరు అనే స్థితికి చేరిపోయింది అని అర్థం)

అలాగే ఈ ఉపఖండంలో ఇస్లామీ రాజకీయాన్ని కాంక్షించే వారిలో మౌలానా మౌదూదిగారు కేవలం ఒక్కరేకాదు. ప్రతి బాధాతప్త ముస్లిం మరియు ప్రతి ఇస్లామీ సంఘం కూడా తమతమ పద్ధతులలో దాని గురించి ఆలోచిస్తున్నారు. ఇంకా తమతమ ఆలోచనల ప్రకారం ఏదోవిధమైనటువంటి రూపం ప్రతి ఒక్కరి ముందు ఉంది. నిస్సందేహంగా పరిస్థితుల అధ్యయనం ప్రకారం మరియు కార్యాచరణ విధానాల విబేధాల వలన వారిలో చాలాచాలా తేడాలు ఉన్నాయి. కాని వారిలోని ప్రతి ఒక్కరు కూడా ఏదో ఒకరోజు ఇస్లాం ధర్మం ప్రాబల్యం వహించి అధికారంలోనికి తేవాలని అల్లాహ్‌పై ఆశ కలిగి ఉన్నవారే.

ఇక్కడి వరకు వివిధ ఇస్లామియా సంఘాల యొక్క ఆలోచనల్లో క్షేత్రస్థాయి విబేధాలైతే లేవు. కాని మౌలానా మౌదూదిగారి ప్రత్యేకమైన నిర్వచనం నుండి అసలు విబేధం ప్రారంభమౌతుంది. ఈ విబేధం అన్నది మౌలానా మౌదూది గారు రాజకీయ ఆవశ్యకతపై నొక్కిచెబుతున్నందుకు మాత్రం కాదు. కాని విబేధం ఏ విషయంలోనంటే, మౌదూదిగారు ఒకవిధమైన ఆలోచనను (ధృక్పధాన్ని) ప్రేరేపిస్తారు. దాని పర్యవసానంగా ప్రతి విషయాన్నీ రాజకీయ దృష్టితోనే చూసే పరిస్థితి ఏర్పడుతుంది. ఉదాహరణకు ప్రపంచంలో ఆర్థిక సంస్కరణాభిలాష సంఘాలు చాలా ఉన్నాయి. అలాగే మార్క్స్ కమ్యూనిజం కూడా ఆర్థిక సంస్కరణాభిలాషియే. కాని ఈ మార్క్స్ కమ్యూనిజం మాత్రం తన సమస్త సహ ప్రయాణికులతో అతీతంగా (విభేదిస్తూ) నడుస్తుంది. ఈ ఎడబాటు అనేది ఆర్థిక సంస్కరణలు జరగాలా వద్దా? అనే విషయంలో కాదు. కాని ఎవరి వద్ద ఈ ఆర్థిక సంస్కరణలకు ఏ స్థానం ఉంది, అలాగే ఈ జీవితం, ఈ సృష్టి విషయంలో దాని ధృక్పధం ఏమిటి? అనే విషయాలలోనే విబేధం ఉంది.

1857లో డిల్లీ పరపాలన అంతమైపోయిన తరువాత భారతీయ ముస్లిం పండితులు రాజకీయ సంస్థను తిరిగి పునరుద్ధరించటానికి కృషిచేసారు. ఆ సందర్భంగా కూడా రాజకీయానికి చాలానే ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. వారు ఆలోచన పరంగా ఈ రాజకీయ కోణాలపై బలంగా ప్రకటించడం మరియు  కార్యాచరణ విషయంగా దాని గురించి చాలా అధికంగా తమ సమయాన్ని, తమ శ్రమను ధారపోయటం ఈ రెండు దృశ్యాలను మనం వారి జీవితాలలో చూడగలం. అయినప్పటికీ ఈ రాజకీయం అనేది ఒక నిర్వచనంగా మాత్రం రూపాంతరం చెందలేదు. కేవలం ధర్మం యొక్క సందర్భానుసారమైన ఒక ఆవస్యకతగా మాత్రమే ప్రచురణలో ఉండింది. కాని మౌలానా మౌదూదిగారి వద్దకు వచ్చినప్పుడు అది నిరంతరమైన ధర్మం యొక్క ఒక నిర్వచనంగా మారిపోయింది. ప్రారంభంలో ఈ రాజకీయాన్ని ధర్మం యొక్క ఒక కోణంగా భావించి దానికి ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. కాని ఇప్పుడు ఇదే రాజకీయాన్ని కేంద్ర బిందువుగా నిర్ణయించి, దాని పునాదిపైనే మొత్తం ధర్మాన్ని వ్యాఖ్యానించడం జరుగుతుంది. ఇతర ముస్లిం పండితుల ఆలోచనలు మరియు మౌలానా మౌదూది గారి ప్రత్యేకమైన ఆలోచనలో ఉన్న సారూప్యత, యుటోపియన్ సోషలిజం మరియు మార్క్స్ సోషలిజంలో ఉన్న సారూప్యత వంటిదే. ఒకవేళ మౌలానా మౌదూది కాని లేక వారి శిష్యగణంకాని మార్క్స్ భావించినట్లు వారుకూడా మౌలానా మౌదూది గారు ఇస్లామీ రాజకీయ లోపభూయిష్ట ధృక్పధానికి ఒక సంపూర్ణమైన రూపం ఇచ్చారు అని భావిస్తే, అది నిజమైన విషయమే అని భావించాలి. కాని ఇదే నిజంలో మౌలానా మౌదూదిగారు చేసిన "తప్పు" యొక్క రహస్యం కూడా దాగి ఉంది.

# మౌలానా మౌదూదిగారి సాహిత్యం

మౌలానా మౌదూదిగారు చేసిన తప్పు ధర్మంలో ఒక భాగాన్ని తగ్గించి వేయటం ఉదాహరణకు ప్రవక్తవారి సాంప్రదాయాన్ని (సున్నత్‌ను) తిరస్కరించటం, లేదా ధర్మంలో ఏదో ఒక భాగాన్ని బాగా పైకి ఎత్తివేయటం (ఉదా:మరొక ప్రవక్త వస్తాడు అని వాదించటం) లాంటిది కాదు. ఆయనగారు చేసిన తప్పు ఏమిటంటే, అతని మదిలో ధర్మం యొక్క తత్వమే (philosophy)యే మారిపోయింది. ఆయన చేసే ఇతర తప్పులు అన్నికూడా ఈ ఒక్క తప్పు యొక్క ఫలితాలే.

ఒకవేళ ఎవడైనా వ్యక్తి "ధనం సంపాదించటమే జీవిత లక్ష్యం" అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడనుకోండి, అప్పుడు అతడు తాను చెప్పిన దాని ప్రకారం జీవితంలో సంభవించే అన్ని అవసరాలను మరియు దాని అనుబంధ విషయాలను తిరస్కరించడు. అంతేకాదు దానిలో హెచ్చుతగ్గులు చేసే నేరానికి కూడా పాల్బడడు. తన వ్యక్తిగతం నుండి ప్రారంభించి మతం, బుద్ధి, మరియు సమాజం వరకు ప్రతిఒక్క దానితో అతని సంబంధం పటిష్టంగానే ఉంటుంది. కాని సంబంధాల విషయంలో అతని ధృక్పధం మారిపోతుంది. మరింత ధనాన్ని సంపాదించటానికి అతను తన వ్యక్తిగత ప్రాధాన్యతలను నిర్వర్తిస్తాడు. అలాగే సామాజిక సంబంధాలను తన వ్యక్తిగత లాభాలకు ప్రజల నుండి సహకారం లభించటానికి ఉపయోగించుకుంటాడు. దాన ధర్మాల విషయం అయితే వ్యాపారంలో జయం కలగాలి అనే మొదలైన ఆలోచనలతో చేస్తాడు. ఒకవిధంగా మౌలానా మౌదూదిగారు చేసిన తప్పు కూడా ఇటువంటిదే. అతని నిర్ధిష్ట మదిలో రాజకీయానికి ధర్మంలో కేంద్ర బిందువుగా స్థానం ఇచ్చారు. అలాగే ధర్మాన్ని రాజకీయ బలంతో స్థాపించాలని

ధ్యేయంగా పెట్టుకొని, అది దేవుడు తన దాసులకు అప్పగించిన బాధ్యతగా భావిస్తున్నారు. పర్యవసానంగా ధర్మం యొక్క ప్రతి భాగం కూడా ఈ రాజకీయ చట్రం క్రిందకు వచ్చేసాయి. అలాగే ఈ రాజకీయం అనేది కేంద్ర బిందువుగా మారిపోయి ధర్మం యొక్క ఏఒక్క భాగాన్నైనా సరే దీని వెలుగులోనే చూసే పరిస్థితి ఏర్పడింది. అలాగే ధర్మం యొక్క ఆ భాగపు ప్రాధాన్యతను కూడా దీని వెలుగులోనే నిర్ణయించటం జరుగుతుంది. ఈ విధంగా మౌలానాగారి మదిలో ధర్మం యొక్క ఏ రూపం ఉందో, ఆ రూపమంతా కూడా రాజకీయ రంగు ప్రాబల్యం వహించి, చివరకు ధర్మం యొక్క ప్రతీ భాగం కూడా తన అసలైన స్థానం నుండి తప్పిపోయింది.

ఈ విషయం మౌలానాగారి మొత్తం సాహిత్యంలో నిండిపోయి ఉంది. దానిని ఎవరూ కూడా తిరస్కరించలేరు. నేను దానికి సంబంధించిన కొన్ని సేకరణలను ఉదాహరణలతో మీ ముందు ఉంచుతున్నాను.

## జీవితానికి మరియు ఈ సృష్టికి సంబంధించిన వ్యాఖ్యానం

ఏవిధంగానైతే ఆర్థిక సమస్య ప్రాబల్యం వహించి ఒక విశ్వవ్యాప్త వ్యాఖ్యానం సంతరించుకుని, ఆర్థికమే అన్నిటికంటే బలమైనదిగా మారిపోయిందో, అదే విధంగా ఇక్కడ కూడా రాజకీయ పరమైన ధృక్పధం వలన జీవితము మరియు ఈ సృష్టి యొక్క రూపం రాజకీయ కోణంలో చాలా అధికంగా ప్రదర్శింపబడుతుంది.

*"మనిషి జీవితపు ఒకభాగం జంతు సంబంధమైనది. అది ప్రకృతి సిద్ధంగా పనిచేస్తుంది. ఈభాగం ఇతర జీవరాశుల మాదిరిగా దేవునికి విధేయత*

చూపిస్తూనే ఉంటుంది. కాని ఏదైతే మరొక భాగం ఉందో అది మానవత్వపు భాగం అని చెప్పడం జరుగుతుంది. ఈ భాగంలో మనిషి తన బుద్ధిని, వివేకాన్ని ఉపయోగించి తన సొంత నిర్ణయంతో పనిచేస్తాడు. ఈ విషయంలో దేవుడు అతనికి స్వేచ్ఛను ఇచ్చాడు. మనిషిని స్వేచ్ఛగా ఉంచటానికి కూడా అసలు కారణం పరీక్షించటమే. ఏ విధంగానైతే మనిషి తన స్వాధీనంలో లేనటువంటి భాగంలో దేవునికి విధేయుడై ఉన్నాడో, అదేవిధంగా తన ఆధీనంలో ఉన్న భాగం విషయంలో కూడా దేవునికి విధేయుడై ఉండాలనేదే సమంజసమైన మరియు నిజమైన పరీక్ష అవుతుంది. ఎందుకంటే వాస్తవంగా ఈ విధమైన విధేయతే సమంజనమైనది. అలాగే దైవ విధేయత మాత్రమే ఈ సమైక్య విశ్వవ్యవస్థకు నిజమైన అలంకరణ. కాని దేవుడు మనిషిని బలవంతంగా ఈ విధేయతా మార్గంపై నడపదలచలేదు. కాని అతనిని స్వేచ్ఛగా విడిచి పెట్టేసాడు. అతడు స్వచ్ఛందంగా విధేయుడవ్వాలని".

"మానవుని జీవితంలో ఉన్న స్వేచ్ఛాయుత భాగంలో దేవుని ఏ ఆదేశాల విధేయత పాటించవలసిన అవసరం ఉందో, అది దేవుడు పంపిన షరియత్ అయిఉంది. అది దైవ ప్రవక్తల ద్వారా ఇవ్వబడుతూ వచ్చింది. ఈ షరియత్ వ్యవస్థ అనేది విశ్వాసాలు, నైతికత, సామాజిక, నాగరిక, రాజకీయ అలాగే అనేక విషయాల సమస్యలను పరిష్కరిస్తుంది. దేవుణ్ణి కేవలం సృష్టికర్తగా, ఈ విశ్వం గురించి యోచించేవానిగా మరియు భూమ్యాకాశాల పాలకునిగా విశ్వసించటమే కాదు, ఆయనను రాజకీయ పరంగా రాజాధిరాజుగా, శాసన కర్తగా మరియు అధినేతగా కూడా విశ్వసించాలి అనేది తప్పని సరి. అలాగే ఆయన చేసిన నైతిక సూత్రాలను, చట్టపరమైన హద్దులను తప్పకుండా పాటించాలి. ఒకవేళ ఎవరైనా దేవుణ్ణి కేవలం సృష్టికర్తగా, సాటిలేనివానిగా నమ్మి, తన వ్యక్తిగత స్వేచ్ఛాయుత జీవితంలో మాత్రం తన సొంత నిర్ణయాలు

చేస్తూ, లేక ఏదైన ఒక భాగంలో తన సార్వభౌమత్వాన్ని చెలాయిస్తూ, ఇక్కడ నేను నా ఇష్టప్రకారం పరిపాలిస్తాను అని అంటే మాత్రం అతను దేవునితో వైరం లేదా దేవునిపై తిరుగుబాటు చేసినట్లు (ఎలాగైతే రాజరికంలో ప్రతి రాజు, అధ్యక్ష వ్యవస్థలో ప్రతి నియంత, బ్రాహ్మణ వ్యవస్థలో ప్రతి మత పండితుడు, ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు భావిస్తున్నట్లు. అలాగే దైవ విధేయతను పాటించని ప్రతివ్యక్తి తన వ్యక్తిగత జీవితంలో తన మనస్సుకు నచ్చినట్లు నడిచేవాడు భావిస్తున్నట్లు) ఇంకా ఏ వ్యక్తి అయితే తన ఈ స్వేచ్ఛాయుత జీవిత భాగంలో ఇతర వ్యక్తుల అధికారాన్ని, నాయకత్వాన్ని అంగీకరిస్తున్నాడో అతడు కూడా ఈ తిరుగుబాటులో భాగస్తుడే అని అర్థం. ఒక విశ్వాసి యొక్క కర్తవ్యం ఏమిటంటే, అతడు దేవునిపై తిరుగుబాటు అనే ఈ ప్రక్రియను రూపుమాపి, దేవుని ఈ భూమిపై దేవుని ఆరాధన, దాస్యం తప్ప ఇతరుల దాస్యాన్ని సంపూర్ణంగా తొలగించాలి. ఒక విశ్వాసి యొక్క జీవిత పరమార్థం ఏమిటంటే, ఏ విధంగానైతే ఈ విశ్వవ్యవస్థపై దేవుని అధికారం నడుస్తుందో, అదేవిధంగా దేవుడు ప్రసాదించిన ఈ షరియత్ (దైవ ధర్మం) కూడా మానవ జీవన రంగాలపై కూడా స్థాపించాలి అనేది. ఒక విశ్వాసి యొక్క సమస్త పరిశ్రమ కూడా దైవదాసులైన ప్రజలను దైవేతర దాస్యం నుండి బయటకు తీసి, కేవలం ఒక్క దైవానికే దాసులుగా ఉండే విధంగా చేయాలి. ఈ పనైతే కేవలం హితబోధ, అవగాహన, సందేశం మరియు ప్రోత్సహంతోనే చేయవలసిన పని. కాని ఎవరైతే ఈ దైవ రాజ్యంలో అక్రమ పాలకులుగా చెలామణి అవుతున్నారో ఇంకా దైవ దాసులను తమ దాసులుగా చేసుకుంటారో, వారు సాధారణంగా తమ దైవత్వాన్ని కేవలం హితబోధల వరకే పరిమితం చేయకుండా, ఇంకా ప్రజాబాహుళ్యంలో సత్య సందేశం వ్యాపించటానికి కూడా ఇష్టపడరు. ఎందుకంటే, ప్రజలలో ఒకవేళ ఈ సత్యం గనుక సర్వసామాన్యం అయిపోతే, వారి దైవత్వం (నాయకత్వం)

*స్వతహాగా ఎగిరిపోతుంది కాబట్టి. కాబట్టి ఒక విశ్వాసికి గత్యంతరంలేని పరిస్థితులలో యుద్ధం చేయవలసివస్తుంది. ఎందుకంటే దైవ చట్టాన్ని అమలుపరిచే విషయంలో ఏదైతే అడ్డు వస్తుందో దానిని దారిలో నుండి తొలగించాలి కాబట్టి"* -(జమాతె ఇస్లామి రాజ్యాంగం 1947)

## జీవిత లక్ష్యపు ధృక్పధం

ధర్మానికి ఆపాదించబడిన రాజకీయ నిర్వచనం వలన జీవిత లక్ష్యమే రాజకీయ ధృక్పధంగా మారిపోయి, రాజ్యాధికారమే ప్రాధమిక స్థానం సంతరించుకుంది.

*"మన పరిశ్రమ యొక్క చివరి లక్ష్యం విప్లవం మరియు నాయకత్వమే. అంటే మనం ఈ ప్రపంచంలో ఏ శిఖరాగ్రాలకు చేరాలను కుంటున్నామో, అది ఏమిటంటే, ఈ ప్రపంచంలో అవిశ్వాసుల నాయకత్వం అంత మొందించబడి, మంచివాళ్ళ నాయకత్వం స్థాపించబడాలి. ఇలా చేసినప్పుడే మనం పరలోకంలో దేవుని ప్రసన్నతను పొందగలమని భావిస్తున్నాను. ఇదే మన జీవిత లక్ష్యం కూడానూ. అతి బాధాకరమైన విషయం ఏమిటంటే, ఈ రోజు దాని ప్రాధాన్యతను ముస్లింలు అలాగే ముస్లిమేతరులు కూడా గ్రహించటం లేదు. ముస్లింలు దానిని కేవలం ఒక రాజకీయ లబ్ది కొరకు చేసేపనిగా భావిస్తున్నారు. ఇంకా వారికి ధర్మంలో దానికి గల ప్రాధాన్యత ఏమిటో కూడా తెలియటం లేదు. మానవుల వ్యవహారాల యొక్క నిర్మాణ-విఛ్ఛిన్నాల చివరి తీర్పు ఏ సమస్యపై ఆధారపడి ఉందో అది ఈ ప్రశ్న అయిఉంది. మానవుల వ్యవహారాల యొక్క సర్వాధికారాలు ఎవరి*

*చేతులలో ఉందో, ఇది తెలియకుండా ధర్మం యొక్క అసలైన మకుటం ఏమిటో తెలియజాలదు. అందుకోసమే ధర్మంలో శీలవంతులైన నాయకత్వం యొక్క స్థాపన, మరియు సత్యవంతమైన వ్యవస్థ యొక్క స్థాపన అనేది జీవిత ధ్యేయంగా చెప్పడం జరిగింది. ఇది తప్ప ఏ ఇతర మంచి పనుల ద్వారా కూడా ఒక మనిషి దైవ ప్రసన్నతను పొందజాలడు. సౌశీల్యవంతమైన నాయకత్వం మరియు సత్యసంధతగల వ్యవస్థ యొక్క స్థాపనే ధర్మంలో ఇతర భాగాల నిజమైన లక్ష్యం. ఇస్లాం దృష్టిలో సౌశీల్యవంతమైన నాయకత్వ స్థాపన అనేది కేంద్ర బిందువు, అలాగే లక్ష్యం కూడా. దైవగ్రంధమైన ఖురాన్ కాంక్షించేది కూడా ఇదే. ఇదే విషయం ప్రవక్తల సాంప్రదాయం అయివుంది. ఈ నా అభిప్రాయంలో నేను ఎట్టి పరిస్థితులలోనూ వెనుకంజ వేసేదిలేదు. ఎప్పటివరకైతే నాకు ఖురాన్ మరియు సున్నత్‌ల ఆధారంగా నా అభిప్రాయం తప్పు అని నిరూపించనంత వరకు".* -(తహ్‌రీకే ఇస్లామికి అఖ్‌లాఖి బున్‌యాదె)

*"జమాతె ఇస్లామి యొక్క ధృక్పథం మరియు దాని పరశ్రమ యొక్క లక్ష్యం కేవలం ఈ ప్రాపంచంలో దైవధర్మ స్థాపన మరియు పరలోకంలో దైవ ప్రసన్నత పొందటం మాత్రమే"* -(దస్‌తూర్ జమాతె ఇస్లామి 1948)

## ధర్మం యొక్క అర్ధం

మౌలనా మౌదూది గారు ధర్మానికి ప్రతిపాదించిన నిర్వచనం యొక్క చట్రంలో ధర్మం యొక్క ధృక్పథం ఈ క్రింది విధంగా ఉంటుంది.

*"ధర్మం అనే పదం దాదాపుగా ఈ రోజులలో చెప్పబడే "రాజ్యము" అనే*

*దానికి సమానమైన పదం అని చెప్పవచ్చు. ప్రజల యొక్క ఏదైనా ఒక సర్వోన్నత అధికారాన్ని స్వీకరించి దాని విధేయతను పాటించటమే "రాజ్యము" అనే దానికి అర్ధం. ధర్మము అంటే కూడా ఇదే అర్ధం వస్తుంది. అలాగే సత్య ధర్మం (లేక దైవధర్మం) అంటే కూడా, మనిషి మరొక మనిషి యొక్క, అలాగే తన స్వంత మనోవాంఛల, మరియు సర్వసృష్టి యొక్క ఆరాధనను, విధేయతను విడిచిపెట్టి, కేవలం దేవుని యొక్క సర్వోన్నత అధికారాన్ని స్వీకరించి, కేవలం అతని యొక్క ఆరాధనను, విధేయతను మాత్రమే పాటించాలి. ఒక దైవ ప్రవక్త కూడా దేవుని తరుపునుండి తెచ్చిన రాజ్యంలో కూడా తన సొంత పెత్తనం చెలాయించే వీలులేదు. అలాగే ఒక మనిషి మరొక మనిషికి దైవం అయి కూర్చోవటానికి కూడా ఆస్కారం లేదు. సర్వాధికారాల పరిపాలన అంతా కూడా కేవలం దేవునికే చెందుతుంది".*

-(ముసల్మాన్ అవ్ మౌజూదా సియాసి కష్మకష్. మూడవ భాగం)

## ప్రవక్తల ఆగమనం

ప్రవక్తల యొక్క అవసరం, లక్ష్యం ఏమైఉంది? అనేదానికి జవాబు ఈ ధృక్పథం యొక్క చట్రంలో ఒక ప్రత్యేకమైన రూపం సంతరించుకుంటుంది. "ఒక ప్రవక్త కర్తవ్యం యొక్క నైజం" అనే మకుటంతో మౌలానాగారు రాస్తూ...

*"ప్రపంచంలో దైవ ప్రవక్తల యొక్క పరిశ్రమ ఏమిటంటే, వారు దేవుని తరుపునుండి తెచ్చిన దేవుని రాజ్యాన్ని (హుకూమతే ఇలాహియా, ఇఖామతే దీన్) సమస్త జీవన రంగాలపై స్థాపించటమే వారి అంతిమ లక్ష్యం అయి ఉంది. ఎవరైతే అజ్ఞానంగా ప్రవర్తిస్తున్నారో, వారిని తమ అజ్ఞానపు మార్గాలను వ్యక్తిగతంగా అనుసరించటానికైతే అవకాశం ఇచ్చేవారు. వారు తమ పరిధుల్లో*

*ఉంటూ అజ్ఞానంగా ప్రవర్తిస్తే అది వారి ఇష్టం. కాని అధికార పగ్గాలు మాత్రం వారి చేతులలో తీసుకోవటానికి వారికి హక్కులేదు. అలాగే వారికి ప్రజల జీవితాలను ఈ అజ్ఞానపు చట్టాల ప్రకారం నడపటానికి కూడా హక్కులేదు. అందుకే సకల ప్రవక్తలు కూడా రాజకీయ విప్లవం తేవటానికి కృషిచేసారు. కొందరి ప్రవక్తల ప్రయత్నం కేవలం ప్రాధమికంగా క్షేత్రస్థాయిలో ఉంటే, ఉదాహరణకు: హజ్రత్ ఇబ్రాహీం ప్రవక్త వారు- మరికొందరి ప్రవక్తల కృషి అయితే విప్లవ ఉధ్యమంతో ప్రారంభమయిపోయింది. కాని దైవ చట్టం స్థాపించబడటానికి ముందే వారి పని పూర్తయిపోయింది. ఉదా: హజ్రత్ ఈసా అలైహిస్సలాం. ఇంకొందరు ప్రవక్తలయితే ఈ ఉధ్యమాన్ని విజయ శిఖరాలకు చేర్చివేసారు. ఉదా: హజ్రత్ మూసా మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం వారు.* -(తజ్‌దీద్ ఓ అహ్‌యాయే దీన్)

## ఇస్లామియా సంస్థ (జమాతె ఇస్లామి)

ఎప్పుడైతే ఇస్లాం ఒక రాజకీయ ధృక్పథంగా మారిపోయిందో, అప్పుడు ఈ ఇస్లామీ సంస్థ రాజకీయ పార్టీగా రూపాంతరం చెందటం కూడా అత్యంత ఆవశ్యకం అవుతుంది.

*"ఎవరైతే ఇస్లాం సందేశాన్ని అంగీకరిస్తారో, వారు ఇస్లామీ సంస్థలో సభ్యులుగా చేరిపోతారు. అప్పుడు ఈ సంస్థ అంతర్జాతీయ విప్లవ పార్టీగా (అల్లాహ్ బృందంగా) మారిపోతుంది. దానిని ఖురాన్ గ్రంధం "హిజ్‌బుల్లాహ్"గా నామకరణం చేసింది. ఈ పార్టీ ఉనికిలోనికి వచ్చేసిన వెంటనే తన ఉనికి యొక్క లక్ష్యసాధన కొరకు జిహాద్ (ధర్మ యుద్ధం) ప్రారంభించేస్తుంది. తన ప్రధాన కర్తవ్యం ఏమిటంటే, అది ఇస్లామేతర వ్యవస్థ యొక్క పరిపాలనను*

*అంతమొందిచటానికి కృషిచేయటం, అలాగే దాని స్థానంలో సవ్యమైన, సమతుల్యమైన నియమాలతో కూడుకొనియున్న నాగరికత గల పటిష్ట పరిపాలనను స్థాపిస్తుంది. దానిని ఖురాన్ గ్రంథం "కలిమతుల్లాహ్" (అల్లాహ్ శాసనాంగము) అనే ఒక సమగ్రమైన నామాన్ని నిర్వచిస్తుంది."*

*"ఇది మతప్రచారం చేసే "బోధకుల", "సువార్తీకుల" సంఘం కాదు. కాని "దేవుని సైన్యాల సంఘం". మరియు దీని కర్తవ్యం ఏమిటంటే, ప్రపంచం నుండి దౌర్జన్యాన్ని, ఉపద్రవాన్ని, కల్లోలాన్ని, నీతిబాహ్యతను, తిరుగుబాటును మరియు అక్రమ లాభార్జనలను బలవంతంగా నిర్మూలించటం. అల్లాహ్ తప్ప వేరొక పాలకుల దైవత్వాన్ని అంతమొందించి, పాపాల స్థానే పుణ్యాలను స్థాపించటం. ఈ పార్టీకి ప్రభుత్వ అధికారంపై ఆక్రమణ చేయటం తప్ప మరోమార్గం లేదు. ఎందుకంటే, నీతిబాహ్యమైన వ్యవస్థ ఒక అవినీతిమయ ప్రభుత్వం ద్వారానే ఏర్పడుతుంది. అలాగే ఒక సౌశీల్యవంతమైన నాగరిక వ్యవస్థ అనేది అవినీతిపరులైన పాలకుల చేతుల నుండి తొలగింపబడి, శీలవంతుల చేతులలో రానంత వరకు ఏర్పడదు"*

-(తఫ్హిమాత్ మొదటి భాగం - జిహాద్ ఫీ సబీలిల్లాహ్)

## ఆరాధన (ఇబాదత్) ఉద్దేశ్యం

ధర్మానికి గల రాజకీయ నిర్వచనంలో ఆరాధన (ఇబాదత్)కి మౌలానా మౌదూది గారు ఇచ్చిన ప్రాధాన్యత ఈ క్రింది విధంగా ఉంది.

*"నమాజ్, ఉపవాసం, హజ్ యాత్ర, జకాత్. వీటిని దేవుడు మీపై విధిచేసాడు. మరియు ఇస్లాం యొక్క భాగాలుగా చేసాడు. ఈ సమస్త ఆరాధనలు ఇతర మతాల ఆరాధనలవంటివి కావు. పూజలు, మొక్కుబడులు, జాతరలు మొదలైనవంటివి కావు. వాటిని అర్పించి దైవానికి ఇష్టులైపోవటానికి. కాని*

ఈ ఆరాధనలు ఒక గొప్ప కారణం కొరకు మీకు విధించబడ్డాయి. అలాగే ఒక బృహత్తరమైన పని కొరకు మిమ్మల్ని శిక్షణ గడపవలసి ఉంది. అందుకే ఇవి విధించబడ్డాయి. ఆ లక్ష్యం ఏమిటంటే, మనిషిపై మనిషి యొక్క ఆధిపత్యాన్ని నిర్మూలించి, మనిషిపై తన సృష్టికర్త యొక్క ఆధిపత్యాన్ని స్థాపించాలనేది. ఈ లక్ష్యం కోసం శిరస్సు, శరీరాలను త్యాగం చేసి, జీవితాలను పణంగా పెట్టి చేసే కృషినే "జిహాద్" అంటారు. ఈ నమాజ్, జకాత్, ఉపవాసం, హజ్ ఇవన్నీ కూడా కేవలం ఈ పనికోసం ఉపయోగపడే సాధనాలు మాత్రమే" -(ఖుద్‌బాత్ పేజ:205)

జమాత్‌తో నమాజ్ - దాని ఉద్దేశ్యం:- "ముస్లింల కొరకు ఈ ప్రపంచం ఒక బలమైన పరిశ్రమ, ఎదురీత, అలాగే ఘర్షణలతో పోరాడే ప్రదేశం అయివుంది. ఈ ప్రపంచంలో దేవునితో తిరుగుబాటు చేసేవారి గొప్పగొప్ప సమూహాలు పనిచేస్తున్నాయి. వారు తమ సొంత బుద్ధితో తయారుచేసిన చట్టాలను పూర్తి బలంతో ప్రజలపై రుద్దుతున్నారు. ఈ సందర్భంగా ముస్లింల బాధ్యత ఏమిటంటే, వారి స్థానంలో దైవ చట్టాలను స్థాపించి, వాటిని అమలు చేయాలి. -ఇది నడుము విరిగేటంతటి బాధ్యత- ఎక్కడెక్కడైతే మానవ నిర్మిత చట్టాలు అమలు అవుతున్నాయో, వాటిని రూపుమాపి, అక్కడ ఏకేశ్వరుడైన దేవుని చట్టాలు అమలు అయ్యేలా చూడాలి. ఇది దేవుని తరుపునుండి ముస్లింలపై విధించిన గొప్ప బాధ్యత. వీటిని దైవధిక్కార సమూహాలకు వ్యతిరేకంగా కేవలం ఏ ఒక్క ముస్లిమో నిర్వర్తించలేడు. ఒకవేళ కోటి మంది ముస్లింలు ఉన్నా విడివిడిగా ఉండి, వ్యక్తిగతంగా ఎంత కృషి చేసినా, శక్తివంతమైన ఈ దైవధిక్కార బలగాలను ఎదుర్కొనటం సాధ్యంకాదు. కాబట్టి, ఎవరైతే దైవ దాస్యం చేయాలని భావిస్తున్నారో, వారందరు కూడా ఏకమై తమ లక్ష్య సాధన కొరకు కృషి చేయాలి. నమాజ్ అనేది వ్యక్తి

సంస్కరణకు మాత్రమే కాకుండా సామూహిక వ్యవస్థ యొక్క సంపూర్ణమైన కట్టడాన్ని నిర్మిస్తుంది. అలాగే ఆ కట్టడాన్ని ఎల్లప్పుడూ ఐదుపూటలా చైతన్య పరుస్తూ దానిని ఉనికిలో ఉంచుతుంది. దీని ద్వారా ఈ వ్యవస్థ ఒక యంత్రం వలే పని చేయగలుగుతుంది" -(ఇస్లామి ఇబాదత్ పర్ తహ్ఖీఖి నజర్)

## దైవభీతి మరియు సంపూర్ణ విధేయత

'

'దైవభీతి (తఖ్వా) యొక్క ప్రాధమిక భావన దేవునిపై ఉండే భయభక్తులు. ఇది ఒక మనిషిని దేవుని అయిష్టత నుండి కాపాడుతుంది. అలాగే సంపూర్ణ విధేయత (ఇహ్సాన్) అనేది దైవ ప్రసన్నత పొందటానికి ప్రోత్సహిస్తుంది. ఈ రెండు విషయాలకు మధ్య ఉన్న తేడా ఎటువంటిదంటే, ప్రభుత్వ ఉద్యోగులలో రెండు రకాల వ్యక్తులు ఉన్నారనుకుందాం. అందులో మొదటి రకంవారు తమకు అప్పగించబడిన బాధ్యతను బాగా గుర్తించి, వాటిని సవ్యంగానే నిర్వర్తిస్తున్నారు. వారి పని వలన ప్రభుత్వానికి ఏమాత్రం నష్టం కలగటం లేదు. అయితే రెండవ రకం ఉద్యోగులు ఎటువంటివారంటే, వారు ఎంతో సత్యసంధులు, విశ్వాసపాత్రులు మరియు హృదయంతో, తమ ప్రాణాలతో ఆ ప్రభుత్వాన్ని ఆదుకుంటారు. కేవలం వారికి అప్పగించిన పనిని మాత్రమే కాకుండా ఎల్లప్పుడూ ఈ ప్రభుత్వ పరిపాలన ఏ విధంగా దినా దినాభివృద్ధి చెందుతుందా అని తీవ్రంగా ఆలోచిస్తుంటారు. ఈ వ్యాపారంలో వారు కేవలం వారికి బాధ్యతగా ఉన్న పనినే కాకుండా మరింత పని చేయటానికి కృషి చేస్తారు. ఒకవేళ ఈ పరిపాలనకు ఏదైనా సెగ (ముప్పు) తగిలితే, అప్పుడు వారు తమ ధన-ప్రాణ సంతానాల మరియు సమస్త విధాల తృణప్రాయంగా త్యాగం చేసివేయటానికి సంసిద్ధంగా ఉంటారు. ఒకవేళ ఆ పరిపాలనలో చట్టానికి వ్యతిరేకంగా ఏవైనా కార్యకలాపాలు జరిగితే వారి

*హృదయాలు తల్లడిల్లిపోతాయి. ఎక్కడైనా తిరుగుబాటు జరిగితే వారు ఆందోళన చెందుతారు. ఆ తిరుగుబాటును అణచటానికి తమ ప్రాణాలను సహితం పణంగా పెడతారు. వారు పరిపాలనలో ఏదైనా నష్టం చేకూర్చటం అలా ఉంచి, దానికి ఎవరైనా నష్టం కలిగిస్తే దానిని చూడటం కూడా వారు సహించలేరు. ఈ చేదు పరిణామాన్ని రూపుమాపటానికి బరితెగిస్తారు. ఇంకా వారు మనస్ఫూర్తిగా తమ ఈ పరిపాలనే సమస్త ప్రపంచంలో కూడా వర్ధిల్లాలని ఆకాంక్షిస్తారు. ఇంకా తమ ప్రభుత్వ పతాకం ప్రపంచంలో అన్నిచోట్లా ఎగరాలని కూడా వాంఛిస్తారు. ఈ రెండు రకాల వ్యక్తులలో మొదటి రకం వ్యక్తులు ప్రభుత్వానికి "విధేయులు" (ముత్తఖీ) రెండవ రకం వ్యక్తులు ప్రభుత్వానికి "మహోపకారులు"(మొహ్సినీన్). ప్రభుత్వానికి విధేయులైన మొదటి రకం వారికి ఉద్యోగాలలో ప్రమోషన్లు వచ్చి వారి పేర్లు మంచి ఉద్యోగుల పట్టికలో వచ్చినప్పటికీ, రెండవ రకం అయిన మహోపకారులకు (మొహ్సినీన్‌లకు) మాత్రం అభినందనల వెల్లువ విరుచుకుపడుతుంది. అచ్చం ఇలాగే ఇస్లాం యొక్క విధేయులకు మరియు దాని మహోపకారులకు మధ్యగల తేడాను గుర్తించండి. ఒకవేళ విధేయులు కూడా గౌరవనీయ్యులు, విశ్వాసనీయ్యులు అయినప్పటికీ ఇస్లాం యొక్క నిజమైన బలం మహోప కారుల సమూహం మాత్రమే. ఈ సమూహం ద్వారానే ఏదైతే ఇస్లాం ధర్మం ఈ ప్రపంచంలో స్థాపించాలని అభిలషిస్తుందో, అది సాధ్యమౌతుంది.*

-(తహ్‌రీకె ఇస్లామీకి అఖ్‌లాఖీ బున్‌యాదె -''ఇహ్‌సాన్'')

## సత్యసాక్ష్యం (షహాదతె హఖ్)

దైవధర్మాన్ని ప్రచారం చేయటం మరియు ప్రజలలో సత్యానికి సాక్ష్యం పూర్తి చేయటం అనే పని, ఈ రాజకీయ నిర్వచనం యొక్క గొడుగులో చేరి, పరిపాలనా వ్యవస్థ స్థాపనతో సరాసరి సంబంధం ఏర్పరచుకుంది. ''ప్రభుత్వ

యంత్రాంగం లేకుండా ఈ సత్యసాక్ష్యం అనే పని సంపూర్ణంగా నిర్వహించటం సాధ్యం కానేకాదు" అని మౌలానా గారు రాస్తూ...

*"... ఈ సాక్ష్యం సంపూర్ణంగా అమలు అవ్వాలంటే ఈ క్రింది పేర్కొన్న నియమాలపై ఏర్పడిన ఒక రాజ్యం ఎంతైనా అవసరం ఉంది. ఆ నియమాలు ఏమిటంటే, న్యాయం, ప్రక్షాళన, ఉపకారం, ప్రజల శ్రేయం, పరిపాలకుల శీలం, సౌశీల్యమైన అంతర్గత రాజకీయం, నిజాయితీగల అంతర్జాతీయ సంబంధాలు, నీతివంతమైన యుద్ధం, అలాగే తన విశ్వాసయుతమైన సలహాతో సమస్త ప్రపంచానికి ఇటువంటి రాజ్యమే ప్రజల సాఫల్యానికి శరణ్యం అని సాక్ష్యం ఇవ్వగలగాలి. ఇంకా దీని అనుసరణలోనే సమస్త మానవ జాతికి సాఫల్యం ఉంది అని సాక్ష్యం ఇవ్వాలి. ఈ ఆచరణా యుతమైన సాక్ష్యం ఎప్పుడైతే వాక్ సాక్ష్యంతో కలసిపోతుందో, అప్పుడు ముస్లిం సమాజంపై మోపబడిన ఈ సాక్ష్యం చెప్పే బాధ్యత సంపూర్ణంగా నెరవేర్చ బడుతుంది. అప్పుడు ముస్లిం సమాజం తన బాధ్యత నుండి విముక్తి పొందుతుంది"*

-(షహాదతె హఖ్)

## మేరాజ్ (గగనయాన) సంఘటన

ధర్మానికి రాజకీయ నిర్వచనం ఇవ్వటం వలన కలిగిన పర్యవసానం ఏమిటంటే, ధర్మానికి సంబంధించిన సత్యాల పరిచయం కోసం మదిలో వచ్చిన అందమైన పదాలతో సత్యాలను, సంఘటనలను రాజకీయ గలేబులో చుట్టి చూపించటం.

*"మీరూ, నేనూ ఉంటున్న ఈ భూమి దేవుని మహోన్నతమైన పరిపాలన యొక్క ఒక చిన్న భాగం మాత్రమే. ఈ భూమిపై ఎవరైతే దైవ ప్రవక్తలుగా*

పంపబడ్డారో, వారందరు కూడా దేవుని ప్రతినిధులే. ఏవిధంగానైతే ప్రపంచ దేశాలు తమతమ ప్రతినిధులను ఇతర దేశాలలో పంపుతారో. అయితే ఈ రెండిటిలో చాలా పెద్ద వ్యత్యాసమే ఉంది".

"ప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) వారు తన ఉధ్యమాన్ని పరిచయం చేయటానికి సుమారు 12 సం॥లు పట్టింది. అలాగే ప్రవక్త వారి ఉధ్యమం ఒక ఘట్టం నుండి రెండవ ఘట్టానికి అడుగు పెట్టటానికి సంసిద్ధంగా ఉన్నప్పుడు- రెండవ ఘట్టం అంటే, ప్రవక్తవారు తనకు అననుకూలమైన మక్కాను విడిచి, తన విజయానికి అనువైన ప్రదేశం మదీనాకు వలస పోవటం అని- ఇస్లామీ ఉధ్యమం ఒక రాజ్యంగా రూపొందటానికి సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా ఒక క్రొత్త మహోన్నత నియామకం, క్రొత్త మార్గదర్శకత్వం ఇవ్వటానికి సర్వోన్నతుడైన సర్వేశ్వరుడు ప్రవక్త ముహమ్మద్ వారికి తన సమ్ముఖానికి పిలిపించాడు. దైవం వద్దకు హాజరు అయ్యే ఈ ప్రక్రియనే మేరాజ్ (గగన యానం) అంటారు"

"ఏ పదునాలుగు సూత్రాలైతే ప్రవక్త ముహమ్మద్ వారికి మేరాజ్ యాత్రలో ఇవ్వబడ్డాయో అవి కేవలం సదాచార ప్రబోధనలకు మాత్రమే సంబంధించినవి కావు. వాస్తవానికి అవి ఇస్లాం ధర్మం యొక్క మ్యానిఫెస్టో లాంటివి. ఇంకా రాబోయే తరాల వారికి, అనేక సమాజాలకు ఒక కార్యాచరణ విధానం కూడా. ఈ దైవ నిర్దేశనాలు ప్రవక్తవారి ఉధ్యమ మొదటి ఘట్టమైన ప్రచార ఘట్టాన్ని దాటి, రెండవ ఘట్టమైన రాజ్యస్థాపనా ఘట్టంలో ప్రవేసించే సందర్భంలో ఇవ్వబడ్డాయి. ఆ రోజులు ఇంకా రాకమునుపే దైవ ప్రవక్త ఈ నాగరిక వ్యవస్థను ఏ సూత్రాలపై నడపాలో ముందుగానే సూచించబడినాయి. అందుకే ఈ పద్నాలుగు సూత్రాలను మేరాజ్ యాత్రలో ప్రవక్తవారికి ఇస్తూ, ఇస్లాం ధర్మాచరణకు పూనుకున్నవారికి ఐదు పూటలా నమాజ్ విధిచేసేసాడు.

*ఎందుకంటే ఎవరైతే ఈ దైవ కార్యక్రమాన్ని ఆచరణాత్మకంగా నిరూపించాలి అనుకున్నారో, వారు నైతికంగా క్రమశిక్షణను పొంది, దైవచింతన నుండి దూరం కాకూడదని"* -(మేరాజ్‌కి రాత్)

ఈ విధమైనటువంటి పేరాగ్రాఫ్‌లను గనుక మనం చెప్పుకుంటూపోతే, ఈ నిర్వచనాన్ని ప్రవేశపెట్టిన మహనీయుని (మౌలానా మౌదూదిగారి) సాహిత్యం ఎంతైతే ఉందో అంతపెద్ద పుస్తక భాండాగారమే ఈ సందర్భంగా తయారౌతూ పోతుంది. కాబట్టి ఇప్పటి వరకు మనం ఏఏ విషయాలను (మౌదూది గారి పదబంధాలను) పొందుపరిచామో అవి ఈ సమస్య (ఇస్లాంకు ఆపాదించ బడిన రాజకీయ నిర్వచన సమస్య) యొక్క స్వభావాన్ని తెలుసుకొనుటకు చాలా వరకు సరిపోతాయి. ఈ పదబంధాల ద్వారా ధర్మానికి సంబంధించిన ప్రతి అంశం కూడా ఏవిధంగా రాజకీయ స్వరూపం దాల్చిందో ప్రతివ్యక్తి కూడా గ్రహించగలడు. ఏవిధంగానైతే కార్ల్‌మార్క్స్ యొక్క నిర్వచనం ద్వారా సమస్త విషయాలు ఆర్థిక రంగును సంతరించుకున్నాయో, అదేవిధంగా మౌలానా మౌదూదిగారి నిర్వచనం వలన జీవితానికి మరియు ఈ విశ్వానికి సంబంధించిన సమస్త విషయాలు కూడా రాజకీయ రంగును పులుము కున్నాయి. జీవిత ధ్యేయం రాజకీయ స్వభావాన్ని ధరించింది. ధర్మం అనేది రాజకీయ చట్రంలో బిగించబడింది. ప్రవక్తల నియామకంలో రాజకీయ కారణాలు కనిపించసాగాయి. ముస్లిం సమాజం ఒక ఉన్నతమైన రాజకీయ పార్టీగా అవతరించింది. ఆరాధన కూడా రాజకీయ అనుబంధ విషయంగా మారిపోయింది. దైవభీతి (తఖ్వా) మరియు విధేయత (ఇహ్‌సాన్)లు కూడా రాజకీయ మూసలో ఇమిడిపోయాయి. సత్యసాక్ష్యం (షహాదతె హఖ్) కూడా రాజకీయ సాక్ష్యంగా రూపాంతరం చెందింది. మేరాజ్ కూడా ఒక రకమైన రాజకీయ పర్యటనగా మారిపోయింది. ఒకవిధంగా చెప్పాలంటే ధర్మంలో

ఉన్న సమస్త భాగాలు కూడా ఈ రాజకీయ నిర్వచనం లేకుండా అర్థం చేసుకోవటం సాధ్యం కాదు అనే విధంగా మారిపోయింది. దీనినే రాజకీయ కోణంలో బలంగా చెప్పటం అని అంటారు. కాదు, కాని ఇది ఒక నిర్వచనమే అయిపోయింది. దీని గురించి సమంజసమైన మరొక పదం నా వద్ద లేదు కాబట్టి నేను దీనికి ధర్మానికి ఆపాదించబడిన రాజకీయ నిర్వచనం అని అంటున్నాను.

## ఖుర్‌ఆన్ మరియు హదీసులతో వాదన

మౌలానా మౌదూదిగారు ఒకవేళ రాజకీయాన్ని ధర్మం యొక్క కేంద్ర భాగంగా చేసివేస్తే, దాని వలన కలిగే అభ్యంతరం ఏమిటని ఎవరైనా ప్రశ్నించవచ్చు. బహుశా ధర్మంలో రాజకీయానికి ఉన్న స్థానం ఇదేనేమో అని కూడా అడగవచ్చు. కాని విషయం ఏమిటంటే, దానికి గల ఆధారం ఏమిటి? అనేది. కేవలం వాదనపరమైన లేక సాహిత్యపరమైన రాతల ద్వారానైతే దానిని నిరూపించటానికి ఏమాత్రం సరిపోవు. కాని ఖచ్చితంగా వాటి ఆధారం ఖుర్‌ఆన్ మరియు హదీసులలో ఉండాలి. ఆ ఆధారం కూడా స్పష్టమైన పదబంధంలో ఉండాలి. ఏదైనా మరొక విధమైన ఆధారాలతో నిరూపించ -టానికి కృషిచేయటం అనేది కేవలం వాదనను నిర్వీర్యం చేయటమే అవుతుంది.

ఈ సందర్భంగా మౌలానా మౌదూది లేక ఆయన గారి శిష్య వర్గంలో ఉన్న ఇతర రచయితలు ఏ ఖుర్‌ఆన్ వాక్యాల మరియు హదీసుల ఆధారంగా వాదనలు చేసారో, వాటన్నింటికీ నేను నా రచన అయిన *తాబీర్‌కి గలతీ* అనే పుస్తకములో స్పష్టంగా పరిశోధనాత్మక విశ్లేషణ చేసి ఉన్నాను. వాటిలో ఏ విషయం కూడా మౌలానా మౌదూదిగారు ధర్మానికి ఇచ్చిన రాజకీయ నిర్వచనంతో సరితూగడం లేదు అనే విషయం నిరూపించబడింది.

ఇక్కడ రెండు ఉదాహరణలు ఇవ్వబడుతున్నాయి: ఒకటి ఖుర్‌ఆన్ వాక్యం నుండి, రెండవది ఒక హదీసు నుండి. మౌలానాగారి ధర్మ నిర్వచనం ఏ ఖుర్‌ఆన్ వాక్యాల ద్వారా నిరూపించబడుతుందో, వాటిలో ప్రముఖమైన వాక్యం ఈ విధంగా ఉంది. *"షరఅలకుం మినద్దీని మా వస్సా బిహి నూహౌవల్లజీన అవ్‌హైనా ఇలైక వమా వస్సైనా బిహి ఇబ్రాహీమ వ మూసా వ ఈసా అన్ అఖీముద్దీన వలా తతఫర్రఖూ ఫీహి"*

**"ఆయన నూహ్‌కు ఆజ్ఞాపించిన ధర్మాన్నే నీకు కూడా నిర్ణయించాడు.దానినే ఇప్పుడు నీ వైపునకు మేము వహీ ద్వారా పంపాము. దీనినే మేము ఇబ్రాహీంకు, మూసాకు, ఈసాకు బోధించాము. ఈ ధర్మాన్ని స్థాపించండి అని, దీనిని గురించి విభేదాలకు గురికాకండి అని తాకీదు చేస్తూ" -42:13**

ఈ వాక్యం ద్వారా వాదించబడుతున్న విషయం ఏమిటంటే, "ధర్మం" (అద్దీన్) అనే పదానికి అర్థం, ఇస్లామీ షరియత్ యొక్క ఏ సమస్త ఆజ్ఞలు, నిబంధనలు ఉన్నాయో అవి వ్యక్తిగతమైన, సామూహికమైన, జాతీయపరమైన, అంతర్జాతీయపరమైన వ్యవహారాలకు సంబంధించినవి అనీ అలాగే ఇఖామత్ అంటే అర్థం, వాటిని స్థాపించటం మరియు ఆజ్ఞాపించటం అని. ఇప్పుడు ఈ విధమైన ఒక ధర్మం (మౌలానా మౌదూదిగారి పదాలలో ఒక రాజ్యం) అధికారం లేకుండా మాత్రం స్థాపించటం సాధ్యం కాదు. కాబట్టి "ధర్మాన్ని స్థాపించండి" అనే ఆజ్ఞ యొక్క రెండవ అర్థం దైవధర్మాన్ని (హుకూమతె ఇలాహియ, ఇఖామతె దీన్) స్థాపించండి అని మాత్రమే వస్తుంది.

కాని ఈ వాక్యాన్ని మౌలానా మౌదూదిగారు ఏవిధంగా (తఫ్‌సీర్ చేసారో) వ్యాఖ్యానించారో, ఆ విధంగా ఇప్పటి వరకు ఏ ప్రముఖ వ్యాఖ్యాత (ముఫస్సిర్) కూడా వ్యాఖ్యానించలేదు. నాకు తెలిసి ఇంత వరకు సమస్త

వ్యాఖ్యాన పండితులు (ముఫస్సిరీన్) కూడా ఈ వాక్యంలో ఉన్న “ధర్మం” అనే పదానికి ధర్మంలో ఏ ప్రధాన విషయాల సంపుటి/ పునాది విషయాలు (బేసిక్స్) ఉన్నాయో వాటినే ధర్మం అన్నారే తప్ప, ప్రతి చిన్న-పెద్ద, ప్రధాన-సామాన్య విషయాలు కూడా ధర్మం అనే అర్థంలో తీసుకోలేదు. అలాగే ఇఖామతే దీన్ (ధర్మ సంస్థాపన) అంటే అర్థం, మొత్తం షరియత్ విధానాన్ని ప్రజలపై స్థాపించాలి” అని కూడా వారు ఎప్పుడూ చెప్పలేదు. ధర్మ సంస్థాపన అంటే, ధర్మం యొక్క ప్రధానమైన భాగాన్ని సంపూర్ణంగా ఆచరణలో పెట్టాలి. ఇది ప్రతి వ్యక్తికీ, ప్రతి సందర్భంలో కూడా తప్పకుండా పాటించవలసిన విషయం. ఈ విధంగా సంపూర్ణంగా అచరించినప్పుడే అతడు దైవం దృష్టిలో ముస్లిం కాగలడు. -(తఫ్సీర్ మదారిఖ్ అల్ తన్‌జీల్)

మన చర్చనియాంశంలో ఉన్న “నిర్వచనం”, దాని యొక్క పరిధిలో అనువదింపబడిన “ధర్మాన్ని స్థాపించండి” అనే అనువాదం స్వతహాగా తప్పుడు అనువాదం కాదుగాని, ఒక విధమైన తప్పుడు అభిప్రాయాన్ని ఉత్పన్నం చేసే అవకాశం అయితే ఉంది. ఏ బుర్రలైతే మనం చర్చించుకుంటున్న (మౌదూది గారి) నిర్వచనంతో నిండిపోయి ఉన్నాయో, ఆ బుర్రల ముందు “ధర్మాన్ని స్థాపించండి” అనే పదం వచ్చినప్పుడు, వారి మైన్డ్ సెట్ ప్రకారం “చేయండి” అనే దానిని “ప్రాబల్యం వహింపజేయాలి, స్థాపించాలి” అని భావిస్తారు. మరొకవిధంగా చెప్పాలంటే, దైవ ప్రభుత్వాన్ని (హుకూమతె ఇలాహియాను) స్థాపించండి అని అర్థం. వాస్తవానికి ఇఖామతే దీన్ అనే పదబంధం యొక్క అర్థం అదికాదు. అసలైన సారాంశం ప్రకారం దాని అర్థం, స్థిరంగా ఉండాలి లేక స్థిరంగా ఉంచాలి అనే అర్థాలైతే చాలా వరకు సమంజసమైన అర్థాలు అయిఉన్నాయి. కాబట్టే చాలా మంది ఉర్దూ అనువాదకులు సాధారణంగా దాని అర్థాన్ని ‘ధర్మాన్ని స్థాపించండి’ అని కాకుండా ధర్మంపై స్థిరంగా ఉండండి

అని మాత్రమే చేసారు మేము చేసినట్లు. అందుకే ప్రముఖ పండితుల అనువాదాలను ఈ క్రింది పొందుపరచటం జరిగింది.

1.షా అబ్దుల్ ఖాదిర్:- ఖాయం రఖో దీన్ = ధర్మంపై స్థిరంగా ఉండండి మరియు విబేధం సృష్టించకండి.
2.షా రఫీఖుద్దీన్:- ఖాయం రఖో దీన్‌కు = ధర్మంపై స్థిరంగా ఉండండి మరియు విబేధాలలో పడకండి.

3.అబ్దుల్ హఖ్ హఖ్ఖాని:- ఇదే ధర్మంపై స్థిరంగా ఉండాలి మరియు ఇందులో విబేధించకండి.

4.అష్రఫ్ అలి థానవి:- ఇదే ధర్మాన్ని స్థిరంగా ఉంచాలి మరియు ఇందులో విబేధాలు చేయకండి.

5.డి.పి.టి.నజీర్ అహ్మద్:- ఇదే ధర్మాన్ని స్థిరంగా ఉంచాలి మరియు ఇందులో విబేధాలు చేయకండి.

6.షేఖుల్ హింద్ మెహ్మూదుల్ హసన్:- ఇదే ధర్మాన్ని స్థిరంగా ఉంచాలి మరియు ఇందులో విబేధాలు చేయకండి.

ఈ పై అభిప్రాయాల పునాది, పైవాక్యం యొక్క పదాలపై ఆధారపడి ఉంది. ఎందుకంటే మొత్తం వాక్యాన్ని ముందుంచుకొని చూస్తే, మనకు తెలిసే విషయం ఏమిటంటే, ఏ ధర్మాన్నైతే హజరత్ నూహ్ నుండి చివరి ప్రవక్త ముహమ్మద్ వరకు గల సమస్త ప్రవక్తలకు ఇవ్వటం జరిగిందో, అదే ధర్మాన్ని

స్థాపించమని ఆజ్ఞాపించబడుతుంది. అయితే వివిధ ప్రవక్తలకు ఇవ్వబడిన ఉపదేశాలు అన్ని విధాలుగా కూడా సమానమైనవి మాత్రం కావు. విశ్వాసాలు మరియు ప్రాథమిక/పునాది స్థాయి సూత్రాల వరకు అయితే వారందరి ధర్మం ఖచ్చితంగా ఒక్కటే. కాని వివరణాత్మకమైన ధర్మశాస్త్రం (షరియత్) మరియు ఆచరణాత్మక ఆజ్ఞల విషయంలోనైతే చాలా వరకు విబేధమే ఉంది. కాబట్టి ధర్మాన్ని స్థాపించండి అనే ఆజ్ఞ యొక్క పదాలను బట్టి ధర్మం అంటే ఆ భాగం మాత్రమే, ఏదైతే సమస్త ప్రవక్తలకు అన్ని విషయాలలో కూడా ఖచ్చితంగా సరిసమానంగా ఇవ్వబడిందో.

తఫ్సీర్ వేత్త ఇమాం రాజిగారు ఈ విధంగా రాస్తున్నారు..."దీని మీదనే సమస్త ప్రవక్తల యొక్క విక్షేపం (ఫోకస్) ఉంది. దీని ద్వారా అర్ధమయ్యే విషయం ఏమిటంటే, ఈ ఆజ్ఞ యొక్క అర్ధం - దేనినైతే సమస్త ప్రవక్తలు ఏకాభిప్రాయం కలిగి ఉన్నారో, ఆ విషయం యొక్క భాగంపై ఆచరణాత్మకంగా స్థిరంగా ఉండాలి". -(తఫ్సీర్ ఖబీర్ సంపుటి 8, పేజి 382)

కాబట్టి ఇమాం రాజిగారు ఆ వ్యాక్యం యొక్క వ్యాఖ్యానాన్ని ఈ క్రింది విధంగా రాస్తున్నారు.

ఇక్కడ "అద్ దీన్" అంటే ఆజ్ఞల మరియు ఆచరణలకు అతీతమైన విషయం అని అర్ధం. ఎందుకంటే ఈ విషయం ఖుర్ఆన్ యొక్క వివరణ ప్రకారం వివిధ ప్రవక్తల మధ్య వివిధ రకాలుగా ఉండింది. కాబట్టి ఇక్కడ అద్ దీన్ అంటే అర్ధం, ఆయా విషయాలు ఏవైతే వివిధ షరియత్‌లలో ఉన్న విబేధాలతో ఏమాత్రం సంబంధంలేవో. అవి ఏమిటంటే, దైవంపై విశ్వాసం, అతని దూతలపై, అతని గ్రంథాలపై, అతని ప్రవక్తలపై మరియు ప్రళయ దినంపై

విశ్వాసం. ఈ విశ్వాసం ద్వారా మరికొన్ని విషయాలు ఉత్పన్నం అవుతాయి. అవి ఏమిటంటే, ప్రాపంచిక జీవితంపై విరక్తి, పరలోక జీవితం పట్ల ఆశక్తి, సత్ప్రవర్తనపై అభిలాష అలాగే చెడు ప్రవర్తనపై ఏహ్య భావం ఏర్పడతాయి.

-(తఫ్సీర్ ఖబీర్ - సంపుటి 8, పేజి 382)

మౌలానా అష్రఫ్అలి థానవీ రాస్తూ... ''ఇక్కడ ధర్మం అంటే అర్థం సైద్ధాంతికమైనదని. అలాగే అన్ని షరియత్‌లలో కూడా సమానంగా ఉండేది అని. ఉదాహరణకు:- దేవుని ఏకత్వం, ప్రవక్తల నియామకం, ప్రళయదినం మొ॥. స్థాపించటం అంటే దానిలో మార్పుచేర్పులు చేయకూడదు అని, అలాగే దానిని రద్దు చేయకూడదు అని అర్థం. -(బయానుల్ ఖుర్ఆన్, సూరె షురా)

ఇదే అభిప్రాయాన్ని చాలా వరకు అనేక మంది వ్యాఖ్యానకర్తలు చెప్పారు. కొందరు కేవలం విశ్వాసాల సంపుటినే ప్రస్తావించారు. ఏదైతే ప్రాథమికమైనదో. మరికొందరైతే వాటితోపాటు అనివార్య ఆచరణను కూడా ప్రస్తావించారు. ఏవైతే ఆ విశ్వాసాల పర్యవసానంగా ఒక మనిషి జీవితంలో ఉద్భవిస్తాయో. ఇక్కడ నేను కొన్ని పేరాగ్రాఫ్‌లను నకలు చేస్తున్నాను.

తఫ్సీర్ వేత్త అబ్వా అల్ ఆలియా: ''ఈ వాక్యంలో ధర్మ సంస్థాపన అంటే దేవుని గురించి ఇఖ్లాస్ చిత్తశుద్ధి మరియు అతని ఆరాధన అని అర్థం''.

తఫ్సీర్ వేత్త ముజాహిద్: ''దేవుడు ప్రతీ ప్రవక్తకి ఇచ్చిన ఆదేశం ఏమిటంటే, వారు నమాజ్ స్థాపించి, జకాత్ ఇవ్వాలి, దేవుణ్ణి ఒప్పుకోవాలి, అతని విధేయతను పాటించాలి. దాని పేరే ధర్మసంస్థాపన అంటే''. -(రూహుల్ మాని)

తఫ్సీర్ వేత్త అబూహయాన్: "ఇది (ధర్మ సంస్థాపన అంటే) సమగ్ర విశ్వాసాల యొక్క పేరు. అవి ఏమిటంటే దేవుని ఏకత్వం, దేవుని విధేయత, ప్రవక్తలపై విశ్వాసం, తీర్పుదినంపై విశ్వాసం, అలాగే కర్మఫలంపై విశ్వాసానికి సంబంధించినది". -(అల్ బహరుల్ అల్ ముహీత్)

తఫ్సీర్ వేత్త ఖాజన్: "ఇది (ధర్మ సంస్థాపన అంటే) సమగ్ర విశ్వాసాల యొక్క పేరు. అవి ఏమిటంటే దేవుని ఏకత్వం, దేవుని విధేయత, ప్రవక్తలపై విశ్వాసం, తీర్పుదినంపై విశ్వాసం, అలాగే కర్మఫలంపై విశ్వాసానికి సంబంధించినది. ఇంకా విధి-నిషేధాలలో దైవ విధేయతను పాటించాలి. ఇంకా దైవ విధేయుడు కావటానికి ఏ ఆచరణ అవసరమో ఆ ఆచరణ అంతా చేయాలి. ధర్మం అంటే వివిధ జాతుల పరిస్థితులకు అనుగుణంగా ఇవ్వబడిన వివిధ షరియత్‌లు మాత్రం కాదు. ఎందుకంటే ఖుర్ఆన్ వ్యాఖ్యానం ప్రకారం షరియత్‌లు అనేక విధాలుగా ఉంటాయి". -(లిబాత్ అత్ తావీర్)

తఫ్సీర్ వేత్త ఆలూసీ బాగ్దాది:- "ఇస్లాం ధర్మం అంటే దేవుని ఏకత్వం, దైవవిధేయత, గ్రంధాలపై, ప్రవక్తలపై, తీర్పుదినంపై విశ్వాసం ఉంచాలి. ఒక విశ్వాసి కావటానికి కావలసిన షరతులు పాటించాలి. ఇంకా ధర్మసంస్థాపన అంటే దాని ప్రతి భాగాన్ని ఖచ్చితంగా పాటించాలి. మరియు ధర్మ పరిరక్షణ మరియు దాని కొనసాగింపు చేయాలి". -(రూహుల్ మాని)

తఫ్సీర్ వేత్త ఖమీ నీసా పూరి:- "(ధర్మ సంస్థాపన అంటే) దేవుని ఏకత్వం, ప్రవక్తలను నమ్మటం, తీర్పుదినాన్ని నమ్మటం, అలాగే ఇతర ప్రబోధనలను కూడా పాటించటం. ఆయా ప్రవక్తల ఆయా షరియత్‌లు వేరైనప్పటికి".

-(గరాయిద్ అల్ ఖుర్ఆన్)

తఫ్సీర్ వేత్త ఖుర్‌తబీ:- "(ధర్మ సంస్థాపన అంటే) అర్థం దేవుని ఏకత్వం మరియు అతని విధేయత అతని ప్రవక్తలపై, గ్రంథాలపై, అలాగే తీర్పుదినంపై విశ్వాసం ఉంచాలి. ఇంకా ఒకవ్యక్తి ముస్లిం అవటానికి కావలసిన అన్ని విషయాలపై స్థిరంగా ఉండాలి. ఇక్కడ షరియత్‌లు అని అర్ధంకాదు. ఇవి వివిధ జాతులకు వారివారి అవసరాలకు అనుగుణంగా ఇవ్వబడుతూ ఉండేది. అందుకే అవి వివిధ రకాలుగా ఉండెడివి". -(అల్ జామిలి అహ్‌ఖామిల్ అల్ ఖుర్‌ఆన్)

తఫ్సీర్ వేత్త ఇబ్నె కసీర్:- "(ధర్మ సంస్థాపన అంటే) కేవలం ఏకేశ్వరోపాసన మాత్రమే చేయాలి అని. ప్రవక్తల సందేశం ఏదైతే ఉందో, దానిని తూచా తప్పకుండా పాటించాలి. ఒకవేళ షరియత్‌లు అనేకం ఉన్నప్పటికీ".

తఫ్సీర్ వేత్త హాఫిజుద్దీన్ నస్‌ఫీ:- "అంటే మీ కొరకు ధర్మం విషయంలో నూహ్ ధర్మం, ముహమ్మద్ ధర్మం వీరిరువురి మధ్యలో వచ్చిన ప్రవక్తల యొక్క ధర్మాన్ని చట్టబద్దం చేసాడు. దీని తరువాత ఈ చట్టబద్ధమైన విషయాన్ని ప్రవక్తలందరూ చాలా చక్కగా అవలంభించారు. అన్ అఖీముద్దీన్ ఇక్కడ ధర్మం అంటే అర్థం - దేవుని ఏకత్వం, దైవవిధేయత, ప్రవక్తలపై, గ్రంథాలపై, తీర్పుదినంపై విశ్వాసం, అలాగే ఒక ముస్లిం అవ్వటానికి చేయవలసిన పనులన్నీ చేయటం. ఈ ఆజ్ఞలలో ప్రవక్తల యొక్క షరియత్‌లు అని కాదు అర్థం. ఎందుకంటే, షరియత్ అనేది వివిధ ప్రవక్తలకు వివిధ రకాలుగా ఉండేది. ఇతర విశ్లేషణల ప్రకారం అయితే 'అన్ అఖీముద్దీన్' అంటే ధర్మంలో ప్రాథమికమైన సమస్త విషయాలను కూడా సంపూర్ణంగా అంగీకరించటం అని అర్థం". -(మదారిఖ్ అత్‌తిన్‌జీల్)

ఈ విధమైనటువంటి నిర్వచనాల (సారంశాల) ద్వారా బహిర్గతమైన విషయం

ఏమిటంటే, ఈ వాక్యం (అన్ అఖీముద్దీన్) యొక్క నిర్ధిష్ట పద ఆధారంగా వ్యాఖ్యానకర్తలు ధర్మం యొక్క ప్రాథమిక బోధనలను సంపూర్ణంగా అనుసరించటమే దాని అర్థం అని అన్నారు. ఈ సందర్భంగా ధర్మం యొక్క సమస్త వ్యక్తిగత, సామూహిక ఆజ్ఞలను జీవితపు అన్ని రంగాలలో స్థాపించటం అనే అర్థంలో తీసుకోవటం ఏవిధంగా సమంజసమైంది? మరొక విధంగా చెప్పాలంటే, దైవరాజ్యం అమలులో తేవాలిఅనేది ఎంతవరకు సమంజసం? పైన పేర్కొన్న ధర్మసంస్థాపన అనే వాక్యం యొక్క వ్యాఖ్యానంలో ఏ విషయమైతే చెప్పబడిందో, దాని అర్థమైతే ఇది కాదు -"అసలైన ధర్మం తప్ప షరియత్ యొక్క సామూహిక, మరియు అధునిక చట్టాలు మా వద్ద "సంస్థాపన" అనే అంశమే కాదు"అనేది. నేను కేవలం నిరూపించ దలచుకున్న విషయం ఏమిటంటే, ఏవిధంగానైతే వీరి (మౌలానా మౌదూది గారి) ధర్మ "సంస్థాపన" అనే నిర్వచనం మనపై విధించబడుతుందో ఆ విధంగా, ఈ సంపూర్ణ పదాల ద్వారా మనపై విధించబడటంలేదు. కారణం ఏమిటంటే, ఖురాన్‌లో ఎక్కడకూడా సామూహిక ఆజ్ఞల స్థాపనకు సంబంధించిన ఆజ్ఞ లేదుకాబట్టి. ఈ నిర్వచనానికి సంబంధించిన రుజువులు మనకు కనబడవు. ఉదాహరణకు:- ("దావూద్! మేము నిన్ను భూమిపై ప్రతినిధిగా నియమించాము. కనుక నీవు ప్రజల మధ్య న్యాయంతో పరిపాలన చెయ్యి..."-38:26). దీనికిబదులు, అవి ఎల్లప్పుడూ కూడా అసలు సమస్యకు ఏమాత్రం సంబంధం లేని వాక్యాలతోనే ముందుకు వెళ్తాయి. ఎలాగైతే ఎవరైనా ఒకవ్యక్తి భూమి యొక్క వ్యక్తిగత యాజమాన్యపు విషయంలో వ్యతిరేకి అయి, ఖురాన్ నుండి సామాజిక యాజమాన్యపు ధృక్పధాన్ని నిరూపించాలి అనుకుంటున్నాడో. అతనికి ఖురాన్ యొక్క ఆ వాక్యంలో తన ప్రతివాది కనబడడు ఎక్కడైతే ఆర్థిక చట్టాల ప్రస్తావన వచ్చిందో. దానికి బదులు అతడు దేవుని భూమి అనే పదబంధంతో వాదనను చేస్తాడు.

ఎందుకంటే ఈ రెండు పదాల యొక్క ఒంటరి అనువాదం తీసుకొని, చాలా గొప్పగా అందులో తన ధృక్పథాన్ని చొప్పించవచ్చు. వాస్తవానికి ఈ పదబంధం పొలం మరియు కార్ఖానా యొక్క యాజమాన్యపు సమస్యతో ఏమాత్రం సంబంధంలేదు - ఖురాన్‌కు వ్యతిరేకమైన అన్ని రకాల ధృక్పథాల యొక్క (అందమైన) మూలం ఎల్లప్పుడూ అసందర్భ వాక్యాలతోనే ఉంటాయి.

ఇప్పుడు హదీసు నుండి వాదించే విషయాన్నే తీసుకోండి. జమాతే ఇస్లామీ యొక్క ఆర్గాన్ (పత్రిక)లో ఒక వ్యాసం ప్రచురింపబడింది. దానిలో చెప్పబడిన విషయం ఏమిటంటే, ''జమాతె ఇస్లామీ తన గురించి ఏదైతే లక్ష్యంగా ఎంచుకుందో, దానిలో ఏ వ్యక్తి యొక్క ఇష్టాఇష్టాలతో దానికి పనిలేదు. ఎందుకంటే దేవుడు సమస్త ప్రవక్తలకు, చివరిగా ప్రవక్త ముహమ్మద్ వారికి ఇదే లక్ష్యంతో, ఇదే మిషన్‌తో, ఇదే కారణం కొరకు పంపిస్తూవచ్చాడు. అలాగే ప్రళయం వరకు కూడా ఇదే ప్రకటనను ప్రవక్త ముహమ్మద్‌వారి అనుచర సంఘం కూడా తన జీవిత ధ్యేయంగా చేసుకోవాలి.

ఈ విధంగా జమాతే ఇస్లామి యొక్క లక్ష్య సంబంధం స్వతహాగా ముహమ్మద్ పునరుజ్జీవనం అనే కారణంతో పెరిగిపోతుంది.'' ఈ లక్ష్యం ఏమిటో వ్యాసకర్త యొక్క పదాలలోనే చూద్దాం.

*''ఈ ప్రపంచంలో అల్లాహ్ శాసించిన రాజ్యం ఏర్పరచాలి''*

*''అల్లాహ్ పంపిన ధర్మాన్ని, ధర్మ శాస్త్రాన్ని (షరియత్‌ను) అమలు పరచాలి మరియు ప్రపంచ ప్రక్షాళన చేయాలి''*

*"సత్య ధర్మాన్ని స్థాపించాలి మరియు దానిని సమస్త అసత్య ధర్మాలపై ప్రాబల్యం వహించేలా చేయాలి"*

వ్యాస రచయిత దృష్టిలో ఇదే "ముహమ్మద్(స) యొక్క ఆవిర్భావ లక్ష్యం అయివుంది. ఏదైతే దైవగ్రంధంలో, ప్రవక్త ప్రవచనాల్లో అలాగే ఇస్లామియ చరిత్రలో మనకు దొరుకుతుందో" అనేకమైన ఈ రుజువులలో నుండి ఆయనగారు, ఈ వ్యాసంలో కేవలం ఒక హదీసును ప్రస్తావించారు. దాని ద్వారా ఆయన తన వాదనకు బలం చేకూర్చారు. అలాగే దీనికి సంబంధించి వేరే వాక్యాల యొక్క గొప్ప వివరణ కూడా ఉంది.

ఇది ఇమాం బుఖారి యొక్క రివాయత్ అయిఉంది. దానినే ఇతర హదీసు వేత్తలు కూడా నకలు చేసారు. అతా ఇబ్నెయసార్ గారు ఇలా చెబుతున్నారు. "నేను అబ్దుల్లాహ్ ఇబ్నె అమర్ బిన్ అల్ఆస్ గారితో కలిసాను మరియు ఆయన గారితో ఇలా అడిగాను. నాకు ప్రవక్త ముహమ్మద్‌వారి గుణగణాల గురించి బైబిల్‌లో ఏమి చెప్పబడిందో కాస్త చెప్పండి అని. దానికి జవాబుగా ఆయనగారు -బైబిల్లో ఉన్న ప్రవక్త ముహమ్మద్‌వారి కొన్ని గుణగణాలను వివరించారు. దానిలో ఒకటి ఈ విధంగా ఉంది.

"ఎప్పటి వరకైతే ప్రవక్త ముహమ్మద్‌వారు తన వంకర మనస్తత్వంగల అనుచర సంఘాన్ని సన్మార్గంపై తీసుకొనిరాగా, వారు లాఇలాహ ఇల్లల్లాహ్ -దేవుడు ఒక్కడే అనే పదవచనం పఠించరో, అప్పటి వరకు కూడా ఆయనగారి ప్రాణాన్ని దేవుడు తీసుకోడు". ఈ విధంగా ఆయన గ్రుడ్డివారి కనులు తెరుస్తాడు, చెవిటివారి చెవులు వింటాయి, మూసుకొనిపోయిన హృదయాలు తెరుస్తాడు.

ఈ హదీసు యొక్క వ్యాఖ్యానం చేస్తూ, చివరికి తేల్చిన విషయం ఏమిటంటే,

*ప్రవక్త ముహమ్మద్‌వారి నియామకపు కారణం కేవలం ధర్మసంస్థాపన మాత్రమే అని.* ప్రవక్తవారి నియామకానికి కొన్ని వందల సం॥ల క్రితమే ఒక భవిష్యవాణి చెప్పబడింది. అది ఏమిటంటే, ఎప్పటి వరకైతే ధర్మం సంస్థాపించబడదో అప్పటి వరకు కూడా ప్రవక్త ముహమ్మద్ పరమపదించరు అని. అలాగే ఈ వ్యాసం చివరన ఈ ప్రకటన కూడా ఉంది. *"ఈ పై వివరణ ద్వారా మా నమ్మకం మరింతగా బలపడిన తరువాత విషయం ఏమిటంటే, ఏ లక్ష్యమైతే జమాతే ఇస్లామి కలిగిఉందో, అది ఏమాత్రం కూడా తప్పుకాదు. అంతేకాదు ఇదే లక్ష్యం మొత్తం ముస్లిం సమాజం యొక్క లక్ష్యం కూడా అయివుంది. అయితే వారు ఈ విషయంలో అజాగ్రత్తగా ఉన్నారు.*-(జిందగి అనే పత్రిక 1962) వ్యాసకర్త మహాశయులు మిల్లతె యువజా యొక్క అనువాదాన్ని కజ్‌దీన్ (ధర్మంలో తుంటరి వైఖరి)గా చేసారు. కాని తరువాత పదబంధం చూపేది ఏమిటంటే ఇక్కడ "అనుచర సంఘం" అంటే అర్థం "సమూహం" అని. ఎందుకంటే, ఏదైనా మాట చెప్పేవారు వ్యక్తులేగాని, వారి ధర్మం మాత్రం కాదు. వాస్తవానికి ఇక్కడ (ఇఖామతె దీన్ అనే ఈ వాక్యంలో) దేవుని ప్రణాళిక ఏమిటంటే, చివరి ప్రవక్త ముహమ్మద్(స) వారు తన ప్రారంభపు సంబోది-తులతో యుద్ధం చేసి, వారిని తమ విశ్వాసం మార్చుకునేలా బలవంతం చెయ్యమని ఆజ్ఞాపించబడింది. దాని ద్వారా చాలా మంది అధర్మపరులకు సత్యమార్గం లభిస్తుంది. ఇక్కడ నేను హదీసు వేత్తలైన మరియు ఇబ్నెహజర్ యొక్క పదాలను నకలు చేస్తున్నాను. ఎందుకంటే దానిద్వారా ఈ వ్యాఖ్యానం మరింత స్పష్టం కావటానికి.

**యుఖీము బిహి** (స్థాపించబడునది) అంటే అర్థం దేవుడు తన ప్రవక్త ద్వారా దైవేతరారాధనను అంతమొందించి, ఏకేశ్వరోపాసనను రుజువు పరచటం అని. మిల్లతే యువజా (తుంటరి మనస్తత్వం) అంటే అర్థం మిల్లతే అరబ్

(అరబ్ జనసమూహం)అని. అరబ్బులను "కజ్" (తుంటరి వారు)అని ఎందుకు అంటారంటే, వారు తమ పితామహుడైన హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం యొక్క ధర్మాన్ని మార్చివేసారు. ఇంకా వారిలో విగ్రహారాధన దూరిపోయింది. అలాంటప్పుడు ఈ అరబ్బులలో చేయవలసిన పని ఏమిటంటే, వారిని తిరస్కారం (కుఫ్ర్) నుండి బయటకు తీసి, విశ్వాసం (ఈమాన్) వైపునకు తీసుకుని రావాలి. -(ఉందతుల్ ఖారి 5వ భాగం, 480వ పేజి)

మిల్లతే యువజా (తుంటరి మనస్తత్వ బృందం) అంటే, మిల్లతే అరబ్ అని అర్థం. (మిల్లత్ అంటే అరబ్బు బృందం అని) వారిని "కజ్" (తుంటరి మనస్తత్వం) అని ఎందుకన్నారంటే, వారిలో విగ్రహారాధన వచ్చేసింది. ఇంకా వారి సంస్థాపన (ఇఖామత్) అంటే అర్థం, వారిని సత్య తిరస్కారం (కుఫ్ర్) నుండి బయటకు తీసి, విశ్వాసం (ఈమాన్) వైపునకు తీసుకొని రావటం అని అర్థం. -(ఫతాహుల్ బారి 4వ భాగం, 287వ పేజి)

ఈ వ్యాఖ్యానం ద్వారా తెలుస్తున్న విషయం ఏమిటంటే, ఈ హదీసులో పైన పేర్కొన్న (మౌదూదిగారి) వాదన సరైనది కాదు అని.

1.ముందుగా ఈ హదీసులో ఏ ఆచరణకు సంబంధించి చెప్పబడిందో, అది "లాఇలాహ ఇల్లల్లాహ్" అని పలికించటం. కాని అతనికి తెలియనిది ఏమిటంటే, దేని ఆధారంగా 'ప్రపంచ ప్రక్షాళన' మరియు 'షరియత్ పరిపాలన స్థాపించాలి' అనే అర్థంలో తీసుకోబడిందో అనేది.

2.రెండవది ఏమిటంటే, హదీసు యొక్క పదాల ఆధారంగా చెప్పబడిన విషయం (ఈ ధర్మ సంస్థాపన అనేది) అనుచర సంఘం యొక్క బాధ్యత కాదుగాని, దేవుడు నిర్వర్తించవలసిన ఒక కార్యం. దానిని తన ప్రవక్త ద్వారా నిర్వర్తిస్తాడు అనేది. -(ఇర్షాదుల్ బారి, సంపుటి4, పేజి 58)

3.ఇంకా చెప్పబడిన విషయం ఏమిటంటే, "ఎప్పటివరకైతే చివరి ప్రవక్త తన సంబోధితుల ద్వారా కలిమ లాఇలాహ ఇల్లల్లాహ్ చదివించడో, అప్పటి వరకు కూడా దేవుడు తన ప్రవక్త యొక్క ప్రాణాన్ని తీయడు" అని. దీని ద్వారా స్పష్టంగా తెలుస్తున్న విషయం ఏమిటంటే, ఎప్పటివరకైతే ప్రజలు కలిమా తౌహీద్‌ను తమ నోటితో చదవరో అప్పటి వరకు కూడా ఒక విశ్వాసి బ్రతికే ఉండాలి అనేది. ఇప్పుడు ఒకవేళ ఈ వాక్యాన్ని అనుసరించి ఒక విశ్వాసి దైవప్రవక్త యొక్క బాధ్యతా వారసత్వాన్ని గనుక తీసుకుంటే, అప్పుడు ప్రతి విశ్వాసి కూడా ప్రమాణం చేయవలసిన విషయం ఏమిటంటే, ఎప్పటి వరకైతే మన సంబోధితులు ముస్లింలుగా మారరో, అప్పటి వరకు కూడా మనం మరణించకూడదు" అని. ఏ! ఈ వ్యాసకర్త ఈవిధంగా ప్రమాణం చేయటానికి సిధంగా ఉన్నారా?

దేవుడు క్షమించునుగాక! "ప్రపంచ ప్రక్షాళన మరియు షరియత్ పరిపాలన అనేది ఏమాత్రం ఇస్లాంకు సంబంధంలేదు" అని మాత్రం మేము చెప్పటం లేదు. అసలు విషయం ఏమిటంటే, ఇస్లాంలో వ్యక్తిగత ఆజ్ఞలు, అలాగే సామూహిక ఆజ్ఞలు వేటికవే వేరువేరుగా ఉన్నాయి. అయితే మౌలానా మౌదూదిగారు ఇస్లాంకు ఆపాదించిన రాజకీయ నిర్వచనం ఈ రెండింటిని సమాన స్థాయిని ప్రసాదించటమే తప్పు. దీనికి ఖురాన్, హదీసులలో ఎటువంటి ఆధారంలేదు.

వ్యక్తిగత డిమాండులు ప్రతివ్యక్తికీ ఎట్టిపరిస్థితులలోనూ అవసరమే. ఏ ఆజ్ఞల సమ్మతి అయితే ఒకవ్యక్తి యొక్క ఇష్టంపై ఆధారపడి ఉంటాయో, అప్పుడు అవి అతనిపై విధి అయిపోతాయి ఎప్పుడైతే అతడు వాటిని అమలుచేసే స్థితికి చేరుకుంటాడో. కాని సామూహిక ఆజ్ఞల విషయమైతే దీనికి భిన్నమైనవి.

ఎప్పుడైతే మొత్తం సమాజం ఈ సామూహిక ఆజ్ఞలను పాటించటానికి సిద్ధమౌతుందో, అప్పుడే ఈ ఆజ్ఞలు అమలు అవుతాయి. ఎప్పుడైతే విశ్వాసులు వారి మధ్యన రాజకీయ సంస్థలను స్థాపించుకుని, సామాజిక చట్టాలను బలవంతంగా స్థాపించేస్థాయికి చేరుకుంటారో, అప్పుడు మాత్రమే ఇటువంటి ఆజ్ఞలు వారికి ఇవ్వబడతాయి. షరియత్ యొక్క సామూహిక ఆజ్ఞలు అధికారపు ముస్లిం సమాజానికే తప్ప, వివిధరకాలైన (ముస్లిమేతర రాజ్యాలలో ఉంటున్న)ముస్లింలకుగాని వ్యక్తిగత (ఒక్కొక్క) ముస్లింకుగాని మాత్రం కావు.

బనీఇస్రాయీల్ యొక్క చరిత్రలో మనం చూడగలిగే విషయం ఏమిటంటే, ఎప్పటివరకైతే వారు ఈజిప్టులో ఉన్నారో అప్పుడు వారికి తౌరాత్ యొక్క చట్టపరమైన ఆజ్ఞలు ఇవ్వబడలేదు. కాని ఎప్పుడైతే వారు ఈజిప్టు నుండి విముక్తి పొంది, స్వతంత్ర సమాజంగా ఏర్పడ్డారో, అప్పుడు వారికి అల్లాహ్ తరుపునుండి చట్టాలు పంపబడ్డాయి. సరిగ్గా ఇదే పద్దతి అరబ్బులో కూడా అవలంభించబడింది. మక్కాలో షరియత్‌కు సంబంధించిన ఆజ్ఞలలో వ్యక్తిగతమైన ఆజ్ఞలు ప్రతివ్యక్తికీ ఇవ్వబడ్డాయి. ఈ ఆజ్ఞలను ప్రతివ్యక్తీ వ్యక్తిగతంగా స్థాపించవలసిందే. అలాగే షరియత్ యొక్క మిగిలిన భాగం సందర్భానుసారంగా అవసరాన్నిబట్టి ఇవ్వబడుతూ ఉండేది. ఈ ఆజ్ఞలు ఎప్పుడైతే విశ్వాసులకు ఈ భూమిపై అధికారం ప్రాప్తించిందో అప్పుడు మాత్రమే ఇవ్వబడ్డాయి.

దైవ ఆజ్ఞలు అవతరించే ఈ క్రమం ఏదైతే ఉందో, దాని ఆధారంగా మనకు తెలుస్తున్న విషయం ఏమిటంటే, సాధారణ పరిస్థితులలో విశ్వాసులపై ధర్మం యొక్క కేవలం ఆ భాగం మాత్రమే చట్టబద్ధమైనది మరియు ఆశించదగిందై ఉంటుంది, ఎంతైతే అధికార కాలానికి ముందుగా అవతరిస్తుందో. ఇది

మినహా ఇతర ఆజ్ఞల సమ్మతి వారు అధికారాన్ని అలాగే ప్రభుత్వాన్ని పొందే అవకాశాలు లభించినప్పుడు విధించబడతాయి. ఎందుకంటే, ఈ విధమైన ఆజ్ఞలు అమలుకు అప్పుడు అవసరం కనుక. షరియత్ ఆజ్ఞల యొక్క ఆచరణా పరిధి విస్తరించటంతోపాటు వాటి అవతరణ స్వయంగా చెప్పే విషయం ఏమిటంటే, ఈ ఆజ్ఞలు అన్నివిధాలుగా సదా అవసరం ఉన్నవి కావు. కాని పరిస్థితులనుబట్టి అవసరం ఉంటాయి. వీటి నిర్ణయము ఎల్లప్పుడు కూడా ఆయొక్క వ్యక్తి లేక ఆ సమూహం యొక్క వాస్తవ పరిస్థితులనుబట్టి ఉంటాయి ఎవరైతే దాని సంబోధితులై ఉన్నారో. వాస్తవం ఏమిటంటే, పరిపక్వమైన సామూహికమైన ఆజ్ఞలు కేవలం ఆ విశ్వాసులుకు మాత్రమే ఎవరైతే ఈ ఆజ్ఞలను అమలుచేసే స్థితిలో ఉంటారో. పరిమితమైన పరిధులను అవలంభించే విశ్వాసులకు సామాజిక, దేశీయ్య స్థాయిలో ఇస్లామియ ఆజ్ఞలను అమలుచేసే ఆజ్ఞలు ఇవ్వలేదు. అమలుచేసే అవసరం ఉన్నప్పుడే ఆజ్ఞలు ఇవ్వబడతాయి. అలాగే ఏదైనా అవసరమైనది ఉంటే అది కేవలం ఆ వ్యక్తులతోనే సాధ్యమౌతుంది ఎవరైతే ముందునుండే ఎన్నుకోబడినారో, అలాగే ఎంతైతే వారికి సరిపోతుందో అంతవరకు కూడా ఇవ్వబడుతుంది. షరియత్ యొక్క స్పష్టమైన విధానం ఏమిటంటే, ఒకవ్యక్తి ఎంతైతే బరువును మొయ్యగలడో, అతనిపై కేవలం అంతే బరువు మోపటం జరుగుతుంది. దానికంటే ఎక్కువ భారం వేయటం అల్లాహ్ విధానం కాదు. అలాంటప్పుడు విశ్వాసులకు ఎందుకు అటువంటి ఆజ్ఞలు దేవుడు ఇస్తాడు వేటినైతే వారు అమలుచేసే స్థితిలో లేరో? ఒకవేళ ఎవరైనా ఒకవ్యక్తి ధార్మిక ఆజ్ఞల యొక్క వివరణ ఇస్తూ, “ఈ సమస్త ఆజ్ఞలను భూమిపై స్థాపించటం ప్రతి ముస్లిం యొక్క విధి” అని వాదిస్తున్నాడనుకోండి, అప్పుడు అతని వాదననే ఈ క్రింది విధంగా పోల్చవచ్చు. “జకాత్‌ను చెల్లించే విధివిధానాలను చూపించి, సమస్త ఆర్థిక విషయాలపై కూడా జకాత్‌ను అపాదించటం

లాంటిది". ప్రతి ముస్లిం యొక్క బాధ్యత ఏమిటంటే, వారు సమస్త వస్తువుల యొక్క యజమానులుగా మారాలి. ఎందుకంటే జకాత్ వారిపై విధి కాబట్టి" అని చెప్పటంలాంటిది. అలాగే జకాత్ ఆధారంగా ఏ విధులైతే ఒక ముస్లింకు విధిచేయబడ్డాయో, వాటన్నింటినీ ఒక ముస్లిం తన జీవితంలో పాటించ వీలౌతుంది.

ఇక్కడ తెలిసిన విషయం ఏమిటంటే, ధర్మం యొక్క వివరణాత్మక డిమాండులు సంపూర్ణంగా చట్టబద్ధమైనవి కావు. (అంటే ధర్మం యొక్కసమస్త ఆజ్ఞలు కూడా ఖచ్చితంగా ప్రతి ముస్లిం పాటించాలి అనేది విధి కాదు అని) కాని పరిస్థితులనుబట్టి విధిచేయబడతాయి. ఎప్పుడైతే విశ్వాసుల యొక్క పరిధి విస్తరిస్తూపోతుందో, అప్పుడు ధర్మం యొక్క డిమాండులు కూడా పెరుగుతూపోతుంటాయి. ఎప్పుడైతే కేవలం ఒకవ్యక్తి విశ్వాసిగా ఉంటే, అప్పుడు కేవలం అతనిపై ధర్మం యొక్క ఆ భాగం మాత్రమే విధిచేయ బడుతుంది ఎంతైతే అతని వ్యక్తిగతానికి సంబంధించినదో. అప్పుడు అతని వ్యక్తిగత స్థితియే ఆ స్థాయి అయివుంటుంది ఎక్కడైతే అతడు దైవ మార్గదర్శకత్వాన్ని పాటించగలడో. ఎప్పుడైతే విశ్వాసులు ఒక కుటుంబంగా (ఒక వర్గంగా) ఏర్పడుతారో, అప్పుడు వారికి సంబంధించిన ఆజ్ఞల ప్రకారం వారు వాటిని అమలుచేయాలి. అలాగే ఒక సమాజంగా ఏర్పడితే అప్పుడు ఆ సమాజానికి సంబంధించిన దైవ ఆజ్ఞలు వేరుగా ఉంటాయి. అప్పుడు వారు ఆ ఆజ్ఞల ప్రకారం తమ సమాజాన్ని నడపాలి. ఎప్పుడైతే విశ్వాసులు ఒక సమాజంగా ఏర్పడినారో అప్పుడు వారికి అధికారం అనేది ఖచ్చితంగా అవసరం ఉంటుంది. అప్పుడు వారు తమ సమాజం సక్రమంగా నడపటానికి ఒక రాజకీయ నాయకుణ్ణి కూడా నియమించుకునే అవసరం ఏర్పడుతుంది. అప్పుడు ఆ నాయకుని నాయకత్వంలో దైవ చట్టమైన షరియత్‌ను

సంపూర్ణంగా అమలుచేయాలి. నాయకుణ్ణి నియమించే వ్యవహారం ఈ చివరి ఘంట్టంలో జరగాలి. అదికూడా విశ్వాసులందరి ఏకాభిప్రాయంతో జరగాలి. ఇది వాజిబ్.

## ఈ తప్పుడు నిర్వచనం ఎంతవరకు తీసుకుపోతుంది?

నేను రాసిన పుస్తక ఆవిష్కరణ జరిగిన తరువాత జమాతే ఇస్లామి హింద్ మరియు పాకిస్తాన్‌ల తరుపున చాలా అధికంగా రచనలు మరియు విమర్శలు నా దానికి జవాబుగా ప్రచురింపబడుతూ ఉండేవి. కాని వారి ఈ రచనల ద్వారా మరింత బలపడిన ఒక విషయం ఏమిటంటే, జమాత్ యొక్క మొత్తం సభ్యుల వద్ద ధర్మానికి ఆపాదించిన రాజకీయ నిర్వచనానికి సంబంధించిన ఏ ఒక సమంజసమైన జవాబు కూడా లేదనేది.

ఇక్కడ నేనే వారి రచనలకు సంబంధించిన కొన్నిటిలో ఒక దానిని నకలు చేస్తున్నాను. తద్వారా నేను చెప్పే అభ్యంతరానికి వారు ఇచ్చే జవాబు ఎంత అసమంజసమైనదో ఇట్టే తెలుస్తుంది.

“లియుజ్హిరహు అలద్దీని కుల్లి”-61:9 (ఆధిక్యం వహించేలా చేయటానికి) అనే వాక్యం యొక్క వాదన విషయంలో నా అభ్యంతరానికి జవాబు ఇస్తూ ఒక మహాశయుడు ఇలా రాస్తున్నారు... *“కొందరు ఇలా భావిస్తున్నారు -ఎప్పటివరకైతే మనం ప్రవక్త ముహమ్మద్ సాంప్రదాయ పరంగా ఖిలాఫత్ లేక ఇస్లామీ పరిపాలన నిజానికి స్థాపించకపోతే అప్పటి వరకు కూడా ధర్మ సంస్థాపన బాధ్యత నుండి తప్పించుకోలేము. అలాగే ఇక్కడ నిజానికి ఇస్లామియా ప్రభుత్వం స్థాపించటం జరుగదు. అందుకే మనం ఈ విధికి*

*బద్ధులము కాము. కాని ఇలా భావించటం ధర్మం యొక్క ఒక కీలకమైన నియమ నిర్లక్ష్యపు పర్యవసానం అవుతుంది. ఆ కీలక నియమం ఏమిటంటే, దేవుడు తన ప్రతి ఆజ్ఞ విషయంలో దాసునికి విధిచేసినది ఏమిటంటే, అతడు ఆ ఆజ్ఞను పాటించటానికి సాయశక్తులా కృషిచేయాలి అనేది. ఒకవేళ అతడు కృషిచేసినట్లైతే అప్పుడు ఆ బాధ్యత నుండి ముక్తిని పొందుతాడు. (అందుకే ఎవరైతే ఇలా మాట్లాడుతారో) వారు తమ ఈ అభిప్రాయాలను సంస్కరించు కోవాలి".* తరువాత ఈ రచయిత బుద్ధి వివేకాల గురించి చాలా విషయాలే రాస్తూ, చివరిగా ఇలా అంటున్నారు... *"కేవలం ధర్మ సంస్థాపనా విధిని ఈ విధమైనటువంటి బాధ్యతగా ఎందుకు అనుకోవాలి ఎప్పటి వరకైతే మనం నిజానికి దానిని నిర్వర్తించలేమో, అప్పటి వరకు కూడా మనం బాధ్యత నుండి తప్పించుకోలేము అని. ఒకవేళ ఎవరైనా ఒక వ్యక్తి ఈ విధమైనటువంటి ఆలోచన కలిగి, ఈ బాధ్యత నుండి తప్పించు కోవాలంటే, అప్పుడు ఈ తప్పించుకోవటం అనేది దేవుని సమక్షంలో కూడా చెల్లుతుందా? అనేది".*

-(ఇషారాత్, జిందగీ, అక్టోబరు 1965)

మహాశయుని యొక్క ఈ జవాబు పరిపూర్ణ సమాధానం అనిపిస్తుంది. కాని ఇది ఏ విషయానికి సంబంధించిన జవాబు అనేది నా ప్రశ్న. వాస్తవానికి ఇటువంటి అభ్యంతరం చెప్పే ఏ ఒక్కవ్యక్తి కూడా నా దృష్టిలో లేడు. ఇక నా విషయానికి వస్తే, నేను ఎక్కడ కూడా ఇలా రాయలేదు "ఇస్లామీ రాజ్యం స్థాపించండి" అనే పదాలలో ధార్మిక ధృక్పధం యొక్క నిర్వచనం ఎందుకు సరియైనది కాదంటే, దాని ప్రకారం ముస్లింలకు నిర్ణయించబడే ధృక్పధం ఏమిటంటే, వారు ప్రస్తుతానికి/నిజానికి ఇస్లామియ రాజ్యం స్థాపించేయాలి. అంతేగాని స్థాపించటానికి కృషిచేయటం కాదు"అనేది. నేను ఏ విషయం అయితే రాసానో అది "లియుజ్హిరహు అలద్దీని కుల్లి"-61:9 (ఆధిక్యం

వహించేలా చేయటానికి) అనే ఖురాన్ వాక్యం విషయంలోనే. ఎందుకంటే, ఈ వాక్యంలో కేవలం ఒకేఒక్క ప్రయత్నం చేయాలి అనే ప్రస్తావన లేదు. ఎలాగైతే ఇతర అన్ని ధార్మిక ఆజ్ఞల విషయంలో ఉంటుందో. కాని ప్రత్యేకమైన ఈ వాక్యంలో ఒక అనివార్యమైన సంఘటన యొక్క ప్రస్తావన ఉంది ఎద్దైతే ఖచ్చితంగా సంభవించనున్నదో. (అది ఏమిటంటే) (ఈ ధర్మం ఎట్టి పరిస్థితులలో కూడా ప్రాబల్యం వహించవలసిందే) ''ఇది సత్య తిరస్కారుల కొరకు మరియు బహుదైవారాధకుల కొరకు ఎంత అయిష్టమైనా సరే'' అందుకే ఈ వాక్యం ద్వారా ఇస్లామీ రాజ్యాన్ని స్థాపించాలి అనే లక్ష్యాన్ని గ్రహించే విషయంలో కేవలం ఇస్లామీ రాజ్యాన్ని స్థాపించటానికి కృషి చేయాలి అనేది కాకుండా, నిజానికి స్థాపించాలి అనే అర్ధంలో తీసుకోవాలి అనేది.

(తాబీర్‌కి గలతి 43-339 పేజీలు)

నేను రాసిన పుస్తకంలో నేను ఖురాన్ వాక్యాలతో, హదీసులతో జ్ఞానపరమైన ఏ వాదనలు అయితే చేసానో, వాటిని ఇక్కడ మరలా ప్రస్తావించటానికి అవకాశం లేదు. ఎవరైతే చర్చనియాంశంగా ఉన్న ఈ విషయాన్ని పరిశీలించాలని అనుకుంటున్నారో వారు నేను రాసిన అసలు పుస్తకాన్ని (తాబీర్‌కి గలతి) చూడగలరు. ఇక్కడ నేను ఒక పరిచయం వైపునకు మీ దృష్టిని మరల్చదలిచాను. ఏదైతే మౌలానా మౌదూదిగారు ధర్మానికి ఆపాదించిన నిర్వచనం ద్వారా ఆ పరిణామం ఒక తప్పనిసరి విధిగా మారిపోయిందో. ఆ నిర్వచనం ఇస్లామీ చరిత్ర యొక్క ధృక్పధాన్ని మార్చివేసింది. దానికి ప్రస్ఫుటమైన నిదర్శనం మౌలానా మౌదూదిగారి రెండు ప్రముఖ రచనలే. 1 ఖురాన్‌కి చార్ బున్యాది ఇస్తిలాహె. 2 తజ్‌దీద్ ఒ అహ్‌యాయె దీన్.

మొదటి పుస్తకంలో ఖురాన్ యొక్క నాలుగు పారిభాషికాలు (ఇలాహ్, రబ్, ఇబాదత్, దీన్) యొక్క వ్యాఖ్యానం చేయటం జరిగింది. మౌదూదిగారు తన పుస్తకంలో ముందుమాటలో ఒక ఫిరియాదు చేస్తూ... *"గతకాలపు భాష, మరియు వ్యాఖ్యానంలో ఖురాన్ యొక్క అనేక వాక్యాల అర్థాలు చాలా పరిమితంగానే కాకుండా అస్పష్టమైన భావాలతో నిండిపోయి ఉన్నాయి". ఉదాహరణకు ఇలాహ్ యొక్క అనువాదాన్ని ఆరాధనియ్యునిగా చెయ్యటం జరిగింది. రబ్ అనే పదాన్ని పాలకుడు అనేదానికి పర్యాయ పదంగా భావించటం జరిగింది. ఇబాదత్ యొక్క అర్థాన్ని ఆరాధన అని భావించారు. దీన్ అనేదానికి మతంగా అభివర్ణించటం జరిగింది. ఇదేవిధంగా ప్రతి పదం ఒక ప్రత్యేకమైన ఆత్మీయ మరియు ఆధ్యాత్మిక సారాంశానికి పరిమిత మైపోయింది.* అలాగే మౌలానా మౌదూది వద్ద వీటిలో ఏవైతే ఆధునిక మరియు రాజకీయ సారాంశాలు ఉన్నాయో, అవి దాగుడుమూతలుగా మారిపోయాయి. కాబట్టి మౌలానాగారు తన పుస్తకంలో పారిభాషికాల యొక్క ఈ "ఆధునిక మరియు రాజకీయ" సారాంశాలను ఆవిష్కరింపజేసారు.

-(మరిన్ని వివరాలకోసం తాబీర్‌కి గలతి నాల్గవ భాగం చూడండి)

ఖురాన్ యొక్క పదాల వ్యాఖ్యానంలో ఇంతపెద్ద పొరపాటు ఎలా జరిగి పోయింది. అలాగే ఈ సమస్త ఇస్లామియా ప్రపంచంలో ఈ తప్పు శతాబ్దాల తరబడి ఎలా నడుస్తూ వస్తుంది? దానికి సంపూర్ణమైన జవాబు మౌలానా మౌదూదిగారి దృష్టి ప్రకారం అయితే ఈ విధంగా ఉంది... *"పూర్వపు ప్రజలు ఇస్లాం ధర్మాన్ని సరియైన పద్ధతిలో అర్థం చేసుకోలేదు".* ఈ విధంగా ఒక చిన్నమాట చేప్పేసి మౌలానాగారు తృప్తిచెందటానికి అవకాశం అయితే మాత్రం దొరికిపోయింది. కాని దీని వలన ఇస్లామీ చరిత్ర యొక్క రూపమే మారిపోయింది. ముస్లిం నమ్మకం ఏమిటంటే, ఇస్లామీ చరిత్రలో

ధృక్పధరూపంలోనైనా కనీసం వారిలో కొనసాగింపు అనేది ఉంది. కాని ఇప్పుడు తెలిసిన విషయం ఏమిటంటే, ఈ నమ్మకం అనేది సరైనది కాదని. ఎందుకంటే ఇస్లామి చరిత్ర తన అతి సుదీర్ఘమైన వ్యవధిలో ఒక భయంకరమైన వెలితితో కొనసాగవలసి వచ్చింది. దానిని మౌలానా మౌదూది తప్ప మరెవరు కూడా అంతమొందించలేక పోయారు అని.

"ఖురాన్ యొక్క అతిముఖ్యమైన నాలుగు పారిభాషికాలు" అనే పుస్తకపు ముందుమాటలో ఈ విధంగా రాస్తూ... *"ఎప్పుడైతే అరబ్బులో ఖురాన్ పరిచయం చేయబడిందో, అప్పుడు ప్రతివ్యక్తి కూడా ఇలాహ్ అంటే అర్ధం ఏమిటో, అలాగే రబ్ అని ఎవరిని అంటారో అనే విషయం తెలిసినవాడే. ఎందుకంటే, ఈ పదాలు కూడా వారి మాటల్లో, వ్యవహారాల్లో ముందునుండే ఉపయోగంలో ఉండేవి. వారికి ఈ పదాల లోతు, వాటి పరమార్ధం ఏమిటో బాగా తెలుసు. అందుకే ఎప్పుడైతే వారితో అల్లాహ్ ఒక్కడు మాత్రమే ఇలాహ్ మరియు రబ్ అయిఉన్నాడని, అలాగే దైవత్వంలో మరియు యాజ-మాన్యంలో ఎట్టిపరిస్తితులలో కూడా ఎవరికీ భాగం లేదు అని చెప్పటం జరిగిందో అప్పుడు వారు మొత్తం విషయాన్ని అర్ధం చేసుకున్నారు. అలాగే ఆరాధన మరియు ధర్మం అనే పదాలు కూడా వారి మాటల్లో ముందునుండే దొర్లుతూఉండేవి. వారికి ఆరాధన అంటే, ధర్మం అంటే వాటి సారాంశం ఏమిటో కూడా తెలుసు. అందుకే ఎప్పుడైతే వారితో అందరి ఆరాధన విడిచిపెట్టి, కేవలం అల్లాహ్ యొక్క ఆరాధననే చేయండి, ప్రతి ధర్మాన్ని విడిచిపెట్టి కేవలం అల్లాహ్ ధర్మాన్నే ఆశ్రయించండి అని అన్నప్పుడు, వారికి ఖురాన్ గ్రంధం ఇచ్చే సందేశాన్ని అర్ధం చేసుకోవటానికి ఏమాత్రం అపార్ధానికి గురికాలేదు. దానిని వినిన వెంటనే "ఈ సందేశం మన జీవన విధానంలో ఏదో ఒక మార్పును ఆశిస్తుంది" అని గ్రహించగలిగారు".*

*"కాని తరువాతి కాలంలో క్రమంగా ఈ ఖురాన్ పదాల అసలైన అర్థాలు మారుతూపోయాయి. ఖురాన్ అవతరణ సందర్భంలో ఉండే అర్థాలు లేకుండా పోయాయి. చివరకి ప్రతి పదం కూడా తన విశాల అర్థాల నుండి వైదొలగి, పరిమిత అర్థాల వరకే ఉండిపోయాయి. దానికి ఒక కారణం కేవలం అరబీ యొక్క రుచి తెలియకపోవటం అలాగే రెండవ కారణం, ఇస్లామియా సమాజంలో ఎవరైతే పుట్టారో, వారికి ఇలాహ్, రబ్, దీన్, ఇబాదత్ అనే పదాల అర్థాలు సరిగా అవగాహన లేవు, ఎలాగైతే ఖురాన్ అవతరణ జరిగే సందర్భంలో అప్పుడున్న ముస్లిమేతరులకు అవగాహన ఉండేదో. ఈ రెండు కారణాల వల్లనే భాషాపరమైన, వివరణా పరమైన ఆధునిక పుస్తకాలలో చాలా వరకు ఖురాన్ పదాల యొక్క వ్యాఖ్యానం నిఘంటువు యొక్క అసలు అర్థాలకు బదులు ఆ తరువాతి ముస్లింల భావాలకు అనుగుణంగా వ్యాఖ్యానాలు జరగటం ప్రారంభమైనాయి. పర్యవసానంగా ఖురాన్ యొక్క అసలు లక్ష్యం ప్రజలకు అర్థమవ్వటమే పెద్ద సమస్యగా మారిపోయింది".*

*"అసలు వాస్తవం ఏమిటంటే, ఎప్పుడైతే ఈ నాలుగు పారిభాషికాల యొక్క సారాంశం కనుమరుగైపోయిందో, అప్పుడు ఖురాన్ యొక్క 75% సందేశం, అంతేకాదు దాని అసలు ప్రాణం కూడా కనుమరుగైపోయింది. ఇస్లాం ధర్మం స్వీకరించినప్పటికీ ప్రజలలో విశ్వాసపరమైన, ఆచరణా పరమైన లోపాలు పొడచూపటానికి ప్రధాన కారణం ఇదే అయివుంది. అందుకే ఖురాన్ గ్రంథం యొక్క మూల సందేశం మరియు దాని అసలైన లక్ష్యాన్ని స్పష్టపరచటానికి ఈ పారిభాషికాలను సంపూర్ణంగా వ్యాఖ్యానం చేయటం చాలా అవసరం".*

-(ఖురాన్‌కి చార్ బున్యాది ఇస్తిలాహే, ముఖద్దమ)

మౌలానా మౌదూది గారు తన ఈ పుస్తకంలో ఖురాన్ యొక్క అతిముఖ్యమైన

నాలుగు పారిభాషికాల యొక్క ఏ గోప్యమైన అర్ధాల పరదాలను తొలగించారో, అవి అన్ని కూడా రాజకీయ పరమైనవి. (ఈ పారిభాషికాల యొక్క రాజకీయేతర అర్ధాలు ముందునుండే మనకు తెలిసినవే) ఈ విధంగా పైన చెప్పబడిన పదాల వెలుగులో దాని అర్ధం ఏమిటంటే, రాజకీయ కారణం అనేది ఖురాన్ యొక్క అసలైన వాదం అని, దాని యొక్క 3/4 కన్నా ఎక్కువ భాగం దాని అసలైన ప్రాణం అని. ఇదే ఖురాన్ కేంద్రీయ సందేశం మరియు దాని వాస్తవలక్ష్యం కూడా అని. ఒకవేళ విషయం ఇదే గనుక అయితే, మౌలానా గారు చాలా తక్కువగా కేవలం తరువాతి ముస్లిం చరిత్రపై మాత్రమే ఖురాన్ అవగాహన లేనివారిగా అపనింద వేసారు. లేకపోతే ఆయన గారు విషయాన్ని ఇంకా ముందుకు తీసుకొని వెళ్ళేవారే.

ఎప్పుడైతే సైద్ధాంతికంగా మరియు జ్ఞానపరంగా ఖురాన్ యొక్క అసలు లక్ష్యం కనుమరుగైపోయిందో అప్పుడు ఆచరణాత్మకంగా పండితుల మరియు సంస్కర్తల యొక్క ధార్మిక త్యాగాలు మరియు వారి శ్రమలు వృధా అయిపోయినట్లే. హదీసులో చెప్పబడిన విషయం ఏమిటంటే, ప్రతి వంద సంవత్సరాలకు ఒకసారి దేవుడు ఒక సంఘసంస్కర్తను ఉద్భవింపచేసి, ధర్మ పునరుద్ధరణ చేయిస్తాడు. ఈ హదీసు ప్రకారం ఇప్పటి వరకు కనీసం 12 మంది సంస్కర్తలైనా వచ్చిఉండాలి. కాని ధర్మం యొక్క రాజకీయ అర్ధంలో చూసినట్లైతే గత 14 వందల సంవత్సరాల నుండి కూడా ఇప్పటి వరకు ఏ ఒక్క సంఘసంస్కర్త కూడా ఉద్భవించనేలేదు అని భావించాలి. మౌలానా మౌదూది గారు ఈ ప్రశ్నకు పరిష్కారం చూపిస్తూ, సంఘ సంస్కర్తలు రెండు రకాలు. ఒకటి పాక్షికం, రెండు సంపూర్ణం. ఇప్పటి వరకు ఎంతమందైతే సంస్కర్తలు పుట్టారో వారందరు కూడా పాక్షిక సంస్కర్తలే. మౌలానా మౌదూదిగారి మాటల్లో... *"సంపూర్ణ సంస్కర్తల స్థానం ఇప్పటి వరకు కూడా*

*ఖాళీగానే ఉంది".* మౌదూదిగారి "తజ్‌దీద్ ఒ అహ్‌యాయె దీన్" అనే పుస్తకం యొక్క మొదటి పేజీపై ప్రారంభంలో *"సంఘ సంస్కర్తల కార్యాలపై విమర్శనాత్మక దృష్టి"* అనే విషయం వ్రాయబడి ఉండేది. దానిని ఇప్పుడు తొలగించటం జరిగింది. ఇందులో ఎవరినీ వదలకుండా ఇప్పటి వరకుగల మొత్తం సంస్కర్తలకు  పాక్షిక సంస్కర్తలుగా నిలబెట్టడం జరిగింది.

కాని విషయం ఇంతటితో ఆగకుండా ఇంకా ముందుకు పోయింది. మౌలానా మౌదూదిగారు రాస్తూ... *"ఆచరణ పరంగా ఒక సంస్కర్త అదేపనిని చేయాలి ఏదైతే ఒక ప్రవక్త చేయాలో".* (తజ్‌దీద్ ఒ అహ్‌యాయె దీన్ 29) మౌలానాగారి వ్యాఖ్యానం ప్రకారం ఒక దైవప్రవక్తకు మరియు ఒక సంఘసంస్కర్తకు గల తేడా ఏమిటంటే, ప్రవక్తకు దైవవాణి అవతరిస్తుంది. కాని సంఘసంస్కర్తకు ఆ వాణి (వహీ) అవతరించదు. అలాగే ఒక దైవప్రవక్తకు లభించే స్థానం ఈ సంస్కర్తకు లభించదు. ఇప్పుడు ఒకవేళ పైన ఉదాహరించిన రాజకీయ మరియు విప్లవకరమైన వ్యాఖ్యానాన్ని గనుక మనం ఒప్పుకున్నట్లైతే, దానితోపాటు ఎలాగైతే సంఘసంస్కర్తలవలే స్వయంగా దైవప్రవక్తలలో కూడా పాక్షిక దైవ  ప్రవక్తలు మరియు సంపూర్ణ దైవప్రవక్తలు ఉంటారని ఒప్పుకోవలసి ఉంటుంది. (అల్లాహ్ క్షమించునుగాక!) ఎందుకంటే, చాలా మంది దైవ ప్రవక్తలు తమ ప్రాంతాలలో రాజకీయ విప్లవం తేవటంలో విఫలమైపోయారు కాబట్టి. చాలా మంది దైవ ప్రవక్తలు స్థాయిలలో కాకుండా ఆచరణా రూపేణా కూడా దాదాపుగా పాక్షిక సంఘసంస్కర్తలు ఏపనైతే చేసారో వారు కూడా అదే ఆచరణ చేసారు అని మనం భావించాలి. మౌలానా మౌదూదిగారి మాటలలో... *"కొందరు దైవ ప్రవక్తల ప్రయత్నం కేవలం క్షేత్రస్థాయి అయివుంటే, (దానికి హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ఒక ఉదాహరణ) మరికొందరు విప్లవాత్మక ఉధ్యమాన్ని ఆచరణాత్మకంగా ప్రారంభించారు.*

*కాని దైవ రాజ్యాన్ని స్థాపించటానికి ముందే వారి పని పూర్తయిపోయింది. (దానికి హజ్రత్ ఈసా మసీహ్ ఒక ఉదాహరణ) అలాగే మరికొందరైతే ఈ ఉద్యమాన్ని విజయ శిఖరాల వరకు చేరవేసారు (దానికి ఉదాహరణ హజ్రత్ మూసా మరియు హజ్రత్ ముహమ్మద్(స)వారు)''* (పేజి22) కాబట్టి ఈ వ్యాఖ్యానం ప్రకారం హజ్రత్ ఇబ్రాహీం ఖలీలుల్లాహ్ కూడా ఒక పాక్షిక ప్రవక్తే అని తెలుస్తుంది. ఎందుకంటే ఆయన ఈ ఇస్లామియ విప్లవాత్మక ఉధ్యమాన్ని విజయ శిఖరాలకు చేర్చలేకపోయారు కాబట్టి. సత్యం నుండి ఏ మాత్రం కొద్దిగా జరిగిపోయినా ధర్మంలో రకరకాల చెడులు పుట్టుకొచ్చేస్తాయి.[1]

---

1.ఈ తప్పుడు నిర్వచనాన్ని దిద్దుబాటులో భాగంగా రెండవ స్పందన ఏమిటంటే, స్వయంగా ఈ ధృక్పధం కలిగిన ఒక ఉద్రేక ప్రసంగీకుడు ఛాలెంజ్ చేసి చెప్పిన విషయం - *"దైవ ప్రవక్తలు ఇస్లామి రాజ్యాన్ని స్థాపించలేదు అని ఎవరైనా అంటే, అది శుద్ధ అబద్ధం అని. వాస్తవానికి ప్రతి దైవ ప్రవక్త కూడా ఇస్లామీ రాజ్యం స్థాపించారు"* అనేది ఆయనగారి ఛాలెంజ్.

(జిందగీ జూలై 1965 ప్రచురణ)

రచయిత తన మాటలలో *"బహుశా ప్రజలకు ఈ విషయం క్రొత్తదిగా కనబడవచ్చు, కాని ఖురాన్, ప్రవక్తల విషయంలో ఏ దైవ సాంప్రదాయాన్ని చూపిస్తుందో, దానిని మనం చూసినట్లైతే ఈ ఛాలెంజ్ ఏ మాత్రం వీగిపోదు. (64వ పేజి) ఒకవేళ పూర్వపు ప్రవక్తల సంపూర్ణ చరిత్ర గనుక భద్రంగా ఉండి ఉంటే, ఏవిధంగానైతే మనం మదీనా రాజ్యస్థాపనా పనులను గ్రహించగలమో అలాగే పూర్వపు ప్రవక్తల రాజ్యాల స్థాపనను కూడా గ్రహించగలం" -- మరొక విధంగా చెప్పాలంటే, ఒకవేళ ఖురాన్ పూర్వపు ప్రవక్తల యొక్క ఉత్తమమైన పరిశ్రమను (దైవ ధర్మ పరిపాలనా స్థాపనను) సూటిగా ప్రస్తావించకపోతే, ఇప్పటి వరకు తెలిసిన విషయం ఆధారంగా అది చరిత్రలో మరుగున పడిపోయిన విషయంగా భావించాలి. కాబట్టి మనం ఈ భావనను ఎందుకు నమ్మాలంటే, ధార్మిక పరిజ్ఞానం ప్రకారం ఇలా జరిగే ఉంటుంది అని తెలుస్తుంది కాబట్టి".* ఇలా వాదించటం కార్ల్‌మార్క్స్ యొక్క ఆత్మీయ స్నేహితుడు ఫ్రీడర్స్ ఆంగిల్స్ అవలంభించిన పద్దతిలాంటిది. అతడు ఏమన్నాడంటే ఒకవేళ మనకు పూర్వకాలపు మానవ సమాజాల పరిస్థితి గనుక చారిత్రకంగా తెలియకపోతే అప్పుడు మనం భావించవలసిన విషయం ఏమిటంటే, మన ధృక్పధం ప్రకారం ఆ పూర్వపు సమాజాల వారు కూడా ఖచ్చితంగా కమ్యూనిస్టు సమాజాల వారే అని మనం భావించాలి". అనే విధంగా ఉంది.

ఈ విషయం కూడా కనీసం చెప్పవచ్చు లేకపోతే రాజ్యం మరియు రాజకీయపు భావన ఏదైతే మౌలానా మౌదూదిగారు ఇచ్చారో, అలాగే రాబోయే సంపూర్ణ సంఘసంస్కర్తల యొక్క ఏ విప్లవాత్మక రూపాన్ని తన పుస్తకం (తజ్దీద్ ఓ అహ్యాయె దీన్)లో చూపించారో దాని ప్రకారంగానైనా స్వయంగా హజ్రత్ మూసా అలైహిస్సలాం మరియు హజ్రత్ సయ్యద్నా ముహమ్మద్ (స) వారు కూడా కనీసం తమ జీవితాలలో ఇటువంటి వ్యవస్థను స్థాపించలేకపోయారు అని. ఎప్పుడైతే చూసేచూపులో తేడా ఎర్పడుతుందో, అప్పుడు ఆ చిత్రంలో తేడా రావటం తప్పనిసరి అయిపోతుంది. భారతీయ చరిత్రను నిరాశా నిస్పృహల దృష్టితో చూసినట్లైతే మహాత్మగాంధీ కూడా బూర్జువా వ్యవస్థకు ఏజంటుగానే కనబడతారు. కాని భారతీయ్యుల దృష్టిలో ఆయన ఒక హీరోగా ఉన్నారు. ఇదేవిధంగా ధర్మానికి ఆపాదించబడిన రాజకీయ నిర్వచనం యొక్క దృష్టితో చూసినట్లైతే అప్పుడు మనకు కనబడేది ఏమిటంటే, మన ధార్మిక చరిత్ర అంతా కూడా  ఒక అతిపెద్ద శూన్యంతో నిండిఉంది అనేది. మొత్తం ఇస్లామి చరిత్రలో ఇటు ధర్మం యొక్క అసలైన మరియు సంపూర్ణ ధృక్పధం అనేదే లేకుండా పోయింది. అలాగే ధర్మం యొక్క నిజమైన మరియు సంపూర్ణమైన పనిని నిర్వర్తించేవాడు కూడా ఎవడూ పుట్టనేలేదు (అనే భావన జనిస్తుంది).

ఏ! ఈ (మౌదూదిగారి) నిర్వచనాన్ని తప్పు అని చెప్పటానికి దీని తరువాత కూడా ఏదైనా మరొక నిదర్శనం అవసరం ఉందంటారా? ధర్మం విషయంలో ఏదైనా ఒక ధృక్పధాన్ని నమ్మాలి అనుకున్నప్పుడు ఇస్లామియా చరిత్రను తప్పుపట్లాల్సి వస్తే, అప్పుడు స్వతహాగా ఈ క్రొత్త ధృక్పధాన్ని మాత్రమే రద్దుచేయాలి తప్ప, ఈ ధృక్పధం ఆధారంగా సనాతనంగా వస్తున్న ఇస్లామియా చరిత్రను మాత్రం తప్పుపట్ట కూడదు.

# ముగింపు

ఈ వాదనను ముగించే ముందు కొన్ని విషయాల ప్రస్తావన సమంజసంగా ఉంటుంది.

1.మొదటి విషయం ఏమిటంటే, ఈ వాదన ద్వారా ఎవరైనా ఒకవ్యక్తి యొక్క సంకల్పంపై దాడి చేయడం గాని, లేక అతని విశ్వాసంపై, అతని ఆచరణపై రచ్చ చేయటంగాని నా లక్ష్యం ఏమాత్రం కాదు. గతంలో ఈ తప్పును కొందరు చేసి ఉన్నారు. కాని వారికి అతి గౌరవంతో, వినయంగా చెప్పేది ఏమిటంటే, ఈ విషయంలో వారి ఉదాహరణ ఏవిధంగా ఉందంటే, ఒకవ్యక్తి సుదీర్ఘ కాలంపాటు కొన్ని ప్రత్యేకమైన "మార్గం తప్పిన" వర్గాల వారితో పోరాడుతూ, దాని పర్యవసానంగా అతని కలంలో కొన్ని నిర్ణయించేయబడినటువంటి (ఫిక్స్) ముద్రలు (భావాలు) చేరిపోతే ఎలా ఉంటుందంటే, స్వభావరిత్యా ఈ ముద్రల (భావాల) ద్వారా అతడు ఎంతగా ప్రభావితం అయిపోయి, ఏమని భావిస్తాడంటే, మార్గం తప్పిన ప్రతి వర్గం కూడా కేవలం వారిలో నుండే ఎవరో ఒకరియొక్క ఉదాహరణగా మారిపోతుంది అని. అందుకే ఎప్పుడైనా ఎవరిదైనా సమస్య ముందుకువస్తే, అప్పుడు అతడు చూసే విషయం ఏమిటంటే, అతని వద్ద ఉన్న ముద్రలలో ఏ ముద్రను వారిపై అపాదించాలి అని. దాని తరువాత ఏ ముద్రనైతే వారిపై వేయటం సమంజసం అని భావిస్తాడో అప్పుడు ఆ ముద్రను అతని/వారిపై అంటించివేస్తాడు. వాస్తవానికి ఒక ముఫ్తీ (పండితుని) వద్ద ఎన్నైతే ముద్రలు ఉన్నాయో, మానవ తప్పిదాల యొక్క చిట్టా కూడా అంతే పొడవు ఉండవలసిన అవసరం ఏమాత్రం లేదు. దానికంటే తక్కువ కాదు, దానికంటే ఎక్కువ కాదు.1

---

1.నా అభిప్రాయం ప్రకారం మౌలానా మౌదూదిగారి తప్పును సరైన పద్దతిలో పట్టుకోవడానికి కేవలం ధర్మం యొక్క సంప్రదాయపు జ్ఞానం మాత్రమే సరిపోదు. దానితోపాటు కొన్ని ఆధునిక విషయాల ( Modern ageism )పరిజ్ఞానం కూడా అవసరం అయివుంది.

ఏ తప్పిదమైతే ప్రజలు జమాతే ఇస్లామీ విషయంలో చేసారో, అదే తప్పిదాన్ని జమాతే ఇస్లామీవారు కూడా నా విషయంలో చేసారు. వారి తప్పిదం ఏమిటంటే, ఎప్పుడైతే జమాత్ గురించి విచారణ వారివద్దకు వస్తే, వారి ఊహాగానాలు చూసి ఎలాగైతే ఇప్పటి వరకు మేము ''మార్గం తప్పిన అనేక వర్గాలతో పోరాడామో, అదేవిధంగా ఇది కూడా ఒక మార్గం తప్పిన వర్గమే అని భావిస్తారు. అంతేకాదు ఫత్వా కూడా జారీచేసేసారు. ఎప్పుడైతే జమాత్ ముందు నా విమర్శ వచ్చిందో, అప్పుడు వారు అనేక విమర్శలలో ఇదొక విమర్శ అని కొట్టిపారేసారు. వేరే విమర్శకులు జమాతే ఇస్లామీను ఇతర వర్గాలతో పోలిస్తే, జమాతే ఇస్లామి నా విమర్శలను ఇతర విమర్శకులతో పోల్చారు. వాస్తవం ఏమిటంటే, ఎప్పుడైతే విమర్శ యొక్క స్వభావాన్ని సరైన పద్ధతిలో తెలుసుకోలేకపోతే, దానికి జవాబు ఇచ్చే పద్ధతి మాత్రం ఏవిధంగా సరైనది కాగలదు?

జమాతే ఇస్లామి నా ప్రశ్నలకు జవాబులు ఇవ్వడం ఏవిధంగా ఉందంటే, నా అభిప్రాయం ప్రకారం ఒక పహెల్వాన్ (పోరాట యోధుడు) ఖాళీ రణరంగంలో ఉండి, గాలిలో కుస్తీ పడుతున్నాడు, కాని అక్కడ తమాషా

---

ముఖ్యంగా మార్క్సియిజం మరియు ఆధునిక మనస్తత్వం. మొదటి ప్రస్తావన యొక్క ప్రాముఖ్యత పొరపాటు/తప్పు యొక్క స్వభావాన్ని తెలుసుకోవటానికి. అలాగే రెండవ ప్రస్తావన ఆ పొరపాటు/తప్పు యొక్క స్థాయిని నిర్ణయించటానికి. మార్క్సియింజతో పరిచయం వలన తెలిసే విషయం ఏమిటంటే, ఒక పాక్షిక వాస్తవం ఎప్పుడైతే సంపూర్ణ తాత్విక రూపం దాల్చుతుందో, అలాగే సందేశ సమస్య తన హద్దుదాటి ముందుకుపోయి ఒక నిర్వచన రూపం దాల్చుతుందో, అప్పుడు ఆ పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే ఆధునిక మనస్తత్వంతో పరిచయం ఆ విషయాన్ని అర్థం చేసుకోవటంలో సహాయపడుతుంది. అదేమిటంటే, ఏవిధంగా చాలా సంఘటనలు మనిషి యొక్క తెలివిలో పోషించబడుతున్నాయో, అలాగే మనిషికి తెలియకుండానే ఒక సంఘటనగా మారిపోతుంది.

చూసేవాళ్ళు మరియు తన అభిమానులు మాత్రమే ఉన్నారు. ప్రత్యర్ధులు మాత్రం ఎవరూ లేరు. ఈ విమర్శలు పండితులవైనా సరే, పామరులవైనా సరే, రాతపూర్వకమైనవి అయినా, లేక ప్రసంగరూపమైనవి అయినా, ముద్రించబడినవి అయినా, లేక ముద్రణ కానివి అయినా అవన్నీ కూడా అసందర్భ వాదనలతో నిండి ఉన్నాయి. లేదంటే, నా యొక్క వివరణకు తప్పుడు రూపం ఇచ్చి, దానిపై విరుచుకుపడటం జరిగింది. లేదంటే, ఈ విధమైనటువంటి మాటలు కూడా చెప్పడం జరిగింది. అది- "వ్యతిరేకించటం అనే ఆనందంలో పడి చివరకు దలీల్ (వాదన/నిరూపణ) అని దేనిని అంటారో అనేది కూడా మర్చిపోయాను" అని అన్నారు. అలాగే ఏ వస్తువు యొక్క పేరు కేవలం పదజాలము మరియు కొందరు విమర్శకులు అయితే అపహాస్యం చేయటంలో నిమగ్నమైపోయారు. బహుశా వీరి ఆలోచన ఏమిటంటే, ఆధారాల యొక్క లోటును అపహాస్యం యొక్క సహాయంతో పూర్తిచేయవచ్చు అని. ఎందుకంటే, ప్రజలు - ముఖ్యంగా అభిమాన ప్రజలు అపహాస్యానికి మరియు వాదనకు మధ్యన ఉన్న తేడా ఏమిటో నిర్ణయించ లేరు కాబట్టి.

ఇక్కడ ఈ వివరణ కూడా అవసరమే. అదేమిటంటే, నావద్ద మౌలానాగారి సాహిత్యంలో ఉన్న తప్పు ఎటువంటిదంటే, సంక్షిప్తంగా ధర్మంలో వక్రీకరణ చేయాలని మాత్రం కాదు. కాని అనుకోకుండా సంభవించినదిగా భావిస్తున్నాను. ఒక ప్రత్యేకమైన భావజాలం తన అనుయాయుని యొక్క అలోచనలో అలాగే అభిప్రాయాన్ని స్థాపించే విషయంలో ఒక ప్రత్యేకమైన పద్ధతి వైపునకు తీసుకునిపోతుంది. అతని ఈ పరిశ్రమ ధర్మోన్నతికి తప్ప ధర్మ విచ్ఛినానికి మాత్రం కాదు. కాని ఒక ప్రత్యేకమైన అంచనాతో మొత్తం ధర్మం యొక్క వ్యాఖ్యానం చేసివేసారు. ఇక్కడి వరకైతే నాకు ఈ రచయిత

నిర్దోషిగానే కనబడుతున్నారు. కాని దీని తరువాత ఎప్పుడైతే రచయితకు తన రచన ద్వారా ఉద్భవించిన పరిస్థితిని (సంక్షోభాన్ని) చూసినప్పుడు అతని విధి ఏమిటంటే, ఆ పరిస్థితిపై పునరాలోచన చేసి, తన మాటే వేదం అని, విమర్శను నిర్లక్ష్యం చేయకూడదు. తప్పుజరగటం తప్పుకాదు. కాని హెచ్చరించి నప్పటికీ తన తప్పుని ఒప్పు చేయటం మాత్రం తప్పకుండా తప్పే.

నాకు తెలిసిన విషయం ఏమిటంటే, ప్రస్తుత పరిస్థితులలో తప్పును ఒప్పుకోవటం అంత సులువైన విషయం కాదు. కాని దానిలో చాలా సున్నితమైన విషయాలు దాగి ఉన్నాయి. అందుకే నేను నా పుస్తక ఆవిష్కరణకు ముందు చాలా రోజులు జమాత్ యొక్క ప్రముఖులతో చాలా తేలికైన విషయాన్ని అర్థించాను. ఒకవేళ వారు దానిని ఒప్పుకుంటే, ఒకవేళ సమస్య కేవలం నామమాత్రంగా దాని స్థానంలో యదాతధంగా ఉన్నప్పటికీ, ధార్మిక వ్యవహారాలను దృష్టిలో ఉంచుకొని నేను చెప్పేది ఏమిటంటే, కనీసం సైద్ధాంతిక ఆధారంగానైనా దాని తరువాత ఈ విభేదాత్మకమైన వాదనను వదులుకోవాలి అని.

నేను నా పుస్తకంలో రెండు విషయాలను సూచించాను. ఒకటి మౌలానా మౌదూదిగారి విషయంలో. రెండవది జమాతే ఇస్లామీ విషయంలో. మౌదూది గారి విషయం ఏమిటంటే, మౌలానాగారు తన తరుపున ప్రకటించవలసిన విషయం ఏమిటంటే, ధర్మానికి సంబంధించి ఏ ఆలోచనను తన రచనలలో ప్రస్తావించారో, అవి తన వద్ద ధర్మం యొక్క వాస్తవ వ్యాఖ్యానం కాదు అని. కేవలం అప్పటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, తాను కొన్ని విషయాలపై స్పందించవలసి వచ్చిందని ప్రకటించాలి. -(తాబీర్‌కి గలతీ 197 వ పేజి)

ఈ విధంగా మనకు రచయిత నోటినుండి ఒక ఆధారం దొరికిపోతుంది. దాని వెలుగులో మనం అతని రచనలను విస్తృత పరచగలం.

ఇక రెండవ విషయం ఏమిటంటే, జామతే ఇస్లామి. ఇది అధికారికంగా ఒప్పుకోవలసిన విషయం ఏమిటంటే, మౌలానా మౌదూదిగారి సాహిత్యం జమాతే ఇస్లామి ధ్యేయానికి ప్రామాణికం కాదు అని. -(తాబీర్‌కి గలతీ 130వ పేజి) దాని తరువాత దైవికంగా మౌలానా మౌదూదిగారి సాహిత్యం యొక్క "స్థాయి"/ "స్థితి" మారిపోతుంది. ఇలాగ గనుక అయిపోతే దాని తరువాత సాహిత్యం యొక్క స్థితి వాస్తవమైనది కాక మరింత అదనం అయిపోతుంది. ఒకవేళ అది ఇప్పుడు వాడుకలో ఉన్నా, తన వినియోగార్ధం వాడుకలో ఉంటుంది. ఏవిధంగానైతే చాలా ఇతర పుస్తకాలు జమాత్ యొక్క పుస్తక పఠనశాలలలో వినియోగంలో ఉంటాయో. జమాత్ యొక్క ధృక్పధానికి ప్రామాణికమైన దస్తావేజులా దాని విలువ ఉండదు.(తాబీర్‌కి గలతీ 137పేజి) నేను నా పుస్తక ఆవిష్కరణకు ముందు నేను స్వయంగా ఆ పుస్తకంలో ఈ సూచనలను చాలా స్పష్టంగా పొందుపరిచాను. వాస్తవానికి చాలా పెద్ద స్థాయిలో స్పందించవలసిన విషయం. కాని చాలా తక్కువగా స్పందించాను. కాని ఈ చిన్న విషయాన్ని కూడా స్వీకరించలేకపోయారు. బహుశా దానికి కారణం కేవలం అసూయ అయినా అయిఉండాలి లేక అవగాహనా రాహిత్యం అయినా అయిఉండాలి.

నాకు తెలుసు ఇప్పుడు జమాతే ఇస్లామీలో మౌలానా మౌదూదిగారి సాహిత్యం యొక్క స్థితి ఇలాగే అయిపోతుంది. అలాగే ఆ రోజులు కూడా ఎంతో దూరంలో లేవు, ఎప్పుడైతే ఈ సాహిత్యం ఒక జ్ఞాపికగా మారిపోయి, దానిని మిస్ చేయటంగాని, దానిని అపవిత్ర పరచటంగాని ఒక క్షమించరాని నేరంగా

భావించబడుతుందో. కాని ఆలోచనా పరంగా గాని, ఆచరణా పరంగా గాని జీవితంలో దాని సంబంధం ఇకలేదు. ఎలాగైతే కార్ల్‌మార్క్స్ విషయంలో జరిగిందో. సోషలిజాన్ని నమ్మేవారికి ప్రపంచంలో మార్క్స్ యొక్క మాటలు ఈరోజు కూడా వహీ (దైవవాణి) మరియు ఇల్హామ్ (దైవ ప్రేరణ) మాదిరిగా పవిత్రమైనవిగా భావించబడుతున్నాయి. కాని నేడు అవి వాస్తవంగా కేవలం గ్రంధాలయాలలో అలంకరింపబడి ఉన్నాయి. అలాగే ఆచరణా రూపేణ ఇతరుల మాటలపై నడుస్తుంది.

ఏదైనా ఒక వాస్తవ విషయానికి స్వభావేతర, వాస్తవేతర వ్యాఖ్యానం ఎల్లప్పుడూ కూడా ఒక చారిత్రక ఆచరణకు నోచుకోకుండా పోతుంది. అదేమిటంటే, సమయాన్ని బట్టి/కాలానుగుణంగా ఒక ప్రత్యేకమైన తరాన్ని ప్రభావితం చేసిన తరువాత అది శిధిలమవ్వటం ప్రారంభమయిపోతుంది. చివరకు పురావస్తు శాఖయొక్క అల్‌మారాలో బంధింపబడి ఉండిపోతుంది. ఈ దుస్థితి సంబంధిత సాహిత్యానికి కూడా ఎదురుకావటం తప్పనిసరి అయిపోతుంది. దీని వారసులు దీని చారిత్రక అమలును ఆపలేరు. ఆ! ఒకవేళ వారు ఈ జరగబోయే సంఘటనను తమ నోటితో ఒప్పుకున్నా సరే, తప్పకుండా ఇది వారికొరకు మహోన్నతమైన వరం అవుతుంది.

## బుర్ర అలా పనిచేస్తుంది

కరిగిన పదార్థాన్ని ఒక మూసలో వేసి ఎల్లప్పుడు కూడా ఒకేవిధమైన ఫలితాన్ని ఆశించగలం. ఒకవేళ కర్మాగారాన్నుండి స్వయంగా నొక్కబడి బయటకు వచ్చిన ఒక సీసా, ఏదైనా ఒక వస్తువును ఎల్లప్పుడు కూడా ఒక రంగులో చూస్తాం. కాని మానవుని వ్యవహారం దీనికి భిన్నమైనది. మానవుని విషయంలో

కష్టమైన విషయం ఏమిటంటే, ఆధారాలతోనూ, తర్కంతోనూ విషయాన్ని నిరూపించినప్పటికీ, మీరు నమ్మలేరుగాని, ఇతర వ్యక్తికి కూడా అది ఖచ్చితంగా నిరూపితమైనదిగా కనబడుతుంది. మరోలా చెప్పాలంటే, మానవుని కళ్ళు ఎంత క్లిష్టమైనవి అంటే, ఒక వస్తువును ఒక వ్యక్తి యొక్క కళ్లు తెల్లని రూపంలో చూస్తాయి. అదే వస్తువు ఇతరులకు నల్లగా కనబడుతుంది.

దానికి కారణం ఏమిటంటే, ఏదైనా ఒక మాట యొక్క స్వభావాన్ని తెలుసు కోవటానికి లేదా దాని విషయంలో ఒక అభిప్రాయాన్ని స్థాపించటానికి మనిషికి తన ధ్యేయం పనిచేస్తుంది. ఎప్పుడైతే ఒకవ్యక్తి ఏదైనా ఒక దానిని చదివినట్లైతే, అతడు బొత్తిగా లక్ష్యంపరంగా, స్వతహాగా దానిని చదవడు. కాని తన మానసిక స్థితిలో అస్తవ్యస్తత ఉన్నప్పుడు చదువుతాడు. పర్యవసానంగా అతడు దానిని సింగిల్ రూపంలో కాకుండా తన మానసిక మూసనే ఉంచి చూస్తాడు. ఈ విధంగా రెండు మనస్తత్వాలు గలవారు ఒకే వస్తువు విషయంలో రెండు అభిప్రాయాలు స్థాపిస్తారు.

ఇక్కడ నేను ఒక ఉదాహరణ ఇస్తున్నాను. దానివలన ఈ అభిప్రాయం మరింత వివరంగా అర్ధమౌతుంది. నేను నా పుస్తకం ''ఇల్మ్ జదీద్‌కి ఛాలెంజ్'' (గాడ్ అరైసెస్) అనే పుస్తకం ముందుమాటలో ఒకచోట మౌలానా మౌదూదిగారి వలన లాభం పొందిన విషయాన్ని ఒప్పుకున్నాను. ఒకవేళ నాకు మౌలానా గారితో ధృక్పథం విషయంలో విబేధం ఉండవచ్చు. కాని నేను భావించేది ఏమిటంటే, విబేధం అంటే అర్థం, ఏవిషయాలైతే విబేధాల జాబితాలో ఉండకుండా ఉంటాయో, వాటిని కూడా తిరస్కరించటం అని కాదు.

నా పుస్తకపు ముందుమాట యొక్క ఈ వ్యాసం రెండు పత్రికలవారు ప్రచురించారు. కాని ఈ రెండు పత్రికలు కూడా ఏ ప్రజాభిప్రాయాలనైతే వ్యక్తపరిచారో, అవి ఒకదానికొకటి పూర్తి విరుద్ధమైనవి. ఫారాన్ అనే పత్రిక తన సంపాదకీయంలో ఈ క్రింది విధంగా రాసింది.

"గౌరవనీయులు మౌలానా వహీదుద్దీన్ ఖాన్‌గారు ఉన్నతమైన ధార్మిక పరిశోధకులు. ఆయనగారి అధ్యయనం కూడా చాలా విశాలమైనది. అలాగే దేవుని దయవల్ల వారి జ్ఞానం మరియు అధ్యయనంతో పాటు ఆయనగారి జీవితం కూడా ధార్మికమైనదే. అది దైవభీతి మరియు దైవ సాన్నిహిత్యంతో నిండివుంది. పుస్తకపు భూమికలో అతను ఇలా రాసారు. "ఇది వింతైన అందమైన యాదృచ్ఛికం అయిఉంది. అదేమిటంటే, ఈ పుస్తకంతోపాటు ఇద్దరు వ్యక్తుల పేర్లుకూడా ప్రముఖంగా ఇండియా, పాకిస్తాన్ లలో గత పాతిక సంవత్సరాల నుండి వినబడుతున్నాయి. వారు ధర్మానికి ప్రతీకలుగా భావించబడుతున్నారు. వారు ఎవరంటే, మౌలానా అబుల్ ఆలా మౌదూది గారు మరియు మౌలానా సయ్యేద్ అబుల్ హసన్ అలి నద్వీగారు. ఇది పరోక్షంగా మౌలానా మౌదూదిగారికే ప్రయోజనం అయివుంది. అదేమిటంటే, గత పదిహేను సంవత్సరాల క్రితం తన జీవితపు ఒక సున్నితమైన సమయంలో, నా మదిలో ఒక ఆలోచన పుట్టి ఉధృతం అయింది. అది ఏమిటంటే, నా జీవితాన్ని ధర్మసేవ కొరకు అంకితం చేసివేయాలి అని. దానిలో భాగమే ఈ పుస్తకం. అలాగే, గౌరవనీయులు మౌలానా సయ్యేద్ అబుల్ అహ్సన్ అలి నద్వీ గారు, మౌలానా మౌదూదిగారి కార్యాచరణకు ప్రతిరూపంగా ఉన్నారు. ఎందుకంటే, ఇది అతని వ్యక్తిత్వం యొక్క ప్రయోజనమే అయిఉంది. దీని ద్వారానే ఈ పని (మౌదూదిగారి పని) తన ప్రస్తుత రూపంలో సంపూర్ణం గావించబడింది.

ఈ స్థాయిలో స్పష్టంగా ఒప్పుకోవటం రాసేవాని మానసిక సంస్కారం మరియు చిత్తశుద్ధి మరియు సత్యప్రియత్వానికి నిదర్శనం అయిఉంది. లేకపోతే నేటి ప్రపంచంలో అయితే శిష్యులు తన గురువుతో విచలనం చేస్తున్నారు మరియు తమ శ్రేయాన్ని కోరేవారికి, తమ గురువులకు క్రెడిట్ ఇవ్వటానికి ఇష్టపడరు.

(ఫారాన్, కరాచి, అక్టోబర్ 1966)

కాని పుస్తకం యొక్క ఇదే ప్రేరాగ్రాఫ్ ఎందులోనైతే ఫారన్ పత్రికకు "మానసిక సంస్కారం, చిత్తశుద్ధి, సత్యప్రియత్వం" యొక్క క్రెడిట్ దొరికిందో, ఇదే విషయం మరొక ఆలోచన గలవాని ముందుకు వచ్చినప్పుడు అతడు (జిందగీ అనే పత్రిక యొక్క వ్యాఖ్యానంలో) పూర్తిగా దానికి భిన్నంగా మరోక వ్యాఖ్యానం చేసాడు. పైన పేర్కొనబడిన పత్రిక కూడా తన వ్యాఖ్యానంలో పైన ఉదాహరించిన పుస్తకం యొక్క భాగాన్ని నకలు చేసారు. కాని ఇతని ఆలోచన ఫారాన్ పత్రిక ఆలోచనకు పూర్తి విరుద్ధమైనది. జిందగీ అనే పత్రిక యొక్క వ్యాఖ్యానం ఈ క్రింది విధంగా ఉంది. "రచయిత ఈ పుస్తకం యొక్క పరిచయాన్ని ముగిస్తూ అదనంగా చెప్పినది ఏమిటంటే..."ఇది పరోక్షంగా మౌలానా మౌదూదిగారికే ప్రయోజనం అయివుంది. అదేమిటంటే, గత పదిహేను సంవత్సరాల క్రితం తన జీవితపు ఒక సున్నితమైన సమయంలో నా మదిలో ఒక ఆలోచన పుట్టి ఉధృతం అయింది అది ఏమిటంటే, నా జీవితాన్ని ధర్మసేవ కొరకు అంకితం చేసివేయాలి అని. దానిలో భాగమే ఈ పుస్తకం.

ఈ పదబంధాన్ని చదివిన తరువాత నాకు ఈ కవిత్వం జ్ఞాపకం వచ్చింది.

కిస్ నయా మౌఖిత్ ఇల్మ్ తేర్ అజ్మన్
కె మరా అఖిబత్ నిషాన న కర్ద్. -(జిందగీ సెప్టెంబర్ 1966)

# MAULANA WAHIDUDDIN KHAN

## English Books Free Download

## CPS INTERNATIONAL

**Presenting Islam Relevant to the Modern Age**

**WEBSITE: WWW.CPSGLOBAL.ORG**
**CONTACT US AT: INFO@GLOBAL.ORG**

## DISCOVER GOD

By Contemplating on His Creation

NAME OF BOOK

1. DISCOVERING GOD
2. REALIZATION OF GOD
3. ATTRIBUTES OF GOD
4. MAN AND GOD
5. REMEMBERANCE OF GOD
6. IN SEARCH OF GOD
7. GOD-ORIENTED LIFE
8. THE CONCEPT OF GOD
9. THE WAY TO FIND GOD

## RELIGION AND SCIENCE

Rational Interpretation of Religion

NAME OF BOOK

1. GOD ARISES
2. RELIGION AND SCIENCE
3. ISLAM: THE VOICE OF HUMAN NATURE
4. ISLAM AS IT IS
5. THE VISION OF ISLAM
6. DISCOVER ISLAM

## SEARCH FOR TRUTH

Creation Plan of God

NAME OF BOOK

1. THE PURPOSE OF CREATION
2. REFLECTIONS OF LIFE AND DEATH
3. THE FINAL JOURNEY
4. LIFE, DEATH AND BEYOND
5. SEARCH FOR TRUTH
6. MAN KNOW THYSELF
7. THE REALITY OF LIFE
8. THE PURPOSE OF LIFE
9. THE CREATION PLAN OF GOD
10. GOD AND LIFE HEREAFTER

## ISLAMIC SPIRITUALITY

Developing a Paradisiacal Personality

NAME OF BOOK

1. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
2. LEADING A SPIRITUAL LIFE
3. SPIRITUALITY IN ISLAM

## WISDOM OF LIFE

Living in Hope and Positivity

NAME OF BOOK

1. LIVING IN HOPE: OPPORTUNITIES AMIDST PROBLEMS
2. THE SECRET OF SUCCESS
3. THE MORAL VISION

## THE QURAN

God's Preserved Guidebook for Man

NAME OF BOOK

1. THE QURAN TRANSLATION (IN 30 LNG)
2. QURAN COMMENTARY
3. DISCOVERING THE QURAN
4. THE QURAN: AN ABIDING WONDER
5. THE QURAN FOR ALL HUMANITY
6. QURANIC WISDOM
7. QURAN POCKET GUIDE
8. THE GOOD LIFE
9. A TREASURY OF THE QURAN

## APPLICATION OF PROPHETIC MODEL

Guidance for All Mankind

NAME OF BOOK

1. 100 PRINCIPLES FOR PURPOSEFUL LIVING
2. MUHAMMAD: A PROPHET FOR ALL HUMANITY
3. THE PROPHET MUHAMMAD: A SIMPLE GUIDE TO HIS LIFE
4. AN ISLAMIC TREASURY OF VIRTUES
5. MUHAMMED: THE IDEAL CHARACTER
6. WORDS OFTHE PROPHET MUHAMMAD
7. THE PROPHET MUHAMMAD POCKET GUIDE

## REDISCOVER ISLAM

Differentiate between Islam and Muslims

NAME OF BOOK

1. ISLAM REDISCOVERED
2. WHAT IS ISLAM?
3. A SIMPLE INTRODUCTION TO ISLAM
4. INTRODUCING ISLAM
5. PRINCIPLES OF ISLAM
6. THE TEACHINGS OF ISLAM
7. ISLAM AND SULTAN
8. THE MAN ISLAM BUILDS
9. SPIRIT OF RAMADAN
10. RAMADAN: A MONTH OF PURIFICATION

## ISLAM AND THE MODERN AGE

Interpretation of Islam in Contemporary Style

NAME OF BOOK

1. THE ROLE OF ULAMA INTHE MODERN AGE
2. ISLAM: THE CREATOR OF THE MODERN AGE
3. THE SEEKER'S GUIDE
4. SIMPLE WISDOM
5. ISLAM AND THE MODERN MAN
6. ISLAM IN HISTORY
7. THE REVOLUTIONARY ROLE OF ISLAM
8. ISLAM STANDS THE TEST OF HISTORY
9. THE SHARIAH AND ITS APPLICATION

## TRUE FACE OF ISLAM

Religion of Peace

NAME OF BOOK

1. THE CONCEPT OF JIHAD IN ISLAM
2. THE POLITICAL INTERPRETATION OF ISLAM
3. THE TRUE JIHAD
4. ISLAM AND HUMAN WELFARE
5. TABLIGH MOVEMENT
6. ISLAM POCKET GUIDE
7. ISLAMIC FUNDAMENTALISM

## WOMEN IN ISLAM

Builders of Humanity

NAME OF BOOK

1. WOMAN BETWEEN ISLAM AND WESTERN SOCIETY
2. WOMAN IN ISLAMIC SHARIAH
3. THE SECRET OF A SUCCESSFUL FAMILY LIFE
4. POLYGAMY AND ISLAM
5. CONCERNING DIVORCE
6. HIJAB IN ISLAM

## PEACE IN ISLAM

Peace for the Sake of Peace

NAME OF BOOK

1. THE IDEOLOGY OF PEACE
2. ISLAM AND PEACE
3. ISLAM AND WORLD PEACE
4. THE DAWN OVER KASHMIR
5. PEACE IN KASHMIR
6. HOW TO ESTABLISH PEACE IN THE HOLY LAND
7. THE AGE OF PEACE
8. NON-VIOLENCE AND ISLAM
9. MANIFESTO OF PEACE

## INTERFAITH DIALOGUE

For Mutual Learning and Peace-Building

NAME OF BOOK

1. NON-VIOLENCE AND PEACE-BUILDING IN ISLAM
2. MANIFESTO OF PEACE
3. UNIFORM CIVIL CODE

## THE ALARM OF DOOMSDAY

The Beginning of the End of Human History

NAME OF BOOK

1. INTERPRETATION OF HUMAN HISTORY
2. PARADISE: THE FINAL PHASE OF THE HUMAN CIVILIZATION
3. GLOBAL WARMING: THE DIVINE WARNING OF DOOMSDAY

## CALL TO GOD

Conveying the Divine Message to All

NAME OF BOOK

1. THE CALL OF THE QURAN
2. RE-PLANNING OF THE ISLAMIC MISSION IN MODERN TIMES
3. THE PROPHETIC ROLE OF NOAH
4. DAWAH MADE SIMPLE
5. DAWAH: THE MISSION OF THE MUSLIM UMMAH
6. CALLING PEOPLE TO GOD
7. ISLAMIC ACTIVISM
8. THE GARDEN OF PARADISE
9. THE ROAD TO PARADISE

## ISLAM

God-Centered Religion

NAME OF BOOK

1. DOES GOD EXIST?
2. THE DISCOVERY OF GOD
3. MAN DOES NOT STAND ALONE
4. MAN AND GOD
5. DOES THE WORLD OF THE HEREAFTER EXIST?
6. THE DESTINATION OF MAN
7. THE IDEOLOGY OF LIFE
8. THE CREATION PLAN OF GOD

## ISLAM

God-Centered Religion

NAME OF BOOK

1. GOD-ORIENTED LIFE
2. THE IDEOLOGY OF PEACE
3. THE ROOT CAUSE OF TERRORISM AND ITS SOLUTION
4. PEACE IN ISLAM
5. PEACE IN THE QURAN
6. THE IDEOLOGY OF SPIRITUALITY
7. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
8. KASHMIR: AN INTRODUCTION TO PARADISE

## ISLAM

God-Centered Religion

NAME OF BOOK

1. GLOBAL WARMING OR DIVINE WARNING
2. THE CRISIS OF MUSLIMS
3. ABOUT THE QURAN
4. ABOUT THE HADITH
5. THE SPIRIT OF SALAT
6. RAMADAN: THE MONTH OF FASTING
7. ZAKAT: THE PRESCRIBED CHARITY
8. HAJJ: THE PILGRIMAGE TO MAKKAH

## LIST OF ENGLISH LEAFLETS

1. About the Hadith
2. About the Quran
3. Does God Exist?
4. Does the World of the Hereafter Exist?
5. Global Warming or Divine Warning
6. God-Oriented Life
7. Hajj: The Pilgrimage to Makkah
8. Kashmir: An Introduction to Paradise
9. Man and God
10. Man Does Not Stand Alone
11. Peace in Islam
12. Peace in the Quran
13. Ramadan: The Month of Fasting
14. Tazkiyah: Purification of the Soul
15. The Creation Plan of God
16. The Crisis of Muslims
17. The Destination of Man
18. The Discovery of God
19. The Ideology of Life
20. The Ideology of Peace
21. The Ideology of Spirituality
22. The Root Cause of Terrorism and Its Solution
23. The Spirit of Salat
24. Zakat: The Prescribed Charity

# ఈ చిరుపుస్తకంలో చర్చించబడిన విషయాలు


1. మార్పు - ఒక వివేకవంతమైన పరివర్తనం ...1

2. ఇస్లాం మరియు మార్పు ... 2

3. మార్పు - అది ఒక విశ్వవ్యాపిత నియమం ... 9

4. పరివర్తనం/మార్పు - దాని వాస్తవికత ...13

5. మార్పు - ఒక ఆరోగ్యకరమైన చారిత్రక ప్రక్రియ...14


ఈ విషయాల వివరణ కోసం మీరు ఈ చిరుపుస్తకాన్ని ఖచ్చితంగా చదవవలసిందే.

ఇట్లు

**మీ వహీదుద్దీన్ ఖాన్**